అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 9-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 250 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50

మహిళలపై పెరుగుతున్న దాడులు

మోడీ పాలనలో అధికం

- స్త్రీలపై జరిగే నేరాలలో మూడోవంతు భర్త, అతని బంధువుల ద్వారానే
- వెల్లడిస్తున్న ఎన్సీఆర్బీ గణాంకాలు



న్యూఢిల్లీ : భారత్‌లో మహిళలపై నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మోడీ పాలనలో వారిపై దాడులు తీవ్రమయ్యాయి. రక్షణ కరువవటంతో వారిపై జరుగుతున్న నేరాలు క్రమంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా, మహిళలపై ఇలాంటి నేరాలు భర్త, అతని బంధువుల ద్వారానే ఎక్కువగా జరుగుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) గణాంకాలు ఈ విషయాలను వెల్లడించాయి. దేశంలోని మహిళకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించటంలో విఫలమవుతున్న కారణంగానే ఇలాంటి దాడుల సంఖ్య పెరిగిపోతున్నాయని మహిళ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు వెల్లడించారు. ఇందుకు మణిపూర్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మహిళలపై చోటు చేసుకున్న అమానుష ఘటనలే నిదర్శనమన్నారు.

ఐదేండ్లలో పెరిగిన దాడులు

ఎన్సీఆర్బీ సమాచారం ప్రకారం.. 2021లో భారత్‌లోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల(యూటీ)లో "మహిళల నిరాడంబరతను కించపరిచే ఉద్దేశ్యంతో" 89,200 దాడి ఘటనలు జరిగాయి. గత ఐదేండ్లలో మహిళలపై నేరాలు 13 శాతం పెరిగాయి. 2017లో 3.15 లక్షల నుంచి 2021లో 3.57 లక్షలకు ఎగబాకాయి. 2021లో మహిళలపై జరిగిన మొత్తం 3,57,671 నేరాలలో అధిక భాగం లైంగికదాడి, గృహహింస, కిడ్నాప్ మరియు అపహరణ, 'దౌర్జన్యం కలిగించే ఉద్దేశ్యంతో దాడి' వంటి నిర్దిష్ట నేరాలకు ఆపాదించబడింది. 'దౌర్జన్యం కలిగించే ఉద్దేశ్యంతో దాడి' కి సంబంధించిన నేరం గత ఐదేండ్లలో 4 శాతం పెరగటం గమనార్హం.

దేశవ్యాప్తంగా 2017లో 86,001 హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఇది 2021లో 89,200కి పెరిగింది. అయినప్పటికీ, మహిళలపై జరిగే నేరాలలో, మొత్తం నేరాలలో 'దౌర్జన్యం కలిగించే ఉద్దేశ్యంతో దాడి' గణనీయమైన వాటాను కలిగి ఉన్నది. 2021లో దీని వాటా 25 శాతంగా ఉన్నది.

భర్త, అతని బంధువుల ద్వారా నేరాలు

దేశంలోని మహిళలపై జరిగే నేరాలలో అధిక భాగం భర్తలు, వారి బంధువులే ద్వారానే జరుగుతున్నట్టు తెలిసింది. 2021లో మహిళలపై 1,36,234 క్రూరత్వ ఘటనలు భర్త లేదా అతని బంధువుల ద్వారా జరిగినట్టు రికార్డుల్లో నమోదైంది. ఇది 2017లో 1,04,551 నుంచి పెరగటం గమనార్హం. ఇది 2021లో మహిళలపై జరిగిన మొత్తం నేరాలలో దాదాపు మూడింట ఒక వంతు.

పశ్చిమబెంగాల్ ఫస్ట్.. యూపీ, రాజస్థాన్ నెక్స్ట్

పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 19,952 నేరాలు నమోదయ్యాయి. భర్త లేదా అతని బంధువుల ద్వారా మహిళలపై జరిగిన నేరాల మొత్తం కేసుల పరంగా యూపీ, రాజస్థాన్ వరుసగా రెండు, మూడో స్థానాల్లో నిలిచాయి. 'భర్త లేదా అతని బంధువు ద్వారా స్త్రీపై క్రూరత్వం' అనే నిర్దిష్ట నేర వర్గం 30 శాతం పెరిగింది. దీని ప్రకారం, మొత్తం నేరాలలో దాని వాటా కూడా 5 శాతం పెరిగింది. 2017లో ఇది 33 శాతం నమోదు కాగా..2021లో 38 శాతానికి పెరిగింది. అలాగే, 14,000 కంటే ఎక్కువ సంఘటనలతో నిరాడంబరతతో మహిళలపై జరుగుతున్న దాడుల జాబితాలో ఒడిశా అగ్రస్థానంలో ఉన్నది. మహా రాష్ట్ర, యూపీ, రాజస్థాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

దాదాపు సగం జనాభా భార్యను కొట్టడాన్ని సమర్థిస్తున్నారు

ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 సమాచారం ప్రకారం.. భారత్‌లోని ప్రజల్లో సగం మంది కొన్ని అంశాల ఆధారంగా భార్యను కొట్టటాన్ని సమర్థించటం గమనార్హం. సమాచారం లేకుండా బయటకు వెళ్లడం, అత్తమామలను అగౌరవపరచడం, భర్తను అనుమానించడం వంటి కారణాలతో భర్త తన భార్యను కొట్టడాన్ని తప్పుబట్టలేదు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వేలో జాబితా చేయబడిన ఏడు కారణాల ఆధారంగా భర్త తన భార్యను కొట్టడం సరైందేనని 45 శాతం మంది మహిళలు, 44 శాతం మంది పురుషులు (వీరంతా 15 నుంచి 49 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు) విశ్వసించారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో అప్రూవర్‌గా మారిన వైసీపీ ఎంపీ

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో సంచలనం చోటుచేసుకుంది. ఈ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి అప్రూవర్‌గా మారారు. శుక్రవారం సాయంత్రం అప్రూవర్‌గా మారిన ఎంపీ, ఈ కేసుకు సంబంధించి ఈడీ అధికారులకు కీలక సమాచారం అందించారు. అయితే.. ఇప్పటి వరకూ అప్రూవర్‌గా మారిన వారిలో ఎక్కువ మంది సౌత్ గ్రూప్‌నకు సంబంధించిన వారే కావడం గమనార్హం.

ఈ కేసులో ప్రధానంగా వినిపిస్తున్న ఇండో స్పిరిట్ కంపెనీలో కీలక భాగస్వామ్యం మాగుంటదే. అయితే.. అప్రూవర్‌గా మారిన మాగంటి ఈడీకి ఏమేం సమాచారం ఇచ్చారు..? ఎవరెవరి గురించి చెప్పారు..? అని సౌత్‌గ్రూప్ సభ్యులు, ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొన్న వ్యక్తుల్లో టెన్షన్ మొదలైంది. కాగా.. ఇప్పటికే ఈ కేసులో ఎంపీ కుమారుడు రాఘవ రెడ్డి అప్రూవర్‌గా మారిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు శరత్ చంద్రారెడ్డి రెడ్డి కూడా అప్రూవర్‌గా మారారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ బెయిల్‌పైన బయటికొచ్చి ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డి, రాఘవ రెడ్డి, శరత్ చంద్రారెడ్డిలు ఇచ్చిన సమాచారం ఆధారంగా అనేక మందిని ఈడి అధికారులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా.. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీలపై ప్రధానంగా ఈడీ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.

హస్తం గూటికి అసంతృప్తులు

- సోనియాగాంధీ సమక్షంలో చేరికలు
- 17న తుక్కుగూడ బహిరంగ సభే వేదిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హస్తం గూటికి బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్తులు రాబోతున్నారు. కాంగ్రెస్‌లో చేరే నాయకులు పోటీ చేసే స్థానాలపై క్లారిటీ రావడంతో హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడ మైదానంలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో సోనియాగాంధీ సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువా కప్పుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతోపాటు బీజేపీ బహిష్కృత నేత యెన్నం శ్రీనివాస్‌రెడ్డితోపాటు వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలిసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, వేములవీరేశం, ఏనుగు రవీందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, బీజేపీ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే వారితో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేతోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కూడా వారు చర్చలు జరిపారు. స్థానిక కాంగ్రెస్ నేతల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం, ఆయా జిల్లాల్లో ముఖ్యనేతలు కూడా వారి చేరికలను స్వాగతిస్తుండటంతో కాంగ్రెస్ నాయకత్వానికి ఇబ్బంది లేకుండా పోయి ంది. అంతేకాకుండా, గతంలో కాంగ్రెస్ పార్టీకి దూరమైన నాయకులతో కూడా రేవంత్‌రెడ్డి బృందం మంతనాలు జరుపుతున్నది. దీనికి జాతీయస్థాయి నేతలు, ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలో కీలకంగా వ్యవహరించిన నాయకులను టీపీసీసీ రంగంలోకి దింపింది. బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తులంతా కాంగ్రెస్ వైపే చూడటంతో వారి చేరికలతో పార్టీకి జరిగే లాభనష్టాలపై కాంగ్రెస్ వ్యూహకర్తలు బేరీజు వేస్తున్నారు.

సునీల్ యాదవ్‌కు తాత్కాలిక బెయిల్

నవతెలంగాణ -హైదరాబాద్

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో రెండో నిందితుడు సునీల్ యాదవ్‌కు హైకోర్టు 4 రోజులపాటు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేసింది.

ఆయన తండ్రి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వీలుగా శని, ఆదివారా ల్లో అదేవిధంగా దశ దిన ఖర్మల్లో పాల్గొనేందుకు ఈ నెల 17, 18 తేదీల్లో ఎస్కార్ట్ బెయిల్‌ను తెలంగాణ హైకోర్టు మంజూరు చేసింది. బెయిల్ పూర్తి కాగానే సునీల్ లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నెల 7న సునీల్ తండ్రి మరణించడంతో ఎస్కార్ట్ బెయిల్ పిటిషన్ వేయగా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సీఎం మాట తప్పటం వల్లే రవీందర్ మృతి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హోంగార్డులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయనందు వల్లే హోంగార్డు రవీందర్ మృతి చెందాడని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ట్విట్టర్ ద్వారా తెలిపారు. పోలీసు శాఖలో 17 ఏండ్లుగా సేవలు అందించిన అతడు తన ఉద్యోగం రెగ్యులర్ కాదనే మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, మృత్యువుతో పోరాడి చనిపోయాడని పేర్కొన్నారు. హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ తన హామీని అమలు చేయలేదని తెలిపారు. వారి కష్టాలు, కన్నీళ్ల ఈ నియంత పాలకులకు పట్టవని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి, ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 'మాజీ ఐపీఎస్ అధికారిగా, మీ కుటుంబంలో ఒకడిగా చెబుతున్నా..రాష్ట్రంలో హోంగార్డులు ఎవ్వరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు.. పోరాడి హక్కులు సాధించుకోవాలి' అని ఆయన సూచించారు. రాష్ట్రంలో 20,000 మంది హోంగార్డుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి బీఎస్పీ పోరాడుతుందని తెలిపారు.

పర్మినెంట్ చేయాలి

మంత్రి హరీశ్ రావుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమను పర్మినెంట్ చేయాలనీ, మినిమం పేస్కేల్‌ను 2020 నుంచి అమలు చేయాలనీ మెడికల్, హెల్త్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ నాయకులు శుక్రవారం మంత్రి హరీశ్ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. పొరుగు సేవల విధానాన్ని రద్దు చేయాలనీ, జీతాలను నేరుగా ఉద్యోగి అకౌంట్లోకి వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారనీ, సమస్యలను పరిష్కరించాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీని ఆదేశించినట్టు నాయకులు పేర్కొన్నారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శనివారం 9-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 250 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50



మాట్లాడుతున్న బృందాకరత్

మహిళల తెగువ దేశానికే ఆదర్శం

పశ్చిమబెంగాల్ ఐద్వా ర్యాలీలో బృందాకరత్

వివరాలు 17లో..





జీ-20 వెనుక...

పేదల ఇండ్లు, మురికి వాడలు కనబడకుండా పరదాలు

భారత్ 18వ జీ20 శిఖరాగ్ర సమావేశానికి సిద్ధమైంది. నేడు, రేపు రెండ్రోజుల పాటు జరిగేఈ సమావేశాలకు దేశ రాజధాని న్యూఢిల్లీలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సమావేశానికి సభ్యదేశాల అధినేతలు, ఐక్యరాజ్య సమితి(యూఎన్), ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల నుంచి ప్రతినిధులు, జాతీయ, అంతర్జాతీయ మీడియా జర్నలిస్టులు ఇక్కడకు రానున్నారు. దాదాపు ఇప్పటికే పలు దేశాల అధినేతలు న్యూఢిల్లీకి చేరుకున్నారు. ప్రపంచ మీడియా దృష్టి అంతా జీ20 మీదనే ఉండనున్నది. దీంతో సమావేశం జరగబోయే భారత మండపం నుంచి మీడియా ప్రతినిధులు కూర్చునే గ్యాలరీల వరకూ.. ప్రతీదీ భారత సంస్కృతిని ఉట్టిపడేలా కేంద్రం చర్యలు చేపట్టిందని మోడీ అనుకూల మీడియా, సోషల్ మీడియా తీవ్రంగా ప్రచారం చేసుకున్నది.

- ఢిల్లీ పేద ప్రజలకు జీ20 ఇక్కట్లు
- గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పర్యటనలోనూ ఇలాగే
- మాపై ఏమిటీ వివక్ష
- బాధను వ్యక్తం చేస్తున్న స్థానికులు
- ప్రభుత్వం, యంత్రాంగం తీరుపై సామాజిక కార్యకర్తలు, కార్మిక నాయకుల ఆగ్రహం

న్యూఢిల్లీ : ప్రపంచానికి కనబడని తెరవెనుక గాధ ఇంకోటి ఉన్నది. దేశ రాజధానిలోని పేద ప్రజలు నివసించే కాలనీలు, ఇండ్లు, మురికివాడలు కనిపించకుండా పరదాలతో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు దేశాధినేతల రాకతో ఇక్కడ ఆంక్షలు విధించటంతో రోజువారీ కూలీలు కొన్ని రోజుల నుంచి ఉపాధిలేక ఆర్థికం కష్టాలను ఎదుర్కొంటున్నారు. అది చాలదన్నట్టు పేదవారిని అంటరాని వారుగా చూస్తూ ఇలా పరదాలు ఏర్పాటు చేయటం అక్కడి స్థానికులను బాధకు గురి చేస్తున్నది. ప్రభుత్వ తీరు తమను కలచివేస్తున్నదని స్థానికులు ఆవేదనను వ్యక్తం చేశారు. దక్షిణ ఢిల్లీలోని వసంత్ విహార్‌లోని దాదాపు 200 గృహాల మురికివాడలోని కూలీ క్యాంప్‌లో లాల్ తన దుకాణాన్ని నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. లాల్ రోజుకు రూ. 2,000 నుంచి రూ. 3,000 వరకు సంపాదిస్తాడు. అతని కస్టమర్లలో ఎక్కువ మంది ఎదురుగా నెల్సన్ మండేలా మార్గ్ నుంచి అతని దుకాణానికి చేరుకుంటారు. అయితే గత మూడు, నాలుగు రోజులుగా వినియోగదారులు లేరు. కారణం.. ఆకుపచ్చ వస్త్రంతో పొడవాటి తెరతో మొత్తం కాలనీ బాటసారులు చూడకుండా మూసివేయబడింది. జీ20 సదస్సుకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్స్ బోర్డులు తెరపైకి రావటం గమనార్హం. దీంతో తన ఆదాయానికి గండి పడిందని ...8లో

రాష్ట్రపతి విందుకు ఖర్గేకు అందని ఆహ్వానం

దేశాధినేతలకు ప్రధాని మోడీ దావత్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో : జీ20 దేశాధినేతల గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు (శనివారం) ఇస్తున్న విందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆహ్వానం అందలేదు. క్యాబినెట్ మంత్రి హెూదా ఉన్నప్పటికీ ఆయనను ఆహ్వానించలేదని ఖర్గే కార్యాలయం ...8లో

ప్రపంచ జీడీపీలో 85 శాతం

వాణిజ్యంలో 75 శాతానికి పైగానే వాటా

జనాభాలో మూడింట రెండు వంతులు

జీ20 సభ్య దేశాల ఆధిపత్యం



న్యూఢిల్లీ : ఈనెల 9, 10 తేదీల్లో జరగనున్న జీ20 శిఖరాగ్ర సదస్సు కోసం సభ్య దేశాల అధినేతలు, ప్రతినిధులు న్యూఢిల్లీకి తరలి వస్తున్నారు. ఆర్థిక పరిస్థితులపై చర్చించనున్నారు. అయితే, ప్రపంచ దేశాల్లో జీ20 సభ్య దేశాలు ఆర్థికంగా, జనాభా పరంగా ఆధిపత్యాన్ని కనబరుస్తున్నాయి.

ఇవీ జీ20 దేశాలు

20.. ప్రపంచంలోని 19 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలతో పాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ)ను ఒక కూటమిగా కలిగి ...8లో

ఏడు స్థానాల్లో నాలుగింట

ఇండియా గెలుపు

త్రిపురలో రిగ్గింగ్‌తో గట్టెక్కిన బీజేపీ

- ఉత్తర్రపదేశ్‌లో ఘోర పరాభవం
- కేరళలో కాంగ్రెస్‌కు 'సానుభూతి'



లక్నో సమాజ్ వాది పార్టీ కార్యాలయం ఎదుట విజయ సంబురాలు

న్యూఢిల్లీ : ఆరు రాష్ట్రాల్లో ఏడు శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి పార్టీలు 4 స్థానాల్లో విజయం సాధించాయి. బీజేపీ మూడు స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్, జెఎంఎం, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఒక్కొక్క స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.అధికార దుర్వినియోగంతో పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడినట్టు విమర్శలు ఎదుర్కొన్న త్రిపురలోని ధనపుర్, బొక్సానగర్.. రెండు స్థానాల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించినట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో పాటు ఉత్తరాఖండ్‌లోని భగేశ్వర్ స్థానంలోనూ కాషాయ పార్టీ గెలుపొందింది. కాగా పశ్చిమ బెంగాల్‌లోని ధూప్‌గురి స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. త్రిపురలో హింసాకాండపై ఎన్నికల సంఘానికి ఇప్పటికే ...8లో

భావోద్వేగాలతో

బీజేపీ రాజకీయం

సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు

- పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తేవాలి : సీపీఐ(ఎం) నిరసనలో జూలకంటి, పోతినేని





నవతెలంగాణ-మిర్యాలగూడ/విలేకరులు

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజకీయాల తప్ప ప్రజా సమస్యల పట్టింపులేదు.. వాటిపై ప్రజల దృష్టిని మరల్చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సున్నిత అంశాల ఆధారంగా భావోద్వేగాలను రెచ్చగొడుతోంది.." అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన అన్నారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పలు జిల్లాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీస్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. ప్రజలు పెరిగిన ధరలతో అల్లాడుతుంటే.. వాటిని తగ్గించకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకు దేశం పేరు మార్పు తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రజలు దేశం పేరు మార్చాలని ఎక్కడైనా అడిగారా అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించాలని ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా.. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని ఆ పథకాలన్నీ సొంత పార్టీ కార్యకర్తలకే అందజేస్తున్నారని ఆరోపించారు. పేదల కోసం పథకాలు తెస్తున్నామని చెబుతున్న కేసీఆర్ సొంత పార్టీ కార్యకర్తలకు కొందరికే ఇచ్చి నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. పథకాలు అందే తీరుపై ప్రజలకు వివరించి చైతన్య పరచాలని ...9లో



సంగారెడ్డిలో అభివాదం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ధ్వంసం

రాజ్యాంగాన్ని రక్షించేందుకు విద్యార్థులు పోరాడాలి

- విద్యను పేదలకు దూరం చేసేందుకే ఎన్ఈపీ :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల బహిరంగ సభలో అఖిలభారత అధ్యక్షులు వీపీ సాను
- సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తిలేకే భౌతికదాడులు
- ఏబీవీపీ గూండాల దాడులపై ఆగ్రహం
- సంగారెడ్డిలో కదం తొక్కిన విద్యార్థి లోకం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ తమ హిందుత్వ ఎజెండాను అమలు చేసేందుకే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) అఖిల భారత అధ్యక్షులు వీపీ సాను అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కల్వకుంట్ల రోడ్డులో ఆర్ఎల్ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సాను ప్రసంగించారు. లౌకిక భారత దేశంలో ...17లో

ప్రోటోకాల్ నిబంధనలతో

కట్టడి చేయలేరు

ముఖ్యమంత్రి కేసీఆర్ అనుభవం కలిగిన బలమైన నాయకుడు

- సనాతన ధర్మంలో కాదు.... డీఎంకేలోనే వివక్ష ఉంది
- ఆర్టీసీ బిల్లును ఆపలేదు
- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలు రాజకీయ నాయకుల కోసం కాదు : గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్



మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రొటోకాల్ నిబంధనలతో తననెవరూ ఆపలేరనీ, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తానని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ స్పష్టం చేశారు. తెలంగాణ గవర్నర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పలు ప్రశ్నలకు ...8లో

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికల సమరం

కేంద్రపాలిత ప్రాంతం లద్దాక్‌లో షెడ్యూల్ విడుదల

- అక్టోబర్ 4న పోలింగ్..

లెహ్ : కేంద్రపాలిత ప్రాంతం లద్దాక్‌లో అక్టోబర్ 4న ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎల్ఏహెచ్‌డీసీ), లెహ్/ కార్గిల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విభాగం, యూటీ లద్దాక్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ యతీంద్ర ఎం. మరాల్కర్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం... సెప్టెంబర్ ...17లో

యూపీలో దళిత మహిళపై

సామూహిక అఘాయిత్యం



లక్నో : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దారుణం చోటుచేసుకుంది. దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళపై ఇద్దరు యువకులు సామూహిక లైంగికదాడికి ఒడిగట్టారు. ఈ దుశ్చర్యను వీడియో తీశారు. ఈ ఘటన బరేలీ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బరేలీ జిల్లాకు చెందిన దళిత యువతి తన స్నేహితురాలికి ...8లో

రోస్టర్ వివరాల్లేకుండానే డీఎస్సీ నోటిఫికేషన్

జిల్లాలు, రిజర్వేషన్ కేటగిరీల వారీగా పోస్టులేవీ?



- 15 నుంచి అందుబాటులో ఉంటాయన్న విద్యాశాఖ
- నాలుగు రెట్లు పెరిగిన దరఖాస్తు ఫీజు
- రూ.200 నుంచి రూ.వెయ్యికి పెంచిన ప్రభుత్వం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు మినహాయింపు లేదు : ఉపాధ్యాయ అభ్యర్థుల ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గుట్టుచప్పుడు కాకుండా జిల్లాస్థాయి నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. నోటిఫికేషన్ అంటేనే అందులో అన్ని వివరాలు సమగ్రంగా ఉంటాయి. అభ్యర్థులకు కావాల్సిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. కానీ పాఠశాల విద్యాశాఖ అధికారులు రూపొందించిన డీఎస్సీ నోటిఫికేషన్ అందుకు భిన్నంగా ఉన్నది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఆన్‌లైన్‌లో డీఎస్సీ రాతపరీక్షలు, దరఖాస్తు విధానం, ఫీజు వివరాలను మాత్రమే పొందుపరిచారు. రోస్టర్ పాయింట్ల ప్రకారం సబ్జెక్టుల వారీగా, జిల్లాల వారీగా మాధ్యమం వారీగా ఏ జిల్లాలో ఎన్ని పోస్టులున్నాయన్న వివరాలను ప్రకటించలేదు. రిజర్వేషన్ కేటగిరీల వారీగా ఉపాధ్యాయ పోస్టుల సమాచారం ఇవ్వలేదు. దీంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈనెల 15 నుంచి జిల్లాల ...8లో

ఆన్‌లైన్‌లో నవంబర్ 20 నుంచి డీఎస్సీ రాతపరీక్షలు

5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ డీఎస్సీ నోటిఫికేషన్‌ను గురువారం జారీ చేసింది. మొదటిసారిగా డీఎస్సీ రాతపరీక్షలను నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ) విధానంలో నిర్వహిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 20 నుంచి వచ్చేనెల 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 1,739 స్కూల్ అసిస్టెంట్, 611 లాంగ్వేజ్ పండితులు, 164 వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ), 2,575 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) కలిపి మొత్తం 5,089 పోస్టులున్నాయి. అత్యధికంగా హైదరాబాద్‌లో 358 పోస్టులు, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లాలో ...8లో

స్వీపర్ల కష్టాన్ని గుర్తించరా?

కనీస వేతనం ఇవ్వాల్సిందే.. లేదంటే ప్రగతి భవన్ ముట్టడే..

- పంచాయతీరాజ్ కార్యాలయం ముందు ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల కష్టాన్ని పట్టించుకునేందుకు ఈ సర్కారుకు తీరిక లేదా? బండచాకిరి చేస్తున్న శ్రమజీవుల బాధల్ని ఎందుకు అర్థం చేసుకోదు? బడుగులంటే ఈ ప్రభుత్వానికి అంత చులకనా? అంటూ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున స్వీపర్లు కదిలి వచ్చారు. "స్కూల్ స్వీపర్లందరినీ బేషరతుగా ఫుల్ టైం స్వీపర్లుగా గుర్తించి రెగ్యులర్ చేయాలి". 'కనీస ...17లో

సంపాదకీయం

చైతన్యధార

'అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యుడు. పాలకుడైనా, పరాయివాడైనా' అని ఎలిగెత్తి చాటిన తెలంగాణ తొలిపొద్దు కాళోజీ నారాయణరావు జయంతి నేడు. తప్పుని ఎత్తిచూపడమే కాదు, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చి ప్రశ్నించడం నేర్పిన ప్రజాకవి ఆయన. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రజల హక్కుగా పోరాడిన వ్యక్తి. తెల్లని కాగితంపై నల్లని

> 'పుట్టుక నీది...చావు నీది...బతుకంతా దేశానిది' అని కాళోజీ తన వైఖరిని ప్రకటించి మరీ పోరాటాల్లో నిలిచారు. తెలంగాణ భాషను ప్రేమించారు. యాసలో జీవించారు. దాని ఆధారంగానే అక్షరాలు పూయించారు. ఆ అక్షరాలతోనే అన్యాయాన్ని ఎదిరించారు. ప్రజలను కదిలించారు. తన బాధలో అందరి బాధ చూసుకుంటూ ఇదే 'నాగొడవ' అంటూ సమరగీతిక సాగిస్తూ అస్తమించారు. నేడు కేంద్రంలోని బీజేపీ మత రాజకీయాలపై కాళోజీ స్ఫూర్తితో ఉద్యమించాలి. ఆయన పంచిన చైతన్యధారలో ప్రవహిస్తూ ముందుకు సాగాలి.

పెన్నుతో, అక్షర సేద్యం చేస్తూ, తెలుగు మేడపై నివసిస్తూ, అన్యభాషల గాలుల్లో కొట్టుకుపోకంటూ తెలంగాణ భాషా గొప్పతనాన్ని తెలియజేసిన మహనీయుడు. ప్రజల సమస్యలనే తన సమస్యలుగా, ప్రజల గొడవను తన గొడవగా తీసుకుని 'నా గొడవ' పేరుతో రచనలు చేసిన అక్షరసూరీడు. నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన కలం నియంతృత్వాన్ని ధిక్కరించింది. ఒక చైతన్య ధారగా ప్రజలకు బాటలు వేసింది. గన్నులతో చేయలేని పని పెన్నుతోనే చేసి సిరాచుక్కలతో నిప్పుల్లాంటి రచనలు సాగిస్తూ యువతను ఉద్యమం వైపు నడిపించింది. ఆయన చేసిన ఉపన్యాసాలు, రచనలు, భావాలు తెలంగాణ యాసలో, అందరికీ అర్థమయ్యే వాడుకలో చెప్పడంలో నేటికీ రారెవరూ సాటి. ఆంధ్ర పాలకుల వివక్షలను తన కలంతో చురకత్తుల్లాంటి కవితలను కూర్చి లక్షల మెదళ్లను కదిలిస్తూ గళం విప్పిన ఘనాపాటి.



నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచి మొన్నటి తెలంగాణ ఉద్యమం వరకు అక్షర సమరం చేసిన కాళోజీ పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఏనాడో తూలనాడారు. చిన్నప్పటి నుంచే చైతన్యాన్ని ఒంటబట్టించుకున్న ఆయన విద్యార్థి దశలోనే ఉద్యమాలు ప్రారంభించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వరంగల్‌లో విద్యార్థి నాయకుడిగా అనేక నిరసనలు చేపట్టారు. అణిచేయడానికి ఆనాటి పాలకులు పెట్టిన అన్ని నిర్బంధాలను ఆయన ఛేదించారు. జాతియోద్యమంలోనూ పాల్గొని జైలుజీవితం అనుభవించారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడే అక్షరాన్ని ఎక్కుపెట్టి తూటాల్లా పేల్చేవారు. 'నమ్ముకుని అధికారమిస్తే నమ్మకం పోగొట్టుకుంటివి. పదవి అధికారం బూని పదిలముగా తల బోడిజేస్తివి. దాపునకు రానునుచు చనువుగా టోపీ పెడితివి. లాభపడితివి.' ఇది అప్పటి రాజకీయ పరిస్థితులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు నేటికీ అద్దం పడుతున్న తీరును గమనించవచ్చు. ఎందుకంటే దేశంలో జరుగుతున్న పరిణామాలు ప్రజల దారిద్ర్యాన్ని, పరదాల చాటున దాచిన పేదరికాన్ని బయటపెడుతున్నాయి. కులం, మతం, ప్రాంతం పేరుతో జరుగుతున్న అరాచక విధానాల్ని తెలియజేస్తున్నాయి. నాటి నిజాం అయినా, నేటి మోడీ అయినా జనం రక్తాన్ని జలగల్లా పీలుస్తూ వారి జీవితాలతో మృత్యుకేళి ఆడుతున్న తీరును ప్రజలు ఎదుర్కొంటూనే ఉన్నారు. అందుకే అధికారపక్షంలో ఎవరున్నా, ఎలాంటివారైన తన రచనలను జంకకుండా, నిర్మోహ మాటంగా ప్రజలు అనుభవిస్తున్న బాధల్ని సూటిగా చెప్పేవారు కాళోజీ.

అన్యాయం ఎక్కడ జరిగినా దాని వ్యతిరేకత ఆయన కలంలో కనిపించేది. గళంలో వినిపించేది. విభజించి పాలించాలనే దురుద్దేశంతో మతాల మధ్య పాలకులు పెట్టే చిచ్చును ఆర్పేసేవారు. 'అవనిపై జరిగేటి అవకతవకలు జూసి...ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు...పరుల కష్టము జూచి కరిగిపోవును గుండె... మాయమోసము జూసి మండిపోవును ఒళ్లు...పతిత మానవు జూచి చితికిపోవును మనసు...ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు? అంటూ ఆయన హృదయఘోషను తానే ఆవిష్కరించుకున్నారు. ప్రజల మధ్య అగాధం ఏర్పడుతున్నప్పుడు కాళోజీ వేగంగా స్పందించేవారు. సమాజంలో పేరుకుపోయిన కుళ్లును కలంతోనే కడిగేసేవారు. అందరూ కలిసిమెలిసి జీవించే సోదరతత్వాన్ని ప్రజల్లో పెంపొందించేవారు. అందుకే.. 'ఇదేంది? పోచమ్మ గుడి దగ్గర నువ్వే ఉంటవ్. హిందూ ముస్లింల మధ్య గొడవ జరిగితే నువ్వే ఉంటవ్, గణపతి ఉత్సవాల దగ్గరా నువ్వే ఉంటవ్, పౌరహక్కుల సమావేశాల్లో నువ్వే ఉంటవ్, ఆర్య సమాజ్ దగ్గరా నువ్వే ఉంటవ్?' ఏందన్నా ఇదీ అని పోలీసులు కాళోజీని అడిగేవారు. కాళోజీకి పార్టీలు, భావజాలాలు లేవు. ఈ చట్రాల్లో ఆయన ఎప్పుడూ బంధీ కాలేదు. అన్యాయాన్ని ఎదిరించడమే ఆయన నేర్చుకున్న సిద్ధాంతం. అవహేళనల్ని తిప్పికొట్టడమే ఆయన ఎంచుకున్న అభిమతం. కానీ నేడు మతతత్వవాదులు ఆలయం దగ్గర వారే గొడవకు దిగుతారు. మసీదు దగ్గర వారే ఘర్షణకు ప్రేరేపిస్తారు. హిందూ,ముస్లింల మధ్య విభజన తీసుకొస్తారు. చివరకు ఈ దేశం మీది కాదని వెళ్లిపొమ్మంటారు.

'పుట్టుక నీది...చావు నీది...బతుకంతా దేశానిది' అని కాళోజీ తన వైఖరిని ప్రకటించి మరీ పోరాటాల్లో నిలిచారు. తెలంగాణ భాషను ప్రేమించారు. యాసలో జీవించారు. దాని ఆధారంగానే అక్షరాలు పూయించారు. ఆ అక్షరాలతోనే అన్యాయాన్ని ఎదిరించారు. ప్రజలను కదిలించారు. తన బాధలో అందరి బాధ చూసుకుంటూ ఇదే 'నాగొడవ' అంటూ సమరగీతిక సాగిస్తూ అస్తమించారు. నేడు కేంద్రంలోని బీజేపీ మత రాజకీయాలపై కాళోజీ స్ఫూర్తితో ఉద్యమించాలి. ఆయన పంచిన చైతన్యధారలో ప్రవహిస్తూ ముందుకు సాగాలి.

పెరియార్, అంబేద్కర్ కోరిందీ, సనాతన ధర్మ నిర్మూలనే...

హిందూమతం ఒక ప్రవక్తపై ఆధారపడిన మతం కాదు. దానికి ఒకే ఒక గ్రంథం లేదు, లేదా హిందూ అనే పదం పవిత్ర గ్రంథాలలో భాగంగా లేదు. ఇది, హిందూమతం దేనినైతే సూచిస్తుందో దానికి భిన్నమైన అర్థాన్ని ఆపాదించడానికి, వివిధ రకాల వ్యాఖ్యాతలు, సంస్కర్తలకు, తగినంత స్వేచ్ఛను ఇస్తుంది, ఆఖరికి ఇదొక మతం కాదు, కానీ "జీవన విధానం" అని నిర్వచించేంత దాకా వెళుతుంది. అందువలన ఇది బ్రాహ్మణ (వైదిక, మనుస్మృతి, కుల, లింగ శ్రేణీగత వ్యవస్థ ఆధారంగా), శ్రామణిక (నాథ్, తంత్ర, భక్తి, శైవ, సిద్ధాంత) సాంప్రదాయాల కింద విస్తృత ప్రాతిపదికన వర్గీకరణ చేయబడిన విభిన్న ధోరణుల సమాహారం.



రామ్ పునియానీ

సనాతన అనే పదం "శాశ్వతమైన మతాల" కోసం ఉపయోగంలో ఉంటూ వస్తుంది. ధర్మం అనే పదం ఆంగ్లంలోకి అనువదించడం కూడా అంత తేలికైన పని కాదు. ఇది సాధారణంగా అనేక విషయాలను సూచిస్తుంది, అందులో మతపరంగా నిర్దేశించిన విధి ప్రధానమైనది. ఇది ఆధ్యాత్మిక క్రమం, పవిత్రమైన చట్టాలు, సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక సామరస్యాల పరిపూర్ణతను కూడా సూచిస్తుంది. "నేను ఎందుకు హిందువునంటే" అనే తన రచనలో ధర్మాన్ని, "మనం జీవించేదే" అని కూడా నిర్వచించవచ్చని శశిథరూర్ పేర్కొన్నాడు.

సనాతన ధర్మం అనే పదం హిందూ మతానికి, ముఖ్యంగా కుల, లింగ శ్రేణీగత వ్యవస్థను సమర్థించే

> బీజేపీ నాయకులు, అధికార ప్రతినిధులు ఉదయనిధి ప్రకటనల్ని కారణంగా చూపుతూ... కాంగ్రెస్ పార్టీ పైన, ఇండియా కూటమి పైన ఎలాంటి ప్రాముఖ్యతలేని వాదనలతో దాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ భారతీయ సంస్కృతిని ఏనాడూ గౌరవించలేదని చెప్పడం అంటే రాజకీయంగా లబ్ధి పొందేందుకు నిరాధారమైన ఆరోపణలు చేయడం తప్ప మరొకటి కాదు. సాంస్కృతిక విభేదాల పట్ల గౌరవాన్ని నిలుపుకుంటూనే, భారతీయ గుర్తింపు అనే గొడుగు కింద భారతీయులందరినీ ఐక్యం చేసిన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ భాగంగా ఉంది. అదే సమయంలో అది సమాజంలో సంస్కరణలను కూడా ప్రోత్సహించింది.

బ్రాహ్మణీయ వాదన కోసం ఉపయోగించబడుతుంది. హిందూమతం అనేది బ్రాహ్మణీయ ధర్మశాస్త్రమని బీ.ఆర్.అంబేద్కర్ చెప్పిన మాట కూడా ఇదే. హిందూ జాతీయవాద రాజకీయాల్ని ప్రదర్శిస్తున్న హిందూత్వ లేదా హిందూత్వానికి మూలం హిందూ మతమే. ఇది మనుస్మృతిని సమర్థించడం ద్వారా సాంప్రదాయ కుల శ్రేణీగత వ్యవస్థను కూడా సమర్థిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే, సనాతన ధర్మం నేడు కుల శ్రేణీగత వ్యవస్థ కోసం నిలుస్తుంది.

ఈ నేపథ్యానికి వ్యతిరేకంగా "సనాతన ధర్మాన్ని నిర్మూలించండి" అనే ఉదయనిధి పిలుపును మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే నాయకుడు ఎంకే స్టాలిన్ కుమారుడు, తమిళనాడు యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధి మంత్రి అయిన ఉదయనిధి, కుల సమానత్వం, పితృస్వామిక వ్యవస్థ నిర్మూలన కోసం పిలుపునిచ్చిన ఆత్మగౌరవ ఉద్యమ ప్రారంభకుడైన పెరియార్ రామస్వామి నాయకర్ సాంప్రదాయం నుండి వచ్చాడు. సమాజాన్ని శాసించిన బ్రాహ్మణీయ కట్టుబాట్లను పెరియార్ తీవ్రంగా విమర్శించాడు. తన ముందే తన సహోద్యోగి అయిన బాపూ సాహెబ్ సహస్రబుద్ధే, మనుస్మృతిని దహనం చేసే కార్యక్రమాన్ని బీ.ఆర్.అంబేద్కర్ పర్యవేక్షించాడు. అంబేద్కర్ చెప్పిన దాని ప్రకారం... ఈ గ్రంథం (మనుస్మృతి) కుల అసమానతల భాండాగారం. సమాజంపై బ్రాహ్మణవాద ఆధిపత్యంతో బాధపడిన అంబేద్కర్ ఇప్పుడు సనాతన ధార్మిక విలువలను ఉదాహరించి, యెయోలాలో ఇలా ప్రకటించాడు: "నేను హిందువుగా పుట్టాను, అది నా చేతిలోది కాదు, కానీ నేను హిందువుగా మరణించను."

కులం, మతం పేరుతో ప్రజలను విభజించే సూత్రం సనాతన ధర్మం అని ఇప్పుడు ఉదయనిధి అన్నాడు." పెరియార్ రామస్వామి, అంబేద్కర్‌లు వారివారి మార్గాలననుసరించి చెప్పిన విషయాలనే ఉదయనిధి తిరిగి చెపుతున్నాడు. "ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని మలేరియా, డెంగ్యూలతో ముడిపెట్టాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, భారత్‌లో సనాతన ధర్మాన్ని అనుసరించే 80శాతం మంది ప్రజల జాతి నిర్మూలన చేయాలని పిలుపు ఇచ్చాడని" సనాతన ధర్మం అనే మాటలను ఉదయనిధి ఉపయోగించడంపై స్పందిస్తూ బీజేపీ అధికార ప్రతినిధి, అమిత్ మాలవ్య ట్వీట్ చేశాడు. మాలవ్య, ఉదయనిధి స్టాలిన్ మాటలను వక్రీకరించడమే కాకుండా, సనాతన ధర్మానికి హిందూ మతం పర్యాయంగా ఉందని ధృవీకరిస్తున్నాడు.

వాస్తవమేమంటే, ఉదయనిధి పిలుపు కులనిర్మూలన కోసం ఇచ్చిన పిలుపు, ప్రజలను నిర్మూలించాలనే పిలుపు కాదు. అదే స్ఫూర్తితో ప్రజలు ఆయన వ్యాఖ్యలను ఆదరిస్తున్నారు కూడా. కుల నిర్మూలన చేయాలని అంబేద్కర్ పిలుపు ఇచ్చినప్పుడు, ఆయన జాతిని నిర్మూలించాలనే పిలుపు ఏమీ ఇవ్వలేదు. అందువల్లనే అంబేద్కర్ ఉద్దేశ్యాలు, ఉదయనిధి ఆశయాలు ఒక్కటే. ప్రతిపక్ష పార్టీలు కలిసి కూటమిగా ఏర్పాటు చేసుకున్న 'ఇండియా'లో డీఎంకే భాగస్వామిగా ఉండడం వల్ల బీజేపీ నాయకులు ఉదయనిధి ప్రకటనను ఉద్దేశపూర్వకంగానే వక్రీకరిస్తున్నట్లు కనపడుతుంది.

కాంగ్రెస్ పార్టీ భారతీయ సంస్కృతిని అగౌరవ పరుస్తుందనీ, ఉదయనిధి మాట్లాడిన మాటలు "ద్వేషపూరిత ప్రసంగానికి" సమానంగా ఉందని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభల్లో చెపుతున్నారు. అసలు వాస్తవం ఏమంటే, అసమానత్వ వ్యవస్థను నిర్మూలించాలని మాట్లాడటం ద్వేషపూరిత ప్రసంగం కాదు. ఉదయనిధి మాట్లాడిన మాటలు అంబేద్కర్, పెరియార్‌లు చెప్పిన మాటలకు అనుగుణంగానే ఉన్నాయి. ప్రధానమైన విషయం ఏమిటంటే, బ్రాహ్మణీయ హిందూ మతం తనను తాను సనాతన ధర్మంగా చూపెట్టుకుంటుంది. గాంధీ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు పోరాటం చేసినప్పుడు, అంటరానితనం ఆచారానికి వ్యతిరేకంగా పని చేసినప్పుడు, ఆయన తనను తాను సనాతన ధర్మంతో గుర్తించుకున్నాడు. 1932 తరువాత కొన్ని సంవత్సరాల పాటు, గాంధీజీ అంటరానితనానికి వ్యతిరేకంగా పని చేయడం, దళితులు దేవాలయాల్లోకి ప్రవేశం పొందడానికి హక్కులు సాధించడమే ఆయన ప్రాథమిక లక్ష్యంగా పెట్టుకున్నాడు. బౌద్ధమతం లాంటి భారతదేశంలోని భిన్నమైన మత సాంప్రదాయాలు కూడా తమను తాము సనాతనంగాను, శాశ్వత మైనవి గాను గుర్తించుకున్నాయి. నేడు, బ్రాహ్మణవాద, జాతీయవాద మిశ్రమాన్ని సృష్టించేందుకు సనాతన అనే పదాన్ని హిందూమతం కోసం ఉపయోగించే విధంగా ఆర్ఎస్ఎస్ ఆధిపత్య ధోరణి పని చేస్తుంది. అందుకనే ఉదయనిధి, కుల క్రమం యొక్క చెడులను వివరించడానికి శక్తివంతమైన సంకేతాలను సిద్ధం చేశాడు. కుల శ్రేణీగత వ్యవస్థను సమర్థించే విలువల నిర్మూలనకు ద్వేషపూరిత ప్రసంగం అనే ఆరోపణను అన్వయించకూడదు.

బీజేపీ నాయకులు, అధికార ప్రతినిధులు ఉదయనిధి ప్రకటనల్ని కారణంగా చూపుతూ... కాంగ్రెస్ పార్టీ పైన, ఇండియా కూటమి పైన ఎలాంటి ప్రాముఖ్యతలేని వాదనలతో దాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ



భారతీయ సంస్కృతిని ఏనాడూ గౌరవించలేదని చెప్పడం అంటే రాజకీయంగా లబ్ధి పొందేందుకు నిరాధారమైన ఆరోపణలు చేయడం తప్ప మరొకటి కాదు. సాంస్కృతిక విభేదాల పట్ల గౌరవాన్ని నిలుపుకుంటూనే, భారతీయ గుర్తింపు అనే గొడుగు కింద భారతీయులందరినీ ఐక్యం చేసిన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ భాగంగా ఉంది. అదే సమయంలో అది సమాజంలో సంస్కరణలను కూడా ప్రోత్సహించింది.

ప్రతిపక్షాలు ఏదో విధంగా అధికారాన్ని కోరుకుంటున్నాయని అమిత్ షా చాలా ఆలస్యంగా చెప్పాడు. "మీరు సనాతన ధర్మాన్ని, ఈ దేశ సంస్కృతిని, చరిత్రను అగౌరవపరుస్తున్నారని" ఆయన అన్నాడు. వాస్తవం ఏమంటే, భారత జాతీయోద్యమం భారతీయ సంస్కృతి యొక్క అత్యున్నత అంశాలను సమర్థించింది. మన ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 'ద డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో ఇలా అన్నాడు... "ఆమె (భారత్), రాత చెరిపి దాని మీద రాసే

> నిజానికి, సనాతన అనే పదం దీర్ఘకాల ప్రయాణం చేసింది. బౌద్ధ మతం, జైన మతంలో దాని ప్రయోజనంతో ప్రారంభమై, చివరకు దాని స్థానాన్ని మనుస్మృతిలో కనుగొనడంతో, ప్రస్తుత కాలంలో బ్రాహ్మణీయ హిందూ మతానికి చిహ్నంగా మారింది. చిన్న చిన్న పొరపాట్లను వెతికి, దానిని ఓ రాజకీయ సమస్యగా మార్చేదాని కంటే కూడా భారత రాజ్యాంగానికి అనుగుణంగా సమానత్వం గల ఒక సమాజం కోసం సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. దానితోపాటు, కచ్చితంగా చెప్పాలంటే, ఉదయనిధి వ్యాఖ్యలు ఇండియా కూటమికి సంబంధించినవి కావు, బీజేపీ దానిని ఎన్నికల అంశాలుగా మార్చుతుందా అనేది చూడాలి. కర్నాటకలో బీజేపీ భజరంగబలిని ఉపయోగించుకునే ప్రయత్నం చేసి, మొహం పగులగొట్టుకున్న విషయాన్ని గుర్తుచేసుకుందాం.

పురాతన రాత ప్రతి లాంటిది. అయినా కానీ, ఆ తరువాత ఏ రాతలు కూడా, అంతకు ముందు రాసిన రాతలను కనిపించకుండా చేయలేవు లేదా చెరిపివేయలేవు." సమస్య, ఇండియా కూటమిలో భాగస్వాములైన పార్టీలతో లేదు. బ్రాహ్మణీయ గతం, దానితో పాటు వచ్చే ప్రతీదాన్ని కలిగి ఉన్న బీజేపీ అండ్ కంపెనీతోనే సమస్య.

వాస్తవానికి, కుల వ్యవస్థ చాలా కాలంగా కొనసాగుతూ వస్తోంది. అంబేద్కర్, పెరియార్, చివరకు గాంధీజీలు చేపట్టిన పోరాటాలు గొప్ప ప్రారంభాలే కానీ అవి సగంలోనే నిలిపివేయబడినాయి. కానీ గత మూడు దశాబ్దాలుగా సంపాదించినవన్నీ తారుమారు అయ్యాయి. ఉపయోగించబడిన పదజాలం గురించి వాదులాడు కోవడం కంటే కూడా కులాన్ని నిర్మూలించడానికే సమయం ఆసన్నమైంది.

నిజానికి, సనాతన అనే పదం దీర్ఘకాల ప్రయాణం చేసింది. బౌద్ధ మతం, జైన మతంలో దాని ప్రయోజనంతో ప్రారంభమై, చివరకు దాని స్థానాన్ని మనుస్మృతిలో కనుగొనడంతో, ప్రస్తుత కాలంలో బ్రాహ్మణీయ హిందూ మతానికి చిహ్నంగా మారింది. చిన్న చిన్న పొరపాట్లను వెతికి, దానిని ఓ రాజకీయ సమస్యగా మార్చేదాని కంటే కూడా భారత రాజ్యాంగానికి అనుగుణంగా సమానత్వం గల ఒక సమాజం కోసం సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. దానితోపాటు, కచ్చితంగా చెప్పాలంటే, ఉదయనిధి వ్యాఖ్యలు ఇండియా కూటమికి సంబంధించినవి కావు, బీజేపీ దానిని ఎన్నికల అంశాలుగా మార్చుతుందా అనేది చూడాలి. కర్నాటకలో బీజేపీ భజరంగబలిని ఉపయోగించుకునే ప్రయత్నం చేసి, మొహం పగుల గొట్టుకున్న విషయాన్ని గుర్తుచేసుకుందాం.

("న్యూస్ క్లిక్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

భాషా వైవిధ్యంతో నిండిన నేల తెలంగాణ. తన భాష, సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుకోవడంలో ప్రశంసనీయమైన మార్పును, పురోగతిని సాధించింది. ప్రతియేటా సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా జరుపుకునే తెలంగాణ భాష దినోత్సవం ఈ నిబద్ధతకు నిదర్శనం. ఇంకా భాషాభివృద్ధిలో అనేక స్థాయిలో పలు మార్పులు జరగాల్సిన అవసరమైతే ఉంది. భాషా జాతీయాకరణ నేపథ్యంలో తెలంగాణ భాష అయిన తెలుగు ప్రత్యేకతను కాపాడేందుకు అన్ని వర్గాల నుంచి కృషి పెరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఒక కీలకమైన ముందడుగు తెలంగాణ పదకోశం లేదా సమగ్ర తెలంగాణ నిఘంటువు అభివృద్ధి. దీనికోసం కొంతమంది రచయితలు ప్రశంసనీయమైన ప్రయత్నాలు చేశారు. అయితే తెలంగాణ మాండలికంలోని సూక్ష్మ నైపుణ్యాలను ప్రతిబింబించే అధికార నిఘంటువు ఎంతయినా అవసరం. తెలంగాణ భాష కేవలం భాషా సంపదగా మాత్రమే కాకుండా విద్యా సంస్థలకు, పరిశోధకులకు, భాషాభిమానులకు పునాదిగా కూడా ఉపయోగపడుతుంది. ఇంకా తెలంగాణ మాండలికం ఉపయోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ముఖ్యంగా ప్రభుత్వప్రచురణలు, వార్తాపత్రికలు, ప్రచురణలలోకి తెలంగాణ పదాలు ప్రవేశించాలి. తెలంగాణ భాషను మాధ్యమాలలోకి చేర్చడం ద్వారా, మాండలికం రోజువారీ జీవితంలో ఒక శక్తివంతమైన భాగంగా ఉండేలా చూసుకోవచ్చు. పరిపాలనా సమాచారంలో తెలంగాణ యాసను ఉపయోగించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించాలి. తద్వారా ప్రజల్లో తమదైన భావాన్ని పెంపొందించవచ్చు.

తెలంగాణ రాష్ట్రం అవతరణ తరువాత, తెలంగాణ భాష, సంస్కృతి వివిధ రకాల మాధ్యమాల్లో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నది. చలనచిత్ర రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ భాషను కేవలం హాస్య నటులు, చిన్న



వారసత్వ వారధి తెలంగాణ భాష

పాత్రలకుల పరిమితం అయినప్పటికీ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక సినిమారంగంలో ప్రముఖ హీరో పాత్రలలో తెలంగాణ మాండలికం వాడటం భాష ఎదుగుతున్న తీరును చూస్తుంటే కొంత అభివృద్ధి దిశగా కనిపిస్తోంది. అయితే ఇది ఒక్క సినిమాకే పరిమితం కాకూడదు. టెలివిజన్, వార పత్రికలు, ఇతర రకాల మీడియా స్థానిక మాండలికాన్ని స్వీకరించడం, వాటిని ప్రచారం చేయడం వంటివి చాలా అవసరం. భాష కేవలం పదాలు మాత్రమే కాదు, సమాజం సంస్కృతి, సంప్రదాయం, ఏకీకరణకు తోడ్పాటునిస్తుంది, ప్రజల మనసుకు భాష కీలకమనే విషయం గుర్తించాలి. ఈ భాషను సంరక్షించడం అంటే సంప్రదాయాలు, ఆచారాలు, జానపద కథలు, చరిత్ర గొప్పతనాన్ని రక్షించడం. అంతే కాకుండా తెలంగాణ ప్రజల ప్రత్యేక సాంస్కృతిక వ్యక్తీకరణలు, విలువలను వ్యక్తీకరించే మాధ్యమంగా పని చేస్తుంది. పైలం, పైసలు, దూప, నిరుడు లాంటి తెలంగాణ పదాలతో పేరుమోసిన కవులు గుప్పెడుమంది తప్ప తెలంగాణ భాషయాసను ఉపయోగించి సాహిత్య రచనలు చేసేవారు అరుదు. ఈ తరుణంలో తెలంగాణ భాష ఉనికి కాపాడుకోవలిసిన అవసరం అందరిపైనా ఉంది.

ప్రపంచీకరణలో భాగంగా ఇంగ్లీష్ వాడుకం పెరుగుతున్నప్పటికీ బడిపిల్లలకు ప్రారంభదశలో మాతృ భాషలో బోధనా ద్వారా బాగా నేర్చుకుంటారని పలు పరిశోధనల్లో తేలింది. అంతే కాకుండా భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలోనూ సహాయపడుతుంది. వారికి భవిష్యత్తులో అదనపు భాషలను నేర్చుకోవడానికి పునాది అవుతుంది. తెలంగాణ యాసతో కూడినటువంటి తెలుగు భాషను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థుల్లో ప్రారంభ దశనుంచి భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ భాషపై ఉర్దూ ప్రభావం ఉన్నప్పటికీ విభిన్నంగా దాని స్వంత ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. భాషను ఉపయోగించడంలో కాళోజీకి కొన్ని కచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. అయన దృష్టిలో భాషా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి "బడి పలుకుల భాష" రెండవది జనం నిత్య వ్యవహారాల్లో వాడే భాష "పలుకు బడుల భాష', ఏ భాషకైనా ప్రాతిపదికత మండలికమే అంటారాయన. కాళోజీ కవిత్వం బలమైన సామాజిక, రాజకీయ సందేశాలను కలిగుంటాయి. ఆయన కవితలు సామాజిక అసమానత, పేదరికం, సామాన్య ప్రజల పోరాటాలు వంటి అంశాలను ప్రస్తావించాయి. "నా గొడవ," "ఏకవీర", "కాల పూర్ణోదయం" ప్రముఖ సాహిత్య రచనలలో కొన్ని. అతని కవిత "దేశ చరిత్రలు" (దేశాల చరిత్రలు) దేశాల బాధలు, స్థితిస్థాపకత చిత్రణకు విస్తృతంగా ప్రశంసించబడింది.

కాళోజీ వారసత్వం తెలంగాణ రచయితలు, కవులు, ఉద్యమకారులను ప్రేరేపిస్తుంది, భారతీయ సాహిత్యం, తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ప్రముఖవ్యక్తిగా చేసింది. కాళోజీ నారాయణరావు తెలంగాణ రాష్ట్రంలోని మడికొండ గ్రామంలో 9 సెప్టెం బర్ 1914 జన్మించాడు. అయన జన్మదినాన్ని నేడు తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం తెలంగాణ సమాజానికి గర్వకారణం. సమగ్ర తెలంగాణ నిఘంటువును రూపొందించడం, మాండలికాన్ని అధికారికంగా ఉపయోగించడం, వివిధ మాధ్యమాల్లో ప్రచారం చేయడం తెలంగాణ భాషా సారాన్ని పరిరక్షించడంలో కీలకమైన దశలు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, భాష అనేది కేవలం కమ్యూనికేషన్ సాధనం మాత్రమే కాదని గుర్తుచేసుకుందాం. అది మన వారసత్వం, గుర్తింపునకు వారధి.

(నేడు తెలంగాణ భాషా దినోత్సవం)

- దన్నంనేని సంపత్ కృష్ణ, 9849097835

ప్రత్యేక సమావేశాల్లో ఏం జరగబోతోంది..!?

దేశంలో పార్లమెంట్ అత్యవసర ప్రత్యేక సమావేశాలు ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించ బోతున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో! మాత్రం తెలుపలేదు. ఈ ప్రత్యేక సమావేశాల అజెండా ఏది ప్రకటించలేదు? ఈ ప్రకటనతో మీడియా, రాజకీయ నాయకులు, సామాజిక (ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా) మాధ్యమాలు, రాజకీయ పార్టీలు ఎవరికి తోచిన విధంగా వారి ఊహాగానాలు, కథనాలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వచ్చే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మన దేశానికి ఇండియాకు బదులుగా భారత్‌గా పేరును మారుస్తూ తీర్మానం చేయబోతుందని ఆంగ్ల ప్రసారమాధ్యమాలు వార్తలు, కథనాలను ప్రసారం చేస్తున్నాయి. జీ-20 విదేశీ నేతలకు పంపిన విందుకు ఆహ్వాన పత్రంలో "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్" అని పేర్కొంటూ రాష్ట్రపతి కార్యాలయం ముద్రించింది. దీనితో ఈ వాదనకు బలం చేకూరుతుంది. వాస్తవంగా రాజ్యాంగంలో.. సాధారణ ప్రజల భాషలో భారతదేశాన్ని భారత్, ఇండియాగా పిలుచుకుంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో "ఇండియా, దట్ ఈజ్ భారత్, షెల్ బీ ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్" అని ఉంది. ఆర్టికల్ 52లో రాష్ట్రపతిని "ద ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా" అని పేర్కొన్నారు. కానీ పైన చెప్పినట్లు ఇప్పుడు "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్"గా వాడడంతో ఇండియా స్థానంలో భారత్ పేరును మార్చ డానికి సిద్ధమైనట్లు బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.




మేకిరి దామోదర్
9573666659

రాజ్యాంగంలోనే రెండు పేర్లు ఉండగా ఎందుకింత హడావిడి చేస్తున్నారు. ప్రజానీకానికి అర్థమవుతోందో లేదో గానీ ఈ మధ్య జరిగిన ప్రతిపక్ష పార్టీలన్నీ సమావేశమై వారు "ఇండియా" పేరుతో కూటమిగా ఏర్పడడం మూలంగానే ఈ పరిణామాలు చోటుచేసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతే కాదు కేంద్రంలో గాని, రాష్ట్రాల్లో గాని అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసమో, అధినాయకుల ప్రతిష్టల కోసమో ప్రభుత్వ పథకాల పేర్లు, ప్రభుత్వ సంస్థల పేర్లు, నగరాల పేర్లు, పట్టణాల పేర్లు, కూడళ్ల పేర్లు మార్చాలనుకుంటున్నారు. ఈ ప్రత్యేక పార్లమెంటు సమావేశాల దృష్ట్యా ఈ పేరు మార్పిడి హాట్‌టాపిక్‌గా మారినప్పటికీ, ఈ మార్పు వలన పేదరికం పోతుందా! మరోవైపు కేంద్ర ప్రభుత్వం చాన్నాళుగా... ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో దేశంలో నిర్వహించ తలపెట్టిన జమిలి ఎన్నికల పైన చర్చించేందుకు ఈ పార్లమెంటు సమావేశాలను జరపతలపెట్టినట్లు ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు చెబుతున్నాయి. మరికొందరేమో ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి)పై చర్చించడానికి అంటున్నారు. కాదు.., కాదు? చట్టసభలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన "మహిళా బిల్లుకు" ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి చట్టం చేయడానికని ఊహిస్తున్నారు. "జమిలి ఎన్నికలు" ఒకే దేశం ఒకే ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై పరిశీలనకు కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో పాటు సభ్యులుగా ఎనిమిది మందిని ఎంపిక చేశారు. ఈ కమిటీ ముందు ఏడు విధి విధానాలను ఉంచారు. నివేదిక సమర్పణకు గడువు లేదు. మరోవైపు ఈ కమిటీలో ఉండేందుకు అధీర్

> మొన్నటి వరకు జరిగిన పార్లమెంటు సమావేశాల్లో మణిపూర్ మంటల ఆవేశకావేశాలతో సభా కాలాన్ని వృధా చేసి మళ్లీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల హడావిడి ఏమిటి? ఎందుకు ఈ సస్పెన్స్? ఎవరికి అంతుపట్టని విధానాలు ప్రజాస్వామ్యానికి, చట్టసభలకు క్షేమం కాదు! సమావేశపరిచే ఉద్దేశాన్ని రహస్యంగా ఉంచుతూ, మరోవైపు బయటకు లీకులు చేయడం భావ్యమా! ప్రభుత్వ ఉద్దేశం ఏదైనప్పటికీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు ఉన్న నిబంధనలకు నీళ్లు చల్లుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

నిరాకరించారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం లేదని, ఈ కూర్పును తప్పు పడుతున్నారు ఇంకొందరు. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో సమకాలీన రాజకీయ వాతావరణంలో జమిలి ఎన్నికలకు ఏకాభిప్రాయం సాధ్యం కాదనే వాదన వినబడుతుంది. ఒక్కసారిగా జమిలిపై ఇప్పటికిప్పుడు సాధ్యం కాదని న్యాయ నిపుణులు, విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది చట్టంగా



రూపొందడానికి రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉందనీ, రాష్ట్రాలు ఒప్పు కోవాల్సి ఉందనీ ఏకాభిప్రాయం సాధ్యం కాదని తెలుస్తుంది. ఉన్న ఫలంగా జమిలిపై ఇంత హడావిడి చేయడం.. సమావేశాలకు ఎజెండా లేకుండా సస్పెన్స్‌లో పెట్టి దేశ ప్రజలలో, రాజకీయ పార్టీలలో ఉత్కంఠతకు తెరలేపడం అవసరమా!

మొన్నటి వరకు జరిగిన పార్లమెంటు సమావేశాల్లో మణిపూర్ మంటల ఆవేశకావేశాలతో సభా కాలాన్ని వృధా చేసి మళ్లీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల హడావిడి ఏమిటి? ఎందుకు ఈ సస్పెన్స్? ఎవరికి అంతుపట్టని విధానాలు ప్రజాస్వామ్యానికి, చట్టసభలకు క్షేమం కాదు! సమావేశపరిచే ఉద్దేశాన్ని రహస్యంగా ఉంచుతూ, మరోవైపు బయటకు లీకులు చేయడం భావ్యమా! ప్రభుత్వ ఉద్దేశం ఏదైనప్పటికీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు ఉన్న నిబంధనలకు నీళ్లు చల్లుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియను రాష్ట్రపతి చేయాల్సి ఉంది. కానీ దానికి భిన్నంగా ప్రభుత్వమే ప్రకటన చేయడం గమనార్హం. ప్రభుత్వాలు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడానికి రాజ్యాంగంలో ఎక్కడ ప్రస్థానం లేనప్పటికీ... కొన్ని మినహాయింపు లతో ప్రత్యేక సందర్భాలలో మాత్రమే సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి వీలు ఉందని తెలుస్తోంది. అలా భారత స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని 1997 ఆగస్టు 26 నుండి సెప్టెంబర్ ఒకటవ తేదీ వరకు పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేక సమావేశం అయ్యాయి. 1975 జూన్ 21న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో ఇతర కార్య కలాపాలు అన్నింటిని పక్కన పెట్టి కేవలం ప్రభుత్వ వ్యవహారాలు మాత్రమే చేపట్టారు. ఆ తర్వాత 1976 అక్టోబర్ 25న మరోసారి లోకసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో రాజ్యాంగానికి 42వ సవరణ బిల్లును ప్రతిపాదించారు. ఇలా ఈ పరిణామాలు అన్ని దేశంలో అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్న 19 నెలల కాలంలో జరిగినవే.

ఇప్పుడు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఎందుకు నిర్వహిస్తున్నదో ప్రభుత్వం ప్రకటించి ఉంటే, సభ్యులు ఆయా అంశాలపై ముందుగానే అవగాహనకు వచ్చే అవకాశం ఉండేది. తద్వారా సభలో అర్థవంతమైన చర్చకు వీలు కలిగేది. కానీ ప్రభుత్వానికి ఆ ఉద్దేశం లేనట్లు, దాటవేసే ధోరణి కనిపిస్తుందని ప్రతిపక్ష పార్టీలు భావిస్తున్నాయి.

ఇలాంటి విధానం ప్రజాస్వామ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని, ఇది కచ్చితంగా రాజ్యాంగ విరుద్ధంగా చేయడమే అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఈ సమావేశాలు ప్రజా సంక్షేమ చట్టాలు రావడం కోసం అయితే ఎవరికి అభ్యంతరం లేదు. కాబట్టి ప్రభుత్వాలు ఇలా ఎజెండా లేకుండా... సస్పెన్స్ కొనసాగిస్తూ వెళ్లడం మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం చేతలకు, చేసే చట్టాలకు ప్రజా సంక్షేమమే పరమావధి కావాలి. సమాజ విస్తత ప్రయోజనాలకు అవి మేలు చేయాలి. అలా కాక ఎవరో కొందరు వ్యక్తులకో, అధికార పార్టీకో ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం మంచిది కాదు. ఏక కాలంలో ఎన్నికల కోసం తలపెట్టిన రాజ్యాంగ, శాసనసవరణ ప్రజాస్వామ్య వాదులు ఎవరు హర్షించరు. డబ్బుతో ఓట్లను, అధికారాన్ని కొనుక్కునే దుర్విధాన రాజకీయాలతో ఇప్పుడు దేశంలో అవినీతి గజ్జెకట్టి ఆడుతుంది. ఒక పార్టీ గుర్తుపై పోటీ చేసి గెలిచి ఆపై మరో పార్టీలోకి గెంతే నేతల చట్టసభల సభ్యత్వాలు తక్షణం రద్దు కావాలి. ఆ తర్వాత ఐదేండ్ల పాటు మరే ఎన్నికల బరిలోకి దిగకుండా వారిపై నిషేధం విధించాలి. ఎన్నికల రోజున ఏరులై పారే నల్లధనాన్ని అరికట్టేందుకు ముందుకురావాలి. ఇవేవీ సరిచేయకుండా జమిలి ఎన్నికలను ఎత్తుకోవడం అంటే? దేశంలోని ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేసినట్లే అవుతుంది. పార్టీలకు, ప్రజలకు స్పష్టమైన విధానాలతో శ్రేయోరాజ్యం కోసం ఏర్పాటు చేయాల్సిన ప్రజా పార్లమెంటును ఇలా ఆగమేఘాల మీద నిర్వహించడంలోని అనిశ్చితి ఆ సమావేశాలు జరిగితే తప్ప, ఆ చిక్కుముడి వీడే పరిస్థితులు కానరావడం లేదు.. ఇది వాస్తవం కాదా!



హోంగార్డ్ రవీందర్ మృతి

- మృతదేహం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు
- పెద్దఎత్తున తరలివచ్చిన హోంగార్డులు
- తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- డీఅర్డీఓ అపోల్లో, ఉస్మానియా మార్చురీ వద్ద ఉద్రిక్తత సందర్శించిన రేవంత్ రెడ్డి

నవతెలంగాణ - ధూల్ పేట్

వేతనాలు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని ఇటీవల హైదరాబాద్ గోషామహల్‌లో కమాండెంట్ కార్యాలయం ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేసిన హోంగార్డ్ రవీందర్ డీఆర్డీఓ అపోలో ఆస్పత్రిలో శుక్రవారం మృతిచెందారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న హోంగార్డులు పెద్దఎత్తున అపోలో ఆస్పత్రికి చేరుకుని ఆందోళన చేశారు. హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని ఆస్పత్రి ముందు బైటాయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో మంది హోంగార్డులు మృతిచెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా హోంగార్డులను పర్మినెంట్ చేస్తానన్న కేసీఆర్ మోసం చేస్తున్నారని విమర్శించారు. రెండు నెలలుగా వేతనాలు లేక ఇంటి అద్దెలు కట్టలేక, ఇతర చిన్న చిన్న సౌకర్యాలు పొందలేక మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే.. : రేవంత్ రెడ్డి

హోంగార్ల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఒకరి ఆత్మహత్యకు కారణమైందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వద్ద హోంగార్డు మృతదేహాన్ని ఆయన సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 2ంగార్డుల సమస్యలను పరిష్కరిస్తుందని చెప్పారు.

ఉస్మానియా మార్చురీ వద్ద..

హోంగార్డు రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. దాంతో హోంగార్డులు పెద్దఎత్తున అక్కడకు చేరుకున్నారు. మృతుడు రవీందర్ భార్య సంధ్యతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. హోంగార్డుల మృతితో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ భార్య సంధ్య మాట్లాడుతూ.. తమ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కమాండెంట్ కార్యాలయం ఆవరణలో సీసీ కెమెరా దృశ్యాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఏఎస్ఐ, కానిస్టేబుల్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని, రవీందర్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, అతన్ని హత్య చేశారని కుటుంబీకులు ఆరోపించారు. రవీందర్ ఫోన్‌ను అన్‌లాక్ చేశారని, అందులోని డేటా డిలీట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు వారితో మాట్లాడి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అనంతరం ఉప్పుగూడ అరుంధతినగర్‌కు మృతదేహాన్ని తరలించారు.

2వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

సమాన పనికి సమానవేతనమివ్వాలి

- ఉద్యోగుల భద్రత కల్పించాలి
- సీఎస్‌కు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరింది. ఉద్యోగ భద్రత కల్పించాలని సూచించింది. రెండో పీఆర్సీని ప్రకటించాలని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేశ్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 40 శాఖల్లో సుమారు 1.40 లక్షల మంది పనిచేస్తున్నారని తెలిపారు. జులై నుంచి ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికీ కొత్త వేతనాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోపాటు విశ్వవిద్యాలయాలు, వైద్యారోగ్య, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ, కేంద్ర, రాష్ట్ర పథకాల్లో ఉన్న సిబ్బందితో సహా వివిధ శాఖల్లో ఏజెన్సీలు నియమాకం చేసిన ఉద్యోగులతో సహా అందర్నీ పీఆర్సీ జీవో పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. సుమారు 200 మంది రెన్యువల్స్ చేయని పాలిటెక్నిక్ బోధనేతర సిబ్బంది సమస్యను పరిష్కరించాలనీ, తొలగించిన 23 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనంతోపాటు డీఎ, హెచ్ఆర్ఏ వర్తింప చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలు, గ్రంథాలయాలు, మున్సి పాల్టీలు, గ్రామపంచాయతీల్లోనూ పీఆర్సీ జీవోలు అమలయ్యేలా ఆదేశాలివ్వాలని తెలిపారు. ప్రతినెలా మొదటివారంలో జీతాలను చెల్లించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతన బకా యిలను తక్షణం విడుదల చేయాలని తెలిపారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సర్వీసును పరిగణనలోకి తీసుకుని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈలోపు సుప్రీంకోర్టు తీర్పునను సరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పేర్కొన్నారు.

పార్థసారథి పదవీకాలం పొడిగింపు

నవతెలంగాణ -హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి పదవీకాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పార్థసారథి 2020 సెప్టెంబర్ 9 నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా పనిచేస్తున్నారు. మూడేండ్ల పదవీ కాలం శుక్రవారం ముగియడంతో, మరో ఏడాది పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భవిష్యత్తు అంతా మేధో సంపత్తి హక్కులదే

ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భవిష్యత్తులో ప్రతి అంశంలో మేధో సంపత్తి హక్కుల ప్రమేయం ఉంటుందని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ అన్నారు. అందుకు పరిశోధకులు, ప్రొఫెసర్లు మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు సంసిద్ధం కావాలని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఉద్యాన విశ్వవిద్యాలయం - మేధో సంపత్తి హక్కుల విభాగం సంయుక్తంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యాన పంటల వాణిజ్య పంథా మేధో సంపత్తి హక్కుల పాత్రపై నిర్వహించిన సదస్సులో నీరజ ప్రభాకర్ మాట్లాడారు. ఉద్యాన రంగంలో సైతం మేధో సంపత్తి హక్కులకు చాలా ప్రాధాన్యం ఉన్నదని తెలిపారు. రైతులకు, పంటలకు లాభాలు తెచ్చి పెట్టేలా మేధో సంపత్తి హక్కులను మార్చుకోవాలని పేర్కొన్నారు. గణాంకాలు సేకరిస్తున్నామని త్వరలోనే వాటికి భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేస్తామన్నారు. విద్యార్థులు చేపట్టిన పరిశోధనలో మేధోసంపత్తి హక్కులు పరిరక్షించేందుకు అవకాశాలుంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తుల ద్వారా 20 నుంచి 30శాతం అధిక ధరను రైతులు పొందుతున్నట్టు ప్రముఖ అడ్వకేట్, రిజల్యూట్ ఫర్ ఐపీ, లీగల్ హెడ్ సుభాజిత్ సాహా అన్నారు. తెలంగాణలో మేధోసంపత్తి హక్కులకు అర్హత కలిగిన అనేక ఉత్పత్తులు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. మేధో సంపత్తి హక్కుల సంఖ్య ఒక సంస్థ యొక్క పనితనానికి కొలమానంగా ఉంటాయని వర్సిటీ డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ అడపా కిరణ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో పీజీ డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, వర్సిటి మేధాసంపత్తి హక్కుల పరిరక్షణ విభాగం నోడల్ ఆఫీసర్ డాక్టర్ పిడిగం సైదయ్య, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్‌గా ఏర్పుల నరోత్తమ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పోరేషన్' చైర్మెన్‌గా ఏర్పుల నరోత్తమ్‌ను సీఎం కేసీఆర్ నియమించారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఏర్పులకు సంబంధిత నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనకు చైర్మెన్‌గా అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కు నరోత్తమ్ ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్ పాలనలో మరో ప్రాణం బలి

వైఎస్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ నియంత పాలనలో మరో నిండు ప్రాణం బలైపోయిందని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న హోంగార్డు రవీందర్‌కు సకాలంలో జీతం రాకపోవటంతో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సకాలంలో జీతాలు ఇవ్వాలన్న సోయి కేసీఆర్ ప్రభుత్వానికి లేకపోవటం బాధాకరమని పేర్కొన్నారు.

టీచర్లకూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు

- వారంరోజుల్లో విద్యార్థులకు అమలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్న ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం (ఎఫ్ఆర్ఏఎస్) అమలు కానుంది. పైలెట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్‌లో ఇప్పటికే అమలవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానాన్ని వారం రోజుల్లో అమల్లోకి తేవాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తున్నది. ఆ తర్వాత ఉపాధ్యాయులకూ వర్తింపచేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా 'డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్' యాప్‌ను రూపకల్పన చేశారు. దీన్ని అమలు చేసే పనిలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. అయితే తొలుత ప్రభుత్వ పంచాయతీరాజ్, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థులందరికీ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేస్తారు. ఆ తర్వాత ఉపాధ్యాయులకూ వర్తింపచేస్తారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వినియోగించే మొబైల్ ఫోన్లలో ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థుల వివరాలను వారి ముఖం ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలి. దాని ఆధారంగా ప్రతిరోజూ హాజరును విద్యాశాఖకు పంపించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 26,040 ప్రభుత్వ పాఠశాలల్లో 21,50,626 మంది విద్యార్థులు చదువుతున్నారు. 1,07,259 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

ఒక్కో డబుల్ ఇల్లు రూ.50 లక్షలు...

- ఫ్రీగా ఇస్తున్నాం :సమీక్షా సమావేశంలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లో ఒక్కో డబుల్‌బెడ్‌రూం ఇల్లు 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.50 లక్షలు విలువచేస్తుందనీ, దాన్ని పేదలకు ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఇస్తున్నదని పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంపై రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కార్యలయంలో జరిగిన విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్మాణం చేస్తున్న లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం విలువ రూ.9,100 కోట్లు అనీ, కానీ మార్కెట్ విలువ రూ.50వేల కోట్లకు పైగానే ఉంటుందన్నారు. మొదటి దశలో 11,700 ఇండ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించామనీ, ఈనెల 21న రెండవ దశలో దాదాపు 13,300 ఇండ్లను ఇస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ప్రమేయం ఏమాత్రం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి వివరాలతో పారదర్శకంగా కంప్యూటర్ ఆధారిత డ్రా తీస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగితే పూర్తిస్థాయి బాధ్యత అధికారులదేననీ, ప్రభుత్వ ఉద్యోగం నుంచి తీసి వేసే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆ మేరకు కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. హైదరాబాద్ నగరంలో గృహలక్ష్మి కార్యక్రమానికి కొన్ని మార్పులు చేయాలని మంత్రులు ముఖ్యమంత్రిని కోరారనీ, ఆ సూచనలకు సీఎం సూచనప్రాయంగా అంగీకరించారని తెలిపారు. నోటరీ ప్రాపర్టీల అంశంలోనూ త్వరలో పూర్తి మార్గదర్శకాలు వస్తాయన్నారు. 58, 59 జీవోల ద్వారా ప్రజలకు ఉపశమనం లభించిందని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో కబ్జాలను తొలగించి, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

'రెరా' రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- హర్యానా రెరా సభ్యులు అశోక్ సంగ్వామ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు విధిగా రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) చట్టం ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హర్యానా రాష్ట్ర గురుగ్రామ్ సభ్యులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అశోకిఅ సంగ్వామ్ అన్నారు. దీనివల్ల కొనుగోలుదారుల నమ్మకానికి భరోసా ఉంటుందనీ, వ్యాపార విస్తరణా పెరుగుతుందని చెప్పారు. శుక్రవారంనాడాయన హైదరాబాద్‌లోని 'టీఎస్ రేరా' కార్యాలయాన్ని సందర్శించారు. టీఎస్‌రేరా చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ, సభ్యులు కే శ్రీనివాసరావు, జే లక్ష్మీనారాయణ ఇతర అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. హర్యానా గురు గ్రామ్ రెరా చట్టం అనుభవాలు, తెలంగాణ రాష్ట్ర రెరా అనుభవాలు, చట్టం అమలు తీరుపై పరస్పరం చర్చలు జరిపారు. హర్యానాలో గురుగ్రామ్‌తో పాటు పంచకుల రెరా కార్యాలయాల ద్వారా చట్టాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. కొనుగోలుదారుల హక్కులు, బిల్డర్ల పరిరక్షణ, ప్రమోటర్ల పారదర్శకత, జవాబుదిదారుతనం సమ్మిళితంగా రెరా చట్టం వచ్చిందనీ, దాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేయాలని చెప్పారు.

బీఆర్ఎస్ అరాచకాలకు
ఇవే చివరి ఎన్నికలు

- వట్టె జానయ్యపై ఒకేరోజు 90 కేసులెలా పెడతారు?
- బేషరతుగా ప్రభుత్వం ఉపసంహరించాలి
- లేదంటే రాజకీయ భవిష్యత్తుకే ప్రమాదం : ఆర్ కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ దుర్మార్గాలు, అరాచకాలకు ఇవే చివరి ఎన్నికల్లా ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. సూర్యాపేటకు చెందిన బీసీ నేత వట్టె జానయ్యపై ఒకేరోజు 90 కేసులెలా? పెడతారంటూ ప్రశ్నించారు. ఆయన వెనకాల 90 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలున్నారని వివరించారు. ఆయనపై అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్తుకే ప్రమాదముంటుందని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వట్టె జానయ్యపై అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. మంత్రి జగదీశ్‌రెడ్డి దళితులు, బహుజన బిడ్డలను అణచివేస్తున్నారనీ, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేట నియోజకవర్గంలో జగదీశ్‌రెడ్డి తప్ప బీసీ నాయకుడు జానయ్య యాదవ్ పోటీ చేయకూడదా?అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేయొచ్చనీ, ప్రజలు ఆశీర్వదిస్తేనే గెలుస్తారని చెప్పారు. ఎన్ని రోజులు బానిసలుగా బతకాలనీ, బీసీలు రాజకీయంగా ఎదగకూడదా?అని నిలదీశారు. రాజ్యాధికారం వచ్చినపుడే పేద కులాలు బాగుపడతాయనీ, వ్యాపారాలు, ఆస్తులు, చదువు, కాంట్రాక్టులు వస్తాయని చెప్పారు. అగ్రకులాల చేతుల్లో రాజ్యాధికారం ఉంటే కొన్ని కులాలే బాగుపడుతున్నాయనీ, తెలంగాణలో రెండు కులాల కుటుంబాల వద్దే రూ.వందల కోట్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. రూ.500 కోట్లకు తగ్గకుండా ఎమ్మెల్యేల ఆస్తులున్నాయని వివరించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వారి కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని చెప్పారు. ఇంత అవినీతి జరుగుతున్నా కేంద్రం చూస్తూ ఊరుకుంటున్నదనీ, చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సూర్యాపేట కేంద్రంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఏకమవుతారనీ, ఎన్ని రోజులు అగ్రకులాల పల్లకీలు మోయాలని ప్రశ్నించారు. బహుజన రాజ్యం వస్తే ఒక్కో దళిత కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వొచ్చని అన్నారు. జానయ్య ఇంత కాలం బీఆర్ఎస్‌లో ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదనీ, ఎన్నికల్లో పోటీ చేస్తానంటూ ప్రకటించాక అక్రమ కేసులు నమోదయ్యాయని చెప్పారు. రాజకీయంగా బీసీలను ఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేట నుంచి జానయ్యకు బీఆర్ఎస్ టికెట్ ఇస్తే జగదీశ్‌రెడ్డి కన్నా ఎక్కువ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. యుద్ధభూమిలో చేస్తున్న పోరాటంలో జానయ్యకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈనెల 11న చలో సూర్యాపేట కార్యక్రమాన్ని నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు చెప్పారు. కేసీఆర్ వల్లే తెలంగాణ రాలేదనీ, 1,500 మంది ఆత్మబలిదానాలు చేశారనీ, సోనియాగాంధీ ఇచ్చారని అన్నారు. అధికారం ఉందని కేసులు పెడతారా? జానయ్య ఒకేరోజు 90 కేసులు ఎలా పెడతారో డీజీపీని, ఎస్పీని అడుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జానయ్య సతీమణి రేణుకా యాదవ్, ఓయూ జేఏసీ నేత శ్రీకాంత్, యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్న యాదవ్, బీసీ నేత తుల ఉమ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలి

- మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏకకాలంలో ఈ నెల 15న తొమ్మిది మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. శుక్రవారం ఆయన ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా జిల్లా కేంద్రాల్లో 20 వేల మందికి తగ్గకుండా భారీ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన కేంద్రం తెలంగాణకు శూన్యహస్తం చూపించిందని విమర్శించారు. మెడికల్ కాలేజీల ఏర్పాటులో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ఎంబీబీఎస్ సీట్ల విషయంలో 2014లో అట్టడుగున ఉన్న తెలంగాణ నేడు ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లతో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు.

పొద్దుటూరు నుంచి సీఎం కేసీఆర్ ఫోటోలతో సైకిల్‌యాత్ర

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పొద్దుటూరుకు చెందిన పెయింటింగ్ ఆర్టిస్ట్ తుపాకుల రామాంజనేయరెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుపై అభిమానంతో సైకిల్ యాత్ర చేపట్టారు. సైకిల్‌పై ఆయనే స్వయంగా గీసిన కేసీఆర్ చిత్రపటాలను ఉంచి, వారం రోజుల పాటు ప్రయాణం చేసి శుక్రవారం హైదరాబాద్‌కు చేరారు. మంత్రి కే తారకరామారావు ఆర్టిస్టు బృందాన్ని ప్రగతిభవన్‌కు సాదరంగా ఆహ్వానించారు. దివ్యాంగుడుగా అనేక కష్టాలు అనుభవించి స్వయంకృషితో పెయింటింగ్ ఆర్టిస్ట్‌గా ఎదిగిన తుపాకుల రామాంజనేయరెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. 20 రోజులు కష్టపడి కాన్వాస్ మీద ఆక్రిలిక్‌తో పాటు గండికోట మట్టితో మోనో కలర్‌లో చిత్రించిన సీఎం కేసీఆర్ ప్రత్యేక పెయింటింగ్‌ను రామాంజనేయ రెడ్డి కేటీఆర్‌కు అందచేశారు.

ప్రజల గొడవే ఆయనది

తెలంగాణ ప్రజల ఆరాధ్యుడు కాళోజీ

నేడు తెలంగాణ భాషా దినోత్సవం

- పనులు పూర్తికాక కళాక్షేత్రం ప్రారంభం వాయిదా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి
అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అన్న కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ ఆరాధ్యుడు. స్వాతంత్ర్య సమరమైనా, రజాకార్ల అరాచకాలనైనా, హక్కుల ఉద్యమాలైనా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమమైనా కాళోజీది కీలకపాత్ర. అన్యాయాన్ని నిర్మోహమాటంగా, నిర్భయంగా, నిక్కచ్చిగా నిలదీసిన ధైర్యశీలి కాళోజీ. భాషల్లో రెండు రకాలుంటాయని, ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష, పలుకు బడుల భాష గావాలెనని కాళోజీ స్పష్టం చేశారు. అందుకే ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నాం. ప్రజల గొడవను తన గొడవగా 'నా గొడవ' పేరుతో అద్భుతమైన రచనలు చేశారు. కాళోజీ జయంతిని శనివారం (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా హన్మకొండలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని ఘనంగా ప్రారంభించి కాళోజీకి నివాళులర్పించాలని భావించినా పనులు పూర్తి కాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది.

కర్నాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా రట్టిహల్లిలో సెప్టెంబర్ 9, 2014లో కాళోజీ రంగారావు-రామబాయమ్మకు జన్మించిన కాళోజీ అసలు పేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాంరాజ కాళోజీ. ఆయన సోదరుడు కాళోజీ రామేశ్వర్‌రావు ఉర్దూ కవి. కర్నాటకలో జన్మించిన కాళోజీ కాజీపేట మండలం మడికొండలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. మడికొండలోనే ప్రాథమిక విద్యనభ్యసించారు. హన్మకొండ, హైదరాబాద్‌లోని చౌమహల్‌లో కాలేజీ విద్యనభ్యసించారు. హైదరాబాద్‌లో ఉన్నత విద్య పూర్తి చేశారు. 1939లో న్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. ఆర్యసమాజ్, గ్రంథాలయ ఉద్యమం, ఆంధ్ర మహాసభ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. రజాకార్ల అరాచకాలపై గళమెత్తినందుకు కాళోజీని నిజాం రాజు వరంగల్ నగర బహిష్కరణ చేశారు. స్వరాజ్య సమరం సమయంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులను బహిష్కరిస్తే వారిని నాగ్‌పూర్ యూనివర్సిటీలో చేర్పించి ఆదుకున్నారు.

అనునిత్యం ప్రశ్నించే గొంతుక కాళోజీ

కాళోజీ తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీలో కవిత్వం రాశారు. 1995లో ఆయన 'ఇది నా గొడవ' ప్రచురించారు. భూస్వాములను, రజాకార్లను, పాలకులను ఎవరిని వదలకుండా ప్రజల పక్షాన నిలిచిన మహామనిషి కాళోజీ. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని సత్యాగ్రహ ఉద్యమ సందర్భంలో 25 ఏండ్ల వయస్సులోనే జైలుకు వెళ్లారు. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘాలకు నాయకత్వం వహించారు. మాడపాటి హన్మంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణారావు, పివి.నర్సింహారావుతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1958లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1958 నుంచి 1960 వరకు ఎమ్మెల్సీగా కొనసాగారు.

పద్మవిభూషణ్ కాళోజీ

కాళోజీ కవిత్వానికి 1972లోనే తామ్రపత్ర పురస్కారం లభించింది. 1992లో కాకతీయ విశ్వవిద్యాలయం కాళోజీకి గౌరవ డాక్టరేట్ పట్టా ఇచ్చి సత్కరించింది. 1992లో భారత ప్రభుత్వం దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్‌ను బహూకరించింది.

కాళోజీ పురస్కార గ్రహీతలు

2015	అమ్మంగి వేణుగోపాల్
2016	గోరటి వెంకన్న
2017	రావులపాటి సీతారాం
2018	అంపశయ్య నవీన్
2019	కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి
2020	రమా చంద్రమౌళి
2021	పెన్నా శివరామకృష్ణ
2022	రామోజు హరగోపాల్
2023	జయరాజ్

కాళోజీ రచనలు

1. అణా కథలు, 2. భారత దేశయాత్ర, 3. పార్థివ వ్యయము, 4. కాళోజీ కథలు, 5. నా గొడవ, 6. జీవన గీత, 7. తుది విజయం మనది, 8. తెలంగాణ ఉద్యమ, 9. ఇదీ నా గొడవ, 10. బాపూ!బాపూ!! బాపూ!!!

నేడు కాళోజీ జయంతి

కాళోజీ నారాయణరావు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఉదయం కాళోజీ జంక్షన్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం హన్మకొండ హరిత హోటల్‌లో కాళోజీ జయంతోత్సవాలను నిర్వహిస్తారు. ఈ సభలోనే 2023 సంవత్సరానికి కాళోజీ పురస్కారానికి ఎంపికైన కవి జయరాజ్‌కు అందించనున్నారు.

మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ వివక్ష లేని సమసమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. మనిషికి, ప్రకృతికి మధ్య వున్న అవినాభావ సంబంధాన్ని విశ్లేషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళోజీ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి తెలంగాణ భాషా దినోత్సవం అధికారికంగా జరుపుకోవడమేగాక ప్రతియేటా సాహిత్యరంగంలో సేవలందిస్తున్న వారికి కాళోజీ పురస్కారంతోపాటు రూ.10,01,116 బహుకరిస్తారు. ఇప్పటి వరకు 8 మంది కవులు, రచయితలు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. జయరాజ్ తొమ్మిదో గ్రహీత.

పీఆర్ ఇంజినీరింగ్ శాఖలో సంబరాలు

- నేటి నుంచి 12 తేదీ వరకు
- కొత్త కార్యాలయాలకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా కొత్త శోభను సంతరించుకోనుంది. ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మంజూరు చేసిన కార్యాలయాలు, పోస్టులతో ఆశాఖలో శనివారం నుంచి సంబరాలు ప్రారంభం కానున్నాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ విస్తరణలో భాగంగా కొత్తగా 87 ఆఫీసులను మంజూరు చేశారు. తద్వారా అధికారులు, ఇంజినీర్లకు భారీగా పదోన్నతులు రావడంతోపాటు ప్రజలకూ నాణ్యమైన సేవలు అందనున్నాయి. గతంలో ఎప్పుడూలేనివిధంగా వేల కోట్లు రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను నిర్మించిన సంగతి తెలిసిందే. భారీ వర్షాలతో వరదలొచ్చి దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు చేసి వినియోగంలోకి తెచ్చిన విషయమూ విదితమే. పాత రోడ్లకు మరమ్మత్తులు చేయడంతోపాటు కొత్తగా వేస్తున్న రోడ్లు సైతం సాధారణ ప్రజలు, వాహనదారులకు మేలైన సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 20 వేల 800 కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం ఖర్చుచేసింది. జనాభా పెరగడం, గత కొంత కాలంగా కొత్త రెవన్యూ డివిజన్లు, మండలాలు మంజూరవుతున్న నేపథ్యంలో రోడ్ల నెట్‌వర్క్ పెంచాల్సి రావడం తదితర కారణాలతో కొత్త కార్యాలయాలను సైతం ముఖ్యమంత్రి మంజూరు చేయడం సంతోషకరమైన విషయం. ఇందులో రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తన్నీరు హరీశ్‌రావు చొరవ తీసుకుని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు సహకరించారు. ఈ తరుణంలో ఈనెల 9 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా కార్యాలయాలు మంజూరైన జిల్లాల్లో ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఆయా జిల్లాల్లోని మంత్రుల సమయాల మేరకు ప్రారంబోత్సవాలు చేయనున్నారు. ఈనేపథ్యంలో శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఖైరతాబాద్‌లో ఉన్న రంగారెడ్డి జిల్లా పరిషత్‌లో పీఆర్ సీఈ-1, పీఆర్ సీఈ-2 కార్యాలయాలను ఆ తర్వాత హైదరాబాద్ జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఆఫీసు ఉప్పల్‌లో ప్రారంభిస్తారు.

దసరా, సంక్రాంతి, ఉగాది పండుగలకు లక్కీడ్రా

- ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులకూ ప్రతి నెలా లక్కీ డ్రా : ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- రాఖీ పండుగ లక్కీ డ్రాలో విజేతలకు నగదు పురస్కారాలు అందజేత



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

రాఖీ పౌర్ణమి లక్కీ డ్రా స్ఫూర్తితో ఇక నుంచి ప్రతి దసరా, సంక్రాంతి, ఉగాది పండుగలకు లక్కీ డ్రాలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి వారిని సన్మానిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. టీఎస్‌ఆర్టీసీ రాఖీ పౌర్ణమి లక్కీ డ్రా విజేతలకు నగదు పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్ ఎంజీబీఎస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. 33 మంది విజేతలకు సంస్థ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ నగదు పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా మహిళల కోసం ఆగస్టు 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. ప్రతి రీజియన్‌లో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ రూ.15 వేలు, తృతీయ రూ.10 వేల చొప్పున మొత్తం రూ.5.50 లక్షలు అందజేసినట్టు చెప్పారు. లక్కీ డ్రాకు అనూహ్య స్పందన వచ్చిందని, దాదాపు 3 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఇందులో పాల్గొన్నారని చెప్పారు. ఒక మంచి కార్యక్రమంలో పాల్గొని విజేతలను సన్మానించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. విజేతలలో గృహిణులు, ఉపాధ్యాయినీలు ఎక్కువగా ఉన్నారని, వారంతా 10 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వరకు ప్రయాణం చేస్తూ.. ఆర్టీసీ బస్సుతో అనుబంధం కలిగి ఉండటం హర్షణీయమన్నారు. రాఖీ పౌర్ణమి రోజు రికార్డు స్థాయిలో రూ.22.65 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒక్క రోజులో ఇంత మొత్తం ఆదాయం రాలేదన్నారు. ఈ ఏడాది రాఖీ పండుగకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నామని, రాష్ట్రవాప్తంగా 3 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రయాణికుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషితో పాటు అధికారుల పక్కా ప్రణాళిక వల్ల సంస్థకు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరిందన్నారు. పండుగల రోజుల్లో సిబ్బంది త్యాగం చేస్తూ సేవలు అందిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులకూ ప్రతి నెలా లక్కీ డ్రా నిర్వహించాలని టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. రెండేండ్లలో టీఎస్‌ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రయాణికులే కేంద్రంగా అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. త్వరలోనే మరో 1000 బస్సులను సంస్థ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్ వరకు కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం ఇప్పటికే 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే, హైదరాబాద్‌లో ప్రత్యేకంగా మహిళల కోసం మరో నాలుగు రూట్లలో (113 జెడ్/ఎం, 222ఏ, 9 ఎక్స్/272, 9 వై/ఎఫ్) లేడీస్ స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించినట్టు తెలిపారు.

లక్కీ డ్రాలో గెలుపొంది నగదు పురస్కారాలు అందుకున్న మహిళా ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు ఆర్టీసీ బస్సుతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. టీఎస్‌ఆర్టీసీ సేవల్ని ఎప్పటికీ మరచిపోలేమని కొనియాడారు. ప్రయివేటు వాహనాల్లో వెళ్లడం అంత సురక్షితం కాదంటూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం తమకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తుందంటూ పలువురు విజేతలు తెలిపారు. ఈ లక్కీ డ్రాలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 7వ తరగతి విద్యార్థిని కె.ప్రాంజల్ ద్వితీయ నగదు బహుమతి గెలుపొందడం విశేషం. తన తమ్ముడికి రాఖీ కట్టేందుకు గుడిహత్నూరకు బస్సులో ప్రయాణించిన ఆ బాలిక.. లక్కీ డ్రా నదుపాయాన్ని వినియోగించుకుంది. చిన్నతనంలోనే నగదు పురస్కారం అందుకోవడం పట్ల ఆ బాలికను సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, సీటీఎం జీవన ప్రసాద్, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, రంగారెడ్డి, సికింద్రాబాద్, హైదరాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుస్రోషా ఖాన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులకు రుణాలు

- ఎంఎస్ఎంఇ ఎడిసి చంద్ర శేఖర్ వెల్లడి

హైదరాబాద్ : ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పథకం ద్వారా భారతీయ హస్తకళా సంప్రదాయాలను పునరుద్ధరించనున్నామని కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ (ఎడిసి) చంద్ర శేఖర్ అన్నారు. త్వరలో చేతివృత్తుల వారికి కూడా ఎంఎస్ఎంఇల కింద రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న వరంగల్‌లో దీన్ని ప్రారంభించనున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రారంభమైన మూడు రోజుల పారిశ్రామిక అండ్ ఇండెక్స్‌పో (ఇండెక్స్‌పో)ను ఆయన ప్రారంభించారు. ఆదివారం వరకు ఎక్స్‌పో జరుగనుంది. హస్తకళాకారులు, చేతివృత్తుల వారికి రుణాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్‌లో దీన్ని వివిధ మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద చేతి వృత్తిదారులకు ఏడాదికి 5 శాతం వడ్డీ రేటుతో రూ.1 లక్ష వరకు రుణాలను అందించనున్నామన్నారు.

గత ఉత్తర్వులనే అమలు చేయండి

- విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు

హైదరాబాద్ : వినాయక విగ్రహాల నిమజ్జనం వ్యవహారంపై గతేడాది ఇచ్చిన ఉత్తర్వులనే ఈ ఏడాది కూడా అమలు చేయాలని ప్రభుత్వానికి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ)తో చేసిన విగ్రహాలను హుస్సేన్‌సాగర్, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయరాదని చెప్పింది. పీవోపీ విగ్రహాలను తాత్కాలిక నీటి కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని సూచించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం ఆదేశించింది. గత మధ్యంతర ఉత్తర్వులు ఇంకా అమల్లోనే ఉన్నాయని గుర్తు చేసింది. వాటిని ఎత్తేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది. గత మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించారని, గత ఏడాది హుస్సేన్‌సాగర్‌లో పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేశారని పిటిషనర్ న్యాయవాది చెప్పారు. విగ్రహాల నిమజ్జన వ్యవహారంపై కొత్తగా తయారు చేసిన నిబంధనలను ప్రభుత్వం సమర్థించింది. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది.

ఎస్వీభట్టిని సత్కరించిన బార్ అసోసియేషన్

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఎస్వీ భట్టిని హైకోర్టు బార్ అసోసియేషన్ శుక్రవారం సత్కరించింది. కార్యక్రమంలో హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరధే, ఇతర న్యాయమూర్తులు, ఏజీ బీఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ ఛైర్మెన్ నర్సింహారెడ్డి పీపీ రాజేందర్‌రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మళ్లీ బీఆర్ఎస్‌లో చేరతారు

- ఆ మూడు పార్టీలు ఒక్కటే
- బీజేపీ పదాధికారుల సమావేశంలో కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిస్తే, వాళ్లు మళ్లీ బీఆర్ఎస్‌లోనే చేరతారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు ఒకేరకమైన పార్టీలనీ, వాటికి పరస్పర అవగాహన ఉన్నదని చెప్పారు. 2014లో ఏడుగురు, 2018లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారని ఉదహరించారు. శుక్రవారంనాడిక్కడ జరిగిన బీజేపీ పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ, రాచరిక పార్టీలు, అవినీతి ప్రభుత్వాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఒక్క బీజేపీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు.

నేడు హైదరాబాద్‌లో ఆర్జీయూకేటీ బాసర స్నాతకోత్సవం

- ముఖ్యఅతిథిగా మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) బాసర ఆరో స్నాతకోత్సవ కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని బ్రహ్మకుమారిస్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ మేరకు ఆర్జీయూకేటీ బాసర వీసీ ప్రొఫెసర్ వి వెంకటరమణ హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, గౌరవ అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుబ్రహ్మణ్యం, ప్రత్యేక అతిథులుగా ఐఏఎస్ అధికారులు జయేష్ రంజన్, వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి, ఈసీ సభ్యులు ప్రొఫెసర్ కృష్ణారెడ్డి పాల్గొంటారని చెప్పారు.

బిజినెస్

భారత్‌కు అంత సులభం కాదు..!

- 8-9 శాతం వృద్ధి కష్టమే డెలాయిట్ దక్షిణాసియా సీఈఓ అంచనా

న్యూఢిల్లీ : భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ప్రతీ ఏడాది సగటున 8-9 శాతం వృద్ధి రేటును సాధించాల్సి ఉంటుందని డెలాయిట్ దక్షిణ ఆసియా సీఈఓ రోమల్ శెట్టి అన్నారు. ఇందుకోసం స్థిర వృద్ధి రేటు అవసరమన్నారు. రానున్న 20 ఏండ్ల పాటు ప్రతీ ఏడాది కూడా 8 నుంచి 9 శాతం వరకు జీడీపీ పెరుగుదల ఉంటేనే అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని పేర్కొన్నారు. 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని ప్రధాని నరేంద్ర మోడీ పదేపదే పేర్కొంటున్న విషయం తెలిసిందే. కాగా.. ప్రస్తుత పరిస్థితుల్లో అది అంత సులభమైన విషయం కాదని రోమల్ పేర్కొన్నారు. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే ప్రతి సంవత్సరం 8-9 శాతం పెరుగుదలను నమోదు చేస్తున్నాయన్నారు.

అంతరిక్ష రంగంలో భారత్‌లో ఇప్పటికే 200 స్టార్టప్ సంస్థలు ఉన్నాయని అన్నారు. 2040 కల్లా ఇవి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని అంచనా వేశారు. వ్యవసాయం, అంతరిక్షం, సెమీకండక్టర్, విద్యుత్ వాహనాల రంగంలో ఉన్న అవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం కూడా 16 వేల నుంచి 18 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, వాణిజ్యానికి ఇది మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.

మరో నాలుగు జిల్లాల్లో బంగారం నగలకు హాల్‌మార్కింగ్

- తప్పనిసరి చేసిన కేంద్రం



న్యూఢిల్లీ : తెలంగాణలోని మరో నాలుగు జిల్లాల్లో బంగారం నగలకు హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బంగారు నగల హాల్‌మార్కింగ్‌కు సంబంధించిన మూడో దశను కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. దేశ వ్యాప్తంగా కొత్తగా 55 జిల్లాల్లో ఈ మార్కింగ్‌ను తప్పనిసరి చేయగా.. తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా 9 జిల్లాలను చేర్చింది. తాజా నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో 17, తెలంగాణలో 12 జిల్లాల్లో ఈ నిబంధన అమల్లోకి వచ్చినట్లయ్యింది. ఇప్పటికి రెండు దశలను అమలు చేసిన ప్రభుత్వం తాజాగా మూడో దశలో 16 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 55 కొత్త జిల్లాలను చేర్చింది. తెలంగాణలో ఇది వరకు మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జిల్లాలు మాత్రమే ఈ నిబంధన పరిధిలో ఉండగా.. తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చింది.

మధ్యప్రదేశ్ పర్యాటకంలో విస్తృత పెట్టుబడులకు ఓ అవకాశం

- ఆ రాష్ట్ర టూరిజం డిప్యూటీ డైరెక్టర్ వెల్లడి

హైదరాబాద్ : మధ్యప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగంలో విస్తృత పెట్టుబడులకు అవకాశం ఉందని ఆ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ యువరాజ్ పడోలే అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. తాము అందిస్తున్న పర్యాటక ఆఫర్‌లను ఆయన వివరించారు. సాంస్కృతిక, పురాతన కట్టడాలను దీర్ఘకాలిక పద్దతిలో లీజుకు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం, ఫ్రాంచైజీ పద్దతిలో అనేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన సంస్థలు, వ్యక్తులు పెట్టుబడులు పెట్టవచ్చన్నారు. సినిమా రంగంలోని వారికి షూటింగ్‌లకు సబ్సీడీని అందిస్తున్నామన్నారు. తమ రాష్ట్రం 785 పులులతో 'టైగర్ స్టేట్ ఆఫ్ ఇండియా' గా పేరొందిందన్నారు. దేశ, విదేశాల నుంచి కోవిడ్‌కు ముందు ప్రతీ ఏడాది 7.8 కోట్ల మంది పర్యాటకులు వచ్చే వారన్నారు. ఇందులో 50 లక్షల మంది విదేశీ పర్యాటకలు ఉండేవారన్నారు. తిరిగి కరోనా ముందు నాటి స్థాయికి పర్యాటకులు పెరిగారన్నారు.

అగ్రోలైఫ్ నుంచి" ట్రై కలర్" విడుదల

హైదరాబాద్ : అగ్రోకెమికల్ పరిశ్రమ రంగంలోని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ కొత్తగా శిలీంద్ర సంహారిణి "ట్రైకలర్"ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ట్రిఫ్లోక్సీస్ట్రోబిన్ 10 శాతం, డైఫెనోకోనజోల్ 12.5 శాతం, సల్ఫర్ 3 శాతం మిశ్రమంతో ఈ అత్యాధునిక శిలీంద్ర సంహారిణిని ఆవిష్కరించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఇది వరి, టమాటా, ద్రాక్ష, మిరపకాయ, గోధుమలు, మామిడి, ఆపిల్ పంటల దిగుబడికి దోహదం చేస్తుందని బెస్ట్ ఆగ్రోలైఫ్ ఎండి విమల్ కుమార్ పేర్కొన్నారు.

సూర్య రోష్నీ నుంచి పండగ లైటింగ్ కలెక్షన్

హైదరాబాద్ : ప్రముఖ విద్యుత్ ఉపకరణాల సంస్థ సూర్య రోష్నీ పండగ లైటింగ్ కలెక్షన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ప్రస్తుత పండగ సీజన్ కోసం ప్లాటినా ఎల్ఇడి బల్బ్‌ను, ఇండోర్ డెకరేషన్ కోసం ప్రొఫైల్ స్ట్రిప్ లైట్, స్లిమ్ ట్రిమ్, ఫైన్ ఎన్‌క్స్‌టి డౌన్‌లైటర్ సహా ఇతర ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ కన్స్యూమర్ డ్యూరెబుల్స్ సిఇఒ జితేంద్ర అగర్వాల్ తెలిపారు. ఆర్అండ్‌డిలో పెట్టుబడులను కొనసాగించడం ద్వారా మరిన్ని కొత్త ఆవిష్కరణలను తేనున్నామన్నారు. టెక్నాలజీ ల్యాబ్, తయారీలో రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామన్నారు.

ఇదీ బీజేపీ యాక్షన్‌ప్లాన్

- పదాధికారుల సమావేశంలో నిర్ణయాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సనాతన ధర్మాన్ని ఉద్దేశించి తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ పదాధికారుల సమావేశం నిర్ణయించింది. అలాగే ఈనెల 11, 12 తేదీల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. 13, 14 తేదీల్లో నిరుద్యోగ సమస్యపై ఇందిరాపార్క్ వద్ద 24 గంటల నిరసన దీక్ష, 15వ తేదీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ క్లాక్ టవర్ నుంచి - ఓయూ - భైరాన్‌పల్లి - ఖిలాషాపూర్ - పరకాల వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తారు.

టీడీపీ ఇన్‌చార్జీల నియామకం

- ఖమ్మంలోని నాలుగు అసెంబ్లీలకు

నవతెలంగాణ-హైదరాబాద్

ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు టీడీపీ ఇన్‌చార్జీలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరుకు కొండబాల కరుణాకర్, సత్తుపల్లికి నాయుడు రామకోటేశ్వర రావు(కోటి), వైరాకు చెరుకూరి చలపతిరావుకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు.

ఇండియాకి భయపడే తెరపైకి భారత్

- మోడీ సర్కారుపై రాహుల్ గాంధీ విమర్శ



లండన్ : యూరప్ పర్యటనలో బిజీగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇండియా-భారత్ పేరు మార్పు వివాదంపై మోడీ సర్కారు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. విపక్ష ఇండి యా కూటమిని చూసి పాలక బీజేపీకి వణుకు మొదలైందని, అందుకే దృష్టి మళ్లించే ఎత్తుగడలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇండియా.. అనగా భారత్ అనేది సరైన పదమ ని, మనం ఎవరనేది ఇది తెలియచెబుతుందని అన్నారు. అయితే ప్రభుత్వం లో భయం పట్టుకుందని, నా దృష్టిలో పేరు మార్పు వ్యవహారం భయం నుంచి వచ్చిన స్పందన అని రాహుల్ పేర్కొన్నారు. బెల్జియంలోని బ్రసెల్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

మోడీ సర్కారుపై తమ పార్టీ అదానీ వ్యవహారం, క్రోనీ క్యాపిటలిజంపై విరుచుకుపడినప్పుడల్లా ఆయన ప్రజల దృష్టిని మరల్చేందుకు సరికొత్త డ్రామాతో ముందుకొస్తారని విమర్శించారు.

విపక్ష కూటమి పేరు ఇండియా ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో వణుకు పుట్టిస్తోందని అన్నారు. ఇండియా కూట మి పేరు ప్రధానిని చికాకు పెడుతున్నదని, అది ఎంతగా అంటే దేశం పేరు మార్చేటంతగా అంటూ వ్యాఖ్యానించారు. దేశాన్ని ఇండియా-భారత్ అని రెండు పేర్లతో పిలవడం అద్భుతమైన ఆలోచన అని రాహుల్ పేర్కొన్నారు. ఇండియా రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగం పేర్కొందని, తన సభ్యుల తో సంప్రదింపులు జరపడం ద్వారా సమాఖ్యను బలోపేతం చేయడం కీలకమని అన్నారు. దేశ భవితవ్యాన్ని మార్చేందుకు కాషాయ సర్కారు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారాన్ని కేంద్రీకృతం చేయాలని, సంపద కొద్దిమందికే పరిమితం చేయాలని, భారత ప్రజల మధ్య సంప్రదింపులను నియంత్రించాలన్నది బీజెపి విజన్ అని దుయ్యబట్టారు. దేశంలో గాంధీ, గాడ్సే విజన్‌ల మధ్య పోరాటం జరుగు తున్నదని రాహుల్ అభివర్ణించారు. దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలను కాపాడుకుంటూ ప్రజల గొంతుకగా నిలవాలన్నదే తమ పార్టీ ఆకాంక్ష అని అన్నారు.

యూపీలో దళిత మహిళపై సామూహిక అఘాయిత్యం

(మొదటిపేజీ తరువాయి)

కొంత డబ్బును అప్పుగా ఇచ్చింది. దాన్ని తిరిగి ఇవ్వాలని కోరింది. దీంతో సెప్టెంబరు 2న ఓ కేఫ్‌కు రావాలని దళిత యువతికి స్నేహితురాలు ఫోన్ చేసి చెప్పడంతో ఆ యువతి అక్కడకు వెళ్లింది. అయితే, అప్పటికే తన స్నేహితురాలితో పాటు మరో ఇద్దరు యువకులు కూడా అక్కడ ఉన్నారు. వీరు ముగ్గురూ కలిసి దళిత యువతిని ఓ హోటల్‌కు తీసుకెళ్లారు. అనంతరం ఇద్దరు యువకులు దళిత యువతిపై సామూహిక అఘాత్యానికి పాల్పడ్డారు. ఈ తతంగాన్నంతా వీడియో తీశారు. ఆ వీడియోను అడ్డుపెట్టుకుని ఆమెను బెదిరించడం మొదలుపెట్టారు. రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె ఇవ్వకపోవడంతో ఆ వీడియోను యువతికి కాబోయే భర్తకు పంపించారు. దీంతో విసిగిపోయిన ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది. తనకు జరిగిన అన్యాయం గురించి పోలీసులకు వివరించింది. ఈ మేరకు నిందితులపై కేసు పెట్టింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులందరినీ అరెస్టు చేశారు.

రోస్టర్ వివరాల్లేకుండానే డీఎస్సీ నోటిఫికేషన్!

(మొదటిపేజీ తరువాయి)

వారీగా ఖాళీలు, ఇతర వివరాలన్నీ విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని ప్రకటించింది. ఇప్పటికే అతి తక్కువ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్‌ను వేశారంటూ అభ్యర్థులు, నిరుద్యోగులు మండిపడుతున్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చినట్టుగా 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం ఆందోళనలు చేపట్టారు. అయినా విద్యాశాఖ అధికారులు 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకే నోటిఫికేషన్ జారీ చేయడం గమనార్హం.

అభ్యర్థులపై పెనుభారం

ఉపాధ్యాయ అభ్యర్థులపై పాఠశాల విద్యాశాఖ పెనుభారం మోపింది. రూ.200 ఉన్న దరఖాస్తు ఫీజును రూ.వెయ్యికి పెంచింది. అంటే దరఖాస్తు ఫీజును నాలుగు రెట్లు పెంచడం గమనార్హం. ఇంకోవైపు ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులకు గతంలో మినహాయింపు ఉండేది. ప్రస్తుత డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఆ మినహాయింపును ఇవ్వలేదు. దీంతో విద్యాశాఖ తీరు పట్ల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో 2017లో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) నోటిఫికేషన్ ప్రకటించినపుడు దరఖాస్తు ఫీజు రూ.200 ఉన్నది. ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులకు రూ.80 కట్టాలని నిర్ణయించింది. అయితే అప్పుడు ఆఫ్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించారు. ప్రస్తుత డీఎస్సీ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందు కోసమే దరఖాస్తు ఫీజును పెంచినట్టు అధికారులు చెప్తున్నారు.

1,523 ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీ జరిగేనా?

1,523 ప్రత్యేక టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వాటి భర్తీకి సంబంధించి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. అయినా 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకే డీఎస్సీ నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. దీంతో 1,523 ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీ జరుగుతుందా? లేదా? అనే అనుమానాలు అభ్యర్థుల్లో కలుగుతున్నాయి. అయితే పాఠశాల విద్యాశాఖలో ప్రస్తుతం ప్రత్యేక టీచర్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలనీ, వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మరికొందరు ప్రత్యేక టీచర్లుగా ఎస్జీటీలుగా పనిచేస్తున్న వారు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆ విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. దానిపై స్పష్టత వచ్చాకే ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ముందుకు సాగే అవకాశమున్నది.

నాలుగు నెలల సమయమివ్వాలి : రామ్మోహన్‌రెడ్డి

డీఎస్సీ రాతపరీక్షలకు నాలుగు నెలల సమయమివ్వాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదలైన రెండు నెలల వ్యవధిలోనే పరీక్షలు నిర్వహించడం సరైంది కాదని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెలలో గ్రూప్-3, నవంబర్‌లో గ్రూప్-2 రాతపరీక్షలున్నాయని వివరించారు. అందుకే డీఎస్సీ రాతపరీక్షలను డిసెంబర్ చివరివారంలో లేదా జనవరిలో నిర్వహించాలని కోరారు. టెట్‌లో ఉత్తీర్ణులైన అందరికీ డీఎస్సీకి అవకాశమివ్వాలని సూచించారు. టెట్, డీఎస్సీకి డిగ్రీ మార్కుల శాతాన్ని వేర్వేరుగా చూడడం సరైంది కాదని తెలిపారు.

ఏడు స్థానాల్లో నాలుగింట 'ఇండియా' గెలుపు

ఫిర్యాదు చేసిన సీపీఐ(ఎం) ఓట్ల లెక్కింపును కూడా బహిష్కరించిన సంగతి తెలిసిందే. కాగా జార్ఖండ్‌లోని దుమ్రి స్థానంలోనూ, ఉత్తరప్రదేశ్‌లోని ఘోసి స్థానంలోనూ ప్రతిపక్ష 'ఇండియా' ఫోరం బీజెపిని మట్టి కరిపించాయి. దుమ్రిలో జెఎంఎం, ఘోసిలో సమాజ్‌వాదీ పార్టీ విజయఢంకా మోగించాయి. ఇది మతతత్వ రాజకీయాలపై ప్రగతిశీల రాజకీయాలకు దక్కిన విజయమని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అభివర్ణించారు. 'ఇండియా' విజయం దిశగా భారత్ ప్రయాణానికి ఇది తొలి అడుగు అని ఆయన తెలిపారు.

జార్ఖండ్ : జార్ఖండ్‌లో దుమ్రి స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) అభ్యర్థి బేబీ దేవీ ఎజెఎస్‌యు అభ్యర్థి యశోదా దేవీపై 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బేబీ దేవీకి 1,35,480 ఓట్లు లభించగా, యశోదాకు1,18,380 ఓట్లు లభించాయి. జార్ఖండ్ మాజీ మంత్రి జగరన్నాథ్ మహతో మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు. బేబీ దేవీ జగరన్నాథ్ భార్య.

పశ్చిమ బెంగాల్‌లోని ధూప్‌గురి ఉప ఎన్నికలో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, కాలేజీ ప్రొఫెసర్ నిర్మలచంద్ర రాయ్ 4,313 మెజార్టీతో విజయం సాధించారు. ఆయనకు 96,961 ఓట్లు లభించాయి. ఈ స్థానంలో 2021లో జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల్లో మరణించిన సిఆర్‌పిఎఫ్ జవాను భార్య తాపసి రాయ్‌ని బరిలో నిలిపి సానుబూతి ఓట్లతో గెలవాలని బీజేపీ వ్యూహం పన్నినా ఆ పార్టీ రెండో స్థానానికి పరిమితమైంది. బీజేపీకి 92,648 ఓట్లు లభించినట్లు అధికారులు తెలిపారు. సీపీఐ(ఎం) నుంచి పోటీ చేసిన ఈశ్వరచంద్ర రాయ్‌కి 13,666 ఓట్లు లభించాయి.

ఉత్తరాఖండ్‌లోని భగేశ్వర్ స్థానంలో బీజేపీ అభ్యర్థి పార్వతి దాస్ సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి బసంత్ కుమార్‌పై 2400 ఓట్ల తేడాతో గెలుపొందారు. బీజేపీ నేత చందన్‌రామ్‌దాస్ మృతితో ఇక్కడ పోలింగ్ అనివార్యమైంది. పార్వతిదాస్ ..చందన్ భార్య కావడంతో సానుబూతితో ఆమె విజయం సాధించారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఘోషి స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి ఘోర పరాభవాన్ని చవిచూసింది. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి సుధాకర్ సింగ్ సమీప ప్రత్యర్థి అయిన బీజేపీ తిరుగుబాటు నేత దారా సింగ్ చౌహాన్‌పై విజయం సాధించారు. అయితే ఈ వార్త రాసే సమయానికి అధికారికంగా ధ్రువీకరించలేదు. 2022లో ఈ స్థానం నుంచి సమాజ్‌వాదీ పార్టీ తరుపన పోటీ చేసి గెలుపొందిన దారాసింగ్ ఆ తర్వాత బీజేపీ గూటికి చేరారు. అయితే ఈ దఫా ఆయనకు ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలైన అప్నాదళ్ (సోనేలాల్), నిర్బల్ ఇండియన్ సోషిత్ హమారా ఆమ్ దళ్ (నిషద్) పార్టీ, సుహేల్ దేవ్ భారతీయ సమాజ్ పార్టీ మద్దతు ఇచ్చాయి. సమాజ్‌వాది పార్టీకి ఇండియా ఫోరం పార్టీలు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ఆర్ఎల్‌డి, ఆప్, సీపీఐ(ఎంఎల్)- లిబరేషన్, సుహేల్ దేవ్ స్వాభిమాన్ పార్టీ మద్దతు ఇచ్చాయి.

పుతుప్పల్లిలో చాందీ ఊమెన్ విజయం

కేరళలో మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ మృతితో ఉప ఎన్నిక నిర్వహించిన పుతుప్పల్లిలో ఆయన కుమారుడు, యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి చాందీ ఊమెన్ 37,719 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కొట్టాయం జిల్లాలో కాంగ్రెస్‌కు పెట్టనికోటగా వున్న ఈ నియోజకవర్గానికి ఊమెన్ చాందీ 1970 నుండి ఈ ఏడాది జులై 18న మరణించేవరకు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఆయన మృతితో ఈ సీటుకు ఉప ఎన్నిక అవసరమైంది. సీపీఐ(ఎం)కి చెందిన ఎల్‌డిఎఫ్ అభ్యర్థి జైక్ సి.థామస్ 41,644 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. బీజేపీ అభ్యర్థి లిజిన్ లాల్‌కు కేవలం 6,447 ఓట్లు లభించాయి. మూడవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆప్ అభ్యర్థి లూక్ థామస్‌కు 829ఓట్లు లభించాయి. ఊమెన్ చాందీ మృతి పట్ల ప్రజల్లో సానుభూతి నెలకొనడంతో ఆయన కుమారుడు విజయం సాధించారు. తన ఈ విజయం తండ్రిదేనని, ఆయన 13వసారి విజయం సాధించారని చాందీ ఊమెన్ వ్యాఖ్యానించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.గోవిందన్ మాట్లాడుతూ, బిజెపి ఓట్లలో ప్రధాన వాటా యుడిఎఫ్‌కు అనుకూలంగా పడ్డాయన్నారు. 'సానుభూతి గురించి మాకు తెలుసు, ఈ విజయానికి గల కారణాలను సిపిఎం పరిశీలిస్తుంది. ఈ సానుభూతి పవనాలు వీస్తున్నపుడు కూడా పుతుప్పల్లిలో ఎల్‌డిఎఫ్ రాజకీయ పునాదులు చెక్కుచెదరలేదు." అని వ్యాఖ్యానించారు.

త్రిపురలో రిగ్గింగ్ !

త్రిపురలో తీవ్ర హింసాకాండ చోటుచేసుకున్న బోక్సానగర్‌లో 66 శాతం (30237) ఓట్ల భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థి తఫాజ్జల్ హోస్సాయిన్ గెలుపొందారు. ఆయనకు మొత్తం 34,146 ఓట్లు రాగా సీపీఐ(ఎం) అభ్యర్థికి 3,909 ఓట్లే వచ్చాయి.

పోలింగ్ కేంద్రాలను ఆక్రయించి రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్న విమర్శలకు ఈ భారీ మెజార్టీ లభించడం బలం చేకూర్చుతోందని విశ్లేషకులు పేర్కొన్నారు. సీపీఐ(ఎం)కు కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో 4 వేలు లోపే ఓట్లు లభించడం అధికార పార్టీ స్థానిక నేతలను సైతం విస్మయానికి గురి చేసింది. ఇదే రాష్ట్రంలోని రెండో స్థానమైన ధనపూర్ స్థానంలోనూ బీజేపీ అభ్యర్థి బిందు దేవనాథ్ 18,871 భారీ ఓట్ల వ్యత్యాసంతో విజయం సాధించారు. ఆయనకు 30017 ఓట్లు లభించగా సమీప ప్రత్యర్థి సీపీఐ(ఎం) నేత కౌశిక్ చంద్రకు 11,146 ఓట్లు లభించాయి. తీవ్రస్థాయిలో ఎన్నికల అక్రమాలకు బిజెపి పాల్పడిన నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను సీపీఐ(ఎం) బహిష్కరించింది. ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. బోక్సానగర్‌లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే శ్యామూల్ హక్ మృతి కారణంగా ఉప ఎన్నిక నిర్వహిం చారు. ధనపూర్ ఎమ్మెల్యేగా ఉన్న ప్రతిమా భౌమిక్‌ను కేంద్ర మంత్రిగా నియమించిన నేపథ్యంలో రాజీనామా చేయగా అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.

జీ - 20 వెనుక ...

(మొదటిపేజీ తరువాయి)

లాల్ ఆవేదన వ్యక్తం చేశాడు.

'ప్రభుత్వం ప్రజలను ద్వేషిస్తున్నది'

ఇక్కడ ఒక్క లాల్ మాత్రమే కాదు.. ఇతనిలాగే వందలాది మంది ఇవే పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. "కాలనీని దాచడానికి పౌర అధికారులు ఫుట్‌పాత్‌పై స్క్రీన్‌ను ఉంచారు. జీ20 నేతల శిఖరాగ్ర సమావేశానికి దేశ రాజధానిని సందర్శించే ప్రతినిధుల దృష్టికి రాకుండా ఈ ప్రాంతాన్ని పరదాల తో కప్పారు. మమ్మల్ని తెరల వెనక దాస్తు న్నారు" అని స్థానికులు తెలిపారు. "విదేశీయులు సమీపంలోని హెూటల్‌లో ఉంటారు. వారు ఈ రహదారి గుండా వెళతారు. ఢిల్లీలో మురికివాడలు ఉన్నాయని ప్రభుత్వం వారికి చూపించదలుచు కోవడం లేదు. ప్రభుత్వం పేదలను ద్వేషిస్తున్నట్టు కనిపిస్తున్నది. దీనితో మనది ధనిక దేశమని ప్రపంచానికి చూపించాలనుకుంటున్నది" అని ఇక్కడి బాధితులు చెప్పారు. వసంత్ కుంజ్‌లోని నెల్సన్ మండేలా మార్గ్‌లో ఉన్న గ్రాండ్ అనే ఫైవ్ స్టార్ హెూటల్ శిఖరాగ్ర సమావేశంలో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వనున్నదని సమాచారం.

జాతీయ రాజధాని ప్రాంతంలోని పలు చోట్ల ఇదే తీరు

జాతీయ రాజధాని ప్రాంతంలో ఇది మాత్రమే కాదు.. జీ20 సమ్మిట్ ప్రతినిధులకు పేద ప్రజల ఇండ్లు కనిపించకుండా చేయడానికి పలు ప్రాంతాల్లో అధికారులు తెరలు ఏర్పాటు చేశారు. నోయిడాలో సెక్టన్-16 మెట్రో స్టేషన్‌కు సమీపంలో, ఢిల్లీ-నోయిడా-డైరెక్ట్ ఫ్లైవేకి ఇరువైపులా ఉన్న పెద్ద టిన్ షీట్‌లు దాదాపు 300 పేద కుటుంబాల నివాసమైన జేజే కాలనీని కనిపించకుండా నిరోధిస్తున్నాయి. అధికారులు నెల క్రితమే షీట్లను అమర్చారని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ కూడా రోడ్డుకు అభిముఖంగా ఉన్న దుకాణాలు వెళ్లే వారికి కనిపించకుండా చేయడంతో వ్యాపారం తగ్గిపోయిం దని వాసులు వాపోతున్నారు.

బైక్ రిపేర్ షాప్‌లో పనిచేసే వ్యక్తి మాట్లాడు తూ.. "నాలుగు వారాల క్రితం ఇనుప షీట్లు వేసిన పుటి నుంచి దుకాణానికి కస్టమర్లు రావడం లేదు. లేకు ంటే మామూలు రోజుల్లో మాత్రం నా దుకాణం ముందు రిపేరుకు వచ్చే వాహనాలు నిండిపోయేవి" అని తెలిపాడు. నోయిడా అథారిటీ అదనపు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రభాష్ కుమార్ మాట్లాడుతూ.. టిన్ షీట్‌లు సుందరీకరణ పథకంలో భాగమని తెలపటం గమనార్హం.

శ్రామిక తరగతులపై జీ20 భారం

అయితే ఈ భారం ముఖ్యంగా నగరంలోని శ్రామిక తరగతి నివాసితులు, మురికివాడల నివాసులపై పడుతుందని సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మోడీ ప్రభుత్వం ప్రపంచ నాయకులకు రెడ్ కార్పెట్ వేయాలనుకుంటున్నది. కానీ పేద ప్రజలు దాని భారాన్ని భరించవలసి ఉంటుంది" అని సెంటర్ ఫర్ హెూలిస్టిక్ డెవలప్‌మెంట్ సంస్థ అధినేత, కార్మికుల హక్కుల కార్యకర్త సునీల్ కుమార్ అలెడియా అన్నారు. జీ20 సదస్సు కోసం గత కొన్ని నెలలుగా మురికి వాడల్లో కూల్చివేతలు, పెద్ద ఎత్తున తొలగింపులు జరిగిన ఉదంతాలూ ఉన్నాయన్నారు. దాదాపు 50 వేల మంది ప్రజలు వీటి ద్వారా ప్రభావితమయ్యారని చెప్పారు. "మొదట, వారి గృహాలు, ఆశ్రయాలను కూల్చివేశారు. ఇప్పుడు రోజువారీ కూలీ కార్మికులు, విక్రేత లు, వ్యాపారులు బాధలను ఎదుర్కొంటున్నారు" అని అలీడా చెప్పారు.

సామాజిక కార్యకర్తల ఆందోళన

ఢిల్లీలోని ప్రముఖ పౌర సమాజ కార్యకర్త హర్ష్ మందర్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ వంటి మెగా ఈవెంట్‌ల సమయం లో నగరంలోని పేదలు ఇలాంటి సవాళ్లను ఎదుర్కొ న్నారు. కానీ ఈసారి కూల్చివేతలు విస్తృతం గా జరిగాయి. ఇక్కడ పేదరికం లేదని ప్రపంచానికి తెలియ జేసేందుకు ప్రభుత్వం పేదలను బహిష్కరించాలని లేదా వారిని దాచాలని కోరుకుంటున్నట్టు ఈ విషయాలు చెబుతున్నాయి" అని అన్నారు. జీ20 దేశాల అధినేతలు, ప్రతినిధులు, మీడియాతో పాటు యావత్ ప్రపంచం ముందు భారత్ ఒక ధనిక దేశంగా చూపించుకోవాలనే తాపత్రయం మోడీ సర్కారుకు కనబడుతున్నదని సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనకు వచ్చిన సమయంలోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యాయని అన్నారు. పేద ప్రజల జీవన స్థితిగతులు మారనపుడు 'తెర వెనుక' ఆలోచనలే మెదులు తాయనీ, ఇందుకు జాతీయ రాజధాని ప్రాంతంలోని మురికి వాడల్లో నివాసం ఉండే పేద ప్రజలపై ప్రభుత్వం, అధికారుల తీరే నిదర్శనమని వారు తెలిపారు.

ఇప్పటికే పలు ఆంక్షలు

జీ20 నేతల శిఖరాగ్ర సమావేశానికి రాజధాని సిద్ధమవుతున్న నేపథ్యంలో ఢిల్లీలో పలు కఠినమైన ఆంక్షలు ప్రకటించారు.అన్ని పాఠశాలలు,కార్యాలయాలు, కళాశాలలను సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు మూసివేయాలని అక్కడి అధికారులు ఆదేశించారు. సెంట్రల్ న్యూ ఢిల్లీ జిల్లాలో, క్లౌడ్ కిచెన్ లు, అన్ని వాణిజ్య డెలివరీ సేవలు కూడా ఆ రోజుల్లో బంద్ కానున్నాయి.

ప్రొటోకాల్ నిబంధనలతో కట్టడి చేయలేరు

(మొదటిపేజీ తరువాయి)

తమిళిసై సమాధానాలిచ్చారు. సీఎం కేసీఆర్ అనుభవం కలిగిన బలమైన రాజకీయ నాయకుడని కొనియాడారు. నాలుగేండ్లలో ఆయన్ను గమనించి చాలా విషయాలను నేర్చుకున్నానని తెలిపారు. అదే విధంగా తమిళనాడులో పుట్టి, అక్కడి ప్రజల్లో పెరిగి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉంటుండంతో నాలుగేండ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం అవగాహన పెరిగిందని చెప్పారు. ప్రగతిభవన్‌కు, రాజ్‌భవన్‌కు మధ్య గ్యాప్ గతంలో లేదనీ, ఇప్పుడూ లేదని తెలిపారు. తన పని తాను చేసుకుంటూ పోతున్నాననీ, విమర్శలను పట్టించుకోనని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థగా పని చేసే క్రమంలో గ్యాప్ ఉన్నట్టు జరిగే ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల పట్ల తనకు శ్రద్ధ ఉందని చెప్పటమంటే రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉందని చెప్పడమే అని తెలిపారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే బిల్లు విషయంలో కార్పొరేషన్ ఆస్తులు, అందులో పని చేసే వారి పదోన్నతులు తదితర అంశాలపై కూలంకుషంగా అధ్యయనం చేసేందుకే సమయం పట్టిందని వివరించారు. దీంతో బిల్లు ఆపుతున్నట్టుగా ప్రచారం జరిగి ఆర్టీసీ ఉద్యోగులు ఛలో రాజ్‌భవన్ చేపడితే పుదుచ్చేరి నుంచి వారితో మాట్లాడానని గుర్తుచేశారు. వారు లేవనెత్తిన సందేహాలను తీర్చాలని న్యాయనిపుణులను కోరామనీ, ఆ బిల్లు న్యాయశాఖ నుంచి రాజ్‌భవన్‌కు గురువారం వచ్చినట్టు తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో గవర్నర్ వ్యవస్థకు ఉన్నది ఘర్షణ కాదనీ, విబేధమని తెలిపారు. రాజ్యంగబద్ధ సంస్థగా బిల్లును పరిశీలిస్తామని తెలిపారు. దాన్ని లోతుగా పరిశీలించకుండా సంతకం పెట్టడం కుదరదని అన్నారు. అలా పరిశీలించడం ద్వారా బిల్లులో సవరణలు చేసు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం దొరుకు తుందని వివరించారు. అదే విధంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన దాసోజు శ్రవణ్, సత్యనారాయణకు సంబంధించి ఆమోదం తెలపాలంటే ముందు దానికి సంబంధించి కొన్ని ప్రమాణాలుంటాయని గుర్తుచేశారు. క్రీడలు, సాంస్కృతిక రంగం, సేవా రంగం తదితర రంగాలకు చెందిన వ్యక్తుల కోసం ఆ కోటా ఉద్దేశించబడిందని చెప్పారు. అంతే గానీ, గవర్నర్ కోటా రాజకీయ నామినేషన్ పదవుల కోసం కాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రజల కోసం అమలు చేస్తున్నదని తెలిపారు. అయితే కొన్ని పథకాలు ప్రజలకు చేరువ కాలేదని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలు వారి వద్దకు చేర్చాలని సూచించారు. బలమైన ఆకాంక్షలతో ఏర్పడ్డ కొత్త రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. హాస్టళ్ళ, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లను మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం వచ్చినా...రాకపోయినా తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు.

జమిలి ఎన్నికలు బెస్ట్

జమిలి ఎన్నికలు దేశానికి మేలు చేస్తాయని తమిళిసై తెలిపారు. తద్వారా ఖర్చు, అనవసరమైన శ్రమ తప్పుతుందని తెలిపారు. జమిలిపై మాజీ రాష్ట్రపతి గానీ, ప్రస్తుత రాష్ట్రపతి గానీ గవర్నర్‌లతో చర్చించలేదని తెలిపారు.

ప్రతిదీ రాజకీయం కాదు

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీల ఏర్పాటు మంచి కార్యక్రమమని గవర్నర్ తెలిపారు. అయితే కొన్ని కాలేజీలకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంపించలేదని తనకు కేంద్రం చెప్పినట్టు వెల్లడించారు. ప్రతిదీ రాజకీయం కాదన్న గవర్నర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలని ఆకాంక్షించారు. ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లాలి కదా...అంటూ కామెంట్ చేశారు. తనకు రిటైర్, రిటైర్ మెంట్, రెస్ట్ అనే పదాలంటే అసహ్యమనీ, తాను ఏ హెూదాలో ఉన్నా సంతోషంగా ఉంటానని తెలిపారు.

50 ఏండ్ల నుంచి డీఎంకే వివక్ష బాటే..

సనాతన ధర్మం మనిషి మంచి జీవన విధానాన్ని బోధిస్తున్నది. అందులో అనేక మంచి విషయాలున్నా యి. అందులో వివక్ష లేదు. సనాతన ధర్మాన్ని విమ ర్శిస్తున్న డీఎంకేలోనే వివక్ష ఉన్నది. గత 50 ఏండ్ల నుంచి వారు అదే పని చేస్తున్నారు. వినాయక చవితి తదితర హిందూ పండుగలకు తమిళనాడు సీఎం శుభాకాంక్షలు చెప్పరా? అని గవర్నర్ ప్రశ్నించారు.

ఆస్పత్రి అలా ఉండొద్దు

గవర్నర్‌గా తాను ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని సందర్శించాననీ, చారిత్రాత్మకమైన ఒక ఆస్పత్రి ఆ విధంగా ఉండడం సరికాదని తెలిపారు. అవసరమై న మౌలిక సదుపాయాలు, పరికరాలను సమకూ ర్చాలని కోరారు. అంతకు ముందు జరిగిన వేడుకల్లో ఆమె నాలుగేండ్లలో చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. వాటికి సంబంధించిన చెందిన ఇ-బుక్, కాఫీ టేబుల్ బుక్‌లను ఆవిష్కరించారు. జాతీ య విద్యా విధానంపై నిర్వహించిన పోటీల విజేతల కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సలహాదారులు శర్మ, వ్యక్తిగత కార్యదర్శి సురేంద్రమోహన్, పుదుచ్చేరి సీఎస్ రాజీవ్ వర్మ, పలు పత్రికల సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నవంబర్ 20 నుంచి డీఎస్సీ రాతపరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

43 పోస్టులు భర్తీ అవుతున్నాయి. వందలోపు పోస్టులు తొమ్మిది జిల్లాల్లో ఉన్నాయి. 11 జిల్లా కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, సంగారెడ్డిలో పరీక్షలను నిర్వహిస్తారు.

అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 44 ఏండ్లు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అయిదేండ్లు సడలింపు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ అది వర్తిస్తుంది. వికలాంగులకు మాత్రం పదేండ్లు సడలింపు ఉంటుంది. అయితే మొదటిసారి బైలింగ్వల్ (రెండు భాషల్లో) ప్రశ్నాపత్రం అందుబాటులోకి తెస్తున్నారు. ఉదాహరణకు తెలుగు/ఇంగ్లీష్, హిందీ/ఇంగ్లీష్ ప్రశ్నాపత్రాలుంటాయి. అయితే 160 ప్రశ్నలకు 2.30 గంటలపాటు రాతపరీక్షలుంటాయి. వాటిని 80 మార్కులుగా పరిగణిస్తారు. టెట్‌లో వచ్చిన మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. ఆ రెండింటినీ కలిపి డీఎస్సీ మెరిట్ జాబితాను రూపొందిస్తారు. ఈనెల 15 నుంచి www.schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. అయితే ఏయే పోస్టులకు ఎవరు అర్హులనే విధివిధానాలను విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ విడుదల చేశారు. ఎస్జీటీ పోస్టులకు డీఎడ్ అభ్యర్థులే అర్హులని ప్రకటించారు.

అంగన్‌వాడీ యూనియన్లతో చర్చించండి..

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జిల్లాల వారీగా అంగన్‌వాడీ యూనియన్లతో చర్చించి డిమాండ్లను తెలుసుకోవాలని మహిళా అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులకు సూచించారు. శుక్రవారం సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హోళికేరితో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్ వాడీ యూనియన్లు సమ్మె బాటలోకి వెళ్తాయనే సంకేతాలతో మంత్రి స్పందించారు.

రాష్ట్రపతి విందుకు ఖర్గేకు అందని ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం తెలిపింది. ఈ విందుకు ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆహ్వానించి, రాజ్యసభ ప్రతిపక్షనేతను మాత్రం ఆహ్వానించలేదు. మాజీ ప్రధాన మంత్రులు దేవె గౌడ, మన్మోహన్ సింగ్‌లను ఈ విందుకు ఆహ్వానించారు. ఈ విందులో పాల్గొంటామని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తెలిపారు. ఆహ్వానితులంతా శనివారం సాయంత్రం 5.45 గంటలకు పార్లమెంటు హౌస్ వద్ద అందుబాటులో ఉండాలని అధికారులు కోరారు. అక్కడి నుంచి భారత మండపం వద్దకు తీసుకెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీవీఐపీల రాకపోకలు, ట్రాఫిక్ ఆంక్షల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. జీ20 సదస్సు జరిగే భారత మండపం వద్దకు ఆహ్వానితుల వాహనాల శ్రేణులు వెళ్లడానికి అనుమతి లేదు. క్యాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, ముఖ్యమంత్రులు, కార్యదర్శులు, ఇతర ప్రత్యేక అతిథులను తమ నివాసాల నుంచి పార్లమెంటు హౌస్‌కు తీసుకురావడం కోసం ఢిల్లీ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ కాంప్లెక్స్‌లో భారత మండపాన్ని తీర్చిదిద్దారు. దీనిలోని మల్టీ ఫంక్షన్ హాలులో ఈ విందు ఏర్పాటైంది. అన్ని దేశాల నేతలకు ఈ వేదిక వద్ద ప్రధాని మోడీ స్వయంగా స్వాగతం పలుకుతారు. వీరందరికీ మోడీ కూడా శనివారం వర్కింగ్ లంచ్ ఇస్తారు. మోడీ ఇక్కడికి శనివారం ఉదయం 9 గంటలకు చేరుకుంటారు. దేశాధ్యక్షులు, ప్రధాన మంత్రులు, విదేశాంగ మంత్రుల నేతృత్వంలో దాదాపు 40 బృందాలు రాబోతున్నాయి. సెక్రటరీ జనరల్ లేదా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నేతృత్వంలోని వివిధ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా హాజరవుతారు. ఒక్కొక్క ప్రతినిధి బృందంలో 150 మంది నుంచి 200 మంది వరకు ప్రతినిధులు ఉంటారు. వీరితోపాటు భద్రతా సిబ్బంది, మీడియా ప్రతినిధులు, క్యాటరింగ్, ఇతర పనుల్లో పాల్గొనేవారు కూడా ఉంటారు. భారత మండపం వద్ద శనివారం మొత్తం మీద సుమారు 10,000 మంది పాల్గొంటారని జీ20 ఆపరేషన్స్ విభాగం ప్రత్యేక కార్యదర్శి ముక్తేష్ పర్దేశి చెప్పారు.

ప్రపంచ జీడీపీలో 85 శాతం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నది. అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారతదేశం, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, దక్షిణ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్(యూకే), యునైటెడ్ స్టేట్స్(యూఎస్) లు ఇందులోని సభ్య దేశాలు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఈ దేశాలు ప్రపంచ స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ)లో 85 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అలాగే, ప్రపంచ వాణిజ్యంలో 75 శాతానికి పైగా షేర్‌తో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల వాటాను జీ20 సభ్య దేశాలు కలిగి ఉన్నాయి. సభ్య దేశాలతో పాటు ప్రతి ఏడాదీ జీ20 సమావేశాలు, సమ్మిట్‌లో పాల్గొనేందుకు అతిథి దేశాలను ఆహ్వానిస్తారు. ఈ సంవత్సరం, భారతదేశం తన జీ20 అధ్యక్ష పదవిలో బంగ్లాదేశ్, ఈజిప్ట్, మారిషస్, నెదర్లాండ్స్, నైజీరియా, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యూఏఈలను అతిథి దేశాలుగా ఆహ్వానించింది.

ప్రపంచ జనాభాలో 60 శాతానికి పైగా

జీ20 సభ్య దేశాలలో దాదాపు 490 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. సగటు ఆయుర్దాయం 78 సంవత్సరాలుగా ఉన్నది. ప్రపంచ సగటు వయస్సు 30గా ఉంటే.. జీ20 సభ్య దేశాల్లో ఇది 39గా ఉండటం గమనార్హం. వరల్డ్ పాపులేషన్ రివ్యూ గణాంకాల ప్రకారం.. భారత్ (17.85 శాతం), చైనా (17.81 శాతం) కలిసి ప్రపంచ జనాభాలో 35 శాతానికి జనాభా వాటాను కలిగి ఉన్నాయి. సభ్యదేశమైన యూఎస్ ప్రపంచ జనాభాలో 4.25 శాతం, ఇండోనేషియా 3.47 శాతం కలిగి ఉన్నాయి. జీ20 దేశాలలో అత్యల్ప జనాభాను ఆస్ట్రేలియా (0.33 శాతం) కలిగి ఉన్నది.

ప్రపంచ జీడీపీలో 85 శాతం

అంతర్జాతీయ ఆర్థిక సహకారాన్ని తన ఎజెండాలో ముందంజలో ఉంచే జీ20 ఫోరమ్ ప్రపంచ జీడీపీలో 85 శాతం వాటాను కలిగి ఉన్నది. ఏఎన్ఐ ప్రకారం.. 2023 నుంచి 2026 సంవత్సరాలకు చైనా 4.4 శాతం, టర్కీ 3 శాతం వద్ద ఆర్థిక వృద్ధి రేటును కలిగి ఉన్నాయి. భారత్‌లో ఇది 6.1 శాతంగా ఉన్నది.

ప్రపంచ వాణిజ్యంలో 70 శాతం కంటే ఎక్కువ

జీ20 దేశాలు ప్రపంచ వాణిజ్యంలో 70 శాతం కంటే ఎక్కువ వాటాతో ఏకఛత్రాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఏఎన్ఐ నివేదిక ప్రకారం.. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీ20 దేశాలలో భారత ద్వైపాక్షిక వాణిజ్యంలో యూఎస్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్నది. రూ.10.70 లక్షల కోట్లు (129 బిలియన్ డాలర్లు) వాణిజ్యం, రూ. 2.29 లక్షల కోట్లు (27.7 బిలియన్ డాలర్ల) వాణిజ్య మిగులుతో ఉన్నది. భారత రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి చైనా (రూ. 9.44 లక్షల కోట్లు అంటే మొత్తం 113.8 బిలియన్ డాలర్ల వ్యాపార వాణిజ్యం) ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో సౌదీ అరేబియా (రూ. 4.14 లక్షల కోట్లు అంటే 49.9 బిలియన్ డాలర్లు), రష్యా(రూ.4.10 లక్షల కోట్లు అంటే 49.4 బిలియన్ డాలర్లు)లు ఉన్నాయి.

తపాలా ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తపాల ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు వెంకటేశ్వర్లు, రైల్వే ఉద్యోగుల సంఘం నాయకుడు యాదవరెడ్డి బోయినపల్లిని కలిసి పలు అంశాలపై చర్చించారు. నవంబర్ 19 నుంచి మూడు రోజుల పాటు హనుమకొండలో నిర్వహించనున్న జాతీయ స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగుల మహాసభకు హాజరు కావాలని సంఘం నేతలు ఈ సందర్భంగా వినోద్ కుమార్‌ను ఆహ్వానించారు. గ్రామీణ తపాల ఉద్యోగులది ప్రజలతో గొప్ప అనుబంధమని వినోద్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. వీరు కేంద్ర ప్రభుత్వ నిరాదరణకు గురవుతున్నారని తెలిపారు. వారి జీవనం దుర్భరంగా తయారయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతును మోసం చేయడంలో మోడీ, కేసీఆర్ పోటీ

బీమా పేరుతో కార్పొరేట్లకు రూ.57 వేల కోట్లు

- వ్యవసాయ రంగాన్ని రక్షించేందుకు ఢిల్లీ తరహా ఉద్యమం : ఎస్‌కేఎం సదస్సులో రైతు సంఘాల నేతలు



నవతెలంగాణ-కొత్తగూడెం

"రైతాంగాన్ని మోసం చేయడంలో ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ పోటీ పడుతున్నారు.. ఇలాంటి రైతు వ్యతిరేకులను గద్దె దించితేనే రైతాంగానికి న్యాయం జరుగుతుంది.. వ్యవసాయరంగం పరిరక్షించబడుతుంది.." అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, మరో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయరంగం బతకాలంటే బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించేందుకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో అదానీ, అంబానీలాంటి కుబేరులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలకు పూనుకుందన్నారు. సబ్సిడీల్లో భారీగా కోతలు విధిస్తూ పోతూ.. భవిష్యత్తులో పూర్తిగా ఎత్తేసి రైతులను నట్టేట ముంచి కార్పొరేట్ శక్తులకు ఊతం ఇచ్చే చర్యలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసానికి పాల్పడుతుండగా అదేబాటలో మోడీ ఎకరాకు ఆరువేల రూపాయలంటూ రైతులను మభ్యపెట్టి మరోసారి గద్దెనెక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకాలు కేవలం భూస్వాముల ఖజానా నింపేందుకే ఉపయోగపడుతున్నాయని, సన్న, చిన్నకారు రైతులకు, కౌలు రైతులకు మేలు చేయడం లేదని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన సఫర్ బీమా యోజన పథకం బీమా సంస్థలకు దోచిపెట్టేందుకేనని, ఆ పేరుతో రూ.57వేల కోట్లు సంస్థలకు అప్పనంగా దోచిపెట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు సంబవించినప్పుడు రైతులను ఆదుకునేందుకు ఎటువంటి బీమా సౌకర్యం లేదన్నారు. రైతు రుణాల మాఫీకి సంబంధించి కూడా మోసం చేస్తున్నారని విమర్శించారు.

ఏఐపీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగిన రైతు ఉద్యమం చారిత్రాత్మకమని, ఈ ఉద్యమంతో నూతన సాగు చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన మోడీ దొడ్డిదారిన అమలు చేసే కుట్రలకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ఉద్యమ తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా రైతులు, జర్నలిస్టుల హత్యకు కారకులయ్యారని, ఆయన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. నవంబర్ 23 నుంచి మూడ్రోజులపాటు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని చెప్పారు.

రైతు సంఘాల జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, చంద్ర నరేంద్రకుమార్, కల్లూరి కిషోర్, కందగట్ల సురేందర్, బానోతు ఊక్లానాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు అన్నవరపు కనకయ్య, ఎస్ కె.సాబీర్ పాషా, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, ఎల్.విశ్వనాథం, యలమంచి వంశీ కృష్ణ, సలిగంటి శ్రీనివాస్, ముద్దా బిక్షం, బుర్రా వెంకన్న, వి.కోటేశ్వరావు, బట్టు ప్రసాద్, రేసు ఎల్లయ్య, ఏజే.రమేష్, వీసంశెట్టి పూర్ణచందర రావు, ఉప్పరబోయిన రమ్మూర్తి, కె.రత్నకుమారి, పద్మజ, రేపాకుల శ్రీనివాస్, అమర్లపూడి రాము, కొక్కెరపాటి పుల్లయ్య, కున్సోతు ధర్మ, వూకంటి రవికుమార్, దొడ్డ లక్ష్మయ్య పాల్గొన్నారు.



విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుదాం

- చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి రమణ
- సత్తెనపల్లి రామకృష్ణ 23వ వర్ధంతి

నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ రంగం ప్రయివేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుదామని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవి.రమణ పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యమంలో అమరుడైన సత్తెనపల్లి రామకృష్ణ 23వ వర్ధంతి సభ శుక్రవారం హైదరాబాద్ జమ్మిస్తాన్‌పూర్ రిసాలగడ్డలోని వృత్తిదారుల భవన్‌లో జరిగింది. సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2000లో విద్యుత్ సంస్కరణలకు, ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా జరిగిన చలో అసెంబ్లీ సందర్భంగా ఆనాటి ప్రభుత్వం బషీర్‌బాగ్ వద్ద ఆందోళనకారులపై పాశవికంగా వ్యవహరించిందని, విచక్షణారహితంగా జరిపిన లాఠీచార్జి, పోలీస్ కాల్పుల్లో రామకృష్ణతోపాటు మరో ఇద్దరు తుది శ్వాస విడిచారన్నారు. ఎంతో మంది తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. ఆ అమరుల త్యాగంతో రైతులకు, వృత్తిదారులకు ఉచిత విద్యుత్తు పథకాలు అందుతున్నాయని తెలిపారు. అయితే కేంద్రం తెచ్చే విద్యుత్ రంగం ప్రయివేటీకరణ బిల్లు మూలంగా సబ్సిడీలను కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకునేదాకా వృత్తిదారులంతా సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ.. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రాబోయే కాలంలో వృత్తిదారుల హక్కుల కోసం పోరాడాలని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృత్తిదారుల ఆర్థిక పథకానికి సుమారు 5 లక్షల మంది దరఖాస్తు చేశారని తెలిపారు. వివిధ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు వారి అనుచరులైన బీఆర్ఎస్ కార్యకర్తలకే లక్ష రూపాయల పథకం అందిస్తున్నారని ఆరోపించారు. రజక వృత్తిదారులకు రక్షణ చట్టం చేయాలని, 50 ఏండ్లు పైబడిన వృత్తిదారులందరికీ పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి యం.బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సి.మల్లేష్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర, హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి మిరియాల గోపాల్, సోషల్ మీడియా రాష్ట్ర కో-కన్వీనర్ రాపర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

నిమ్స్ అరుదైన రికార్డు

- అత్యధిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్
- 8 నెలల్లో 100 కిడ్నీ మార్పిడిల ఆపరేషన్‌లు
- మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్)లో ప్రశంసలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

చరిత్రలో ఎన్నో విజయాల్ని సొంతం చేసుకున్న నిమ్స్ హాస్పిటల్ మరో మైలురాయికి చేరింది. అరుదైన రికార్డుతో వైద్య రంగంలోనే సంచలనం సృష్టించింది. 8 నెలల వ్యవధిలోనే 100 కిడ్నీ మార్పిడీలు చేసి ఔరా అనిపించారు యూరాలజీ వైద్యులు. ఈ కిడ్నీ మార్పిడీలలో 61 లైవ్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్, 39 దాతల ద్వారా సేకరించినవి ఉన్నాయి. గ్రహీతల్లో 11, 12 ఏండ్ల వయస్సు వారు కూడా ఉన్నారు. నెల రోజుల్లోనే రోబోటిక్స్ సాయంతో యూరాలజీ, సర్జికల్ అంకాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాల్లో అత్యంత సంక్లిష్టమైన 30 ఆపరేషన్లను కూడా పూర్తి చేశారు. యూరాలజీ విభాగాధిపతి రాహుల్ దేవరాజ్ సారథ్యంలో ఈ కిడ్నీ మార్పిడీలు చేస్తున్నారు. యూరాలజీ విభాగం వైద్యులు కిడ్నీ మార్పిడిలతోపాటు అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు, సాధారణ చికిత్సలు కూడా చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిమ్స్ ఆస్పత్రి అవయవ మార్పిడిలతో ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతోంది. జీవన్‌దాన్ ద్వారా పేదలకు అతి తక్కువ సమయంలోనే అవయవాలు అందేలా వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. రోగులకు ఎలాంటి వైద్య ఖర్చుల్లేకుండా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సేవలు అందిస్తున్నారు. ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప సారథ్యంలో అవయవ మార్పిడి చికిత్సలు వేగంగా పూర్తవుతున్నాయి. అవయవ మార్పిడిలు విజయవంతంగా పూర్తి చేసి రికార్డు బ్రేక్ చేసిన యూరాలజీ వైద్య బృందంపై వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్)లో ప్రశంసల జల్లు కురిపించారు. శుక్రవారం 100వ కిడ్నీ మార్పిడి విజయవంతం చేసిన వైద్య బృందంలో.. యూరాలజీ విభాగాధిపతి రాహుల్ దేవరాజ్, ప్రొఫెసర్ రామ్ రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ రామచంద్రయ్య, డాక్టర్ చరణ్‌కుమార్, డాక్టర్ ధీరజ్, డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ్, డాక్టర్ విష్ణు, డాక్టర్ జానకి, డాక్టర్ హర్ష, డాక్టర్ పూవర్సన్, డాక్టర్ సూరజ్ కుమార్, డాక్టర్ షారుక్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ అభిషేక్, డాక్టర్ అనుపమ, డాక్టర్ రాకేష్, డాక్టర్ మధుసూదన్ ఉన్నారు. ఇక అనస్థీషియా విభాగం నుంచి విభాగాధిపతి నిర్మల, ప్రొఫెసర్ ఇందిరా, ప్రొఫెసర్ అన్నె కిరణ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శిబాని, నెఫ్రాలజీ విభాగం నుంచి ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ శ్రీ భూషణ్ రాజు, ప్రొఫెసర్ స్వర్ణలత ఉన్నారు.

నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ ఇవ్వాలి

పెన్షన్ రూ.10,000కు పెంచాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని, పెన్షన్ రూ.10,000కు పెంచాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి చైర్మెన్‌ను వెంటనే నియమించాలన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. పెరుగుదలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ రూ.4016 నుంచి రూ.10,000కు పెంచాలని కోరారు. ఆసరా పెన్షన్‌లకు ఆదాయపరిమితి విధించే జీవో నెంబర్ 17 రద్దు చేసి 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల మల్లేష్ మాట్లాడుతూ.. వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రం కలిగిన వికలాంగులకు ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని కోరారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేయాలన్నారు. బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దయానంద్ రావు మాట్లాడుతూ.. మానసిక వికలాంగుల కోసం జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక హోం ఏర్పాటు చేయాలని, 33 జిల్లాల్లో వికలాంగుల కోసం హాస్టల్స్ హోమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, హీమోఫిలియో హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ వికలాంగుల విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఆకుల గోపాల్, రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.రాజు, కషప్ప, యశోద, బస్వరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దశరథ్, బి.గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు టి.గోపాల్, రంగారెడ్డి, భుజంగ రెడ్డి పాల్గొన్నారు.

దేశంలోనే ఇసుక పాలసీ బెస్ట్

- పారదర్శకంగా ఈ-వేలం
- సరసమైన ధరలకే ప్రజలకు అందించాలి
- ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలి : గనుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్రంలో అమలవుతున్న ఇసుక విధానంలో దేశంలోనే బెస్ట్ అని, ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అమల్లో ఉన్న మైనింగ్, క్వారీ లీజులు, రెవెన్యూ వసూలు అంశాలతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇసుకను సరసమైన ధరలకే అందించాలని ఆదేశించారు. గనులు, భూగర్భ వనరుల శాఖపై శుక్రవారం ఉన్నతాధికారులతో సచివాలయంలో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, గనుల శాఖ డైరెక్టర్ కాత్యాయని, టీఎస్ఎండీసీ ఎండీ మల్సూర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇటీవల నూతనంగా తీసుకువచ్చిన ఖనిజ బ్లాక్‌ల వేలంలో భాగంగా అవసరమైన పర్యావరణ అనుమతుల గురించి కూడా అధికారులతో మంత్రి చర్చించారు. రాష్ట్రంలో 2014 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు శాఖ సాధించిన విజయాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గనుల శాఖ దేశంలోనే అద్వితీయ ప్రగతి సాధించడం అభినందనీయం అని అభిప్రాయపడ్డారు. ఈ శాఖలో ఖాళీగా ఉన్న 127 అధికారులు, సిబ్బంది పోస్టుల భర్తీ ప్రతిపాదనలను సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సాంకేతికతను అనుసంధానం చేసి గనులు, భూగర్భ వనరుల శాఖను బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. గనుల నిర్వహణలో పారదర్శకత కోసం ఇసుకను ఆన్‌లైన్ విధానం ద్వారా అమ్మేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ఉండటం కూడా మంచి పరిణామమని వ్యాఖ్యానించారు. టీఎస్ఎండీసీ సంస్థ దేశంలో పలు అవార్డులను తెచ్చుకోవడం హర్షనీయమని అని అన్నారు. గత ఏడేండ్ల కాలంలో గనుల శాఖ ద్వారా రూ.5,444 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే రాష్ట్రంలో 101 రీచ్‌ల ద్వారా ఇసుకను సరఫరా చేస్తున్నట్టు వివరించారు. 400 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నిఘా పెట్టి, అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జోక్యంగా చేసుకుంటూ ఆన్‌లైన్ విధానాన్ని మరింత పటిష్టం చేయాలని చెప్పారు. అలాగే సీసీ కెమెరాలను పకడ్బందిగా ఉపయోగించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని వివరించారు. పట్టా భూముల్లో ఉన్న ఇసుక తదితరాలకు అనుమతులు వేగవంతం చేసేందుకు అన్ని జిల్లా కలెక్టర్లకు లేఖలు రాయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

అంధత్వ నివారణలో వైద్యసిబ్బంది చురుగ్గా పాల్గొనాలి

డాక్టర్ వి.రాజలింగం

ముగిసిన నేత్రదాన పక్షోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంధత్వ నివారణ కోసం 15 రోజులుగా నిర్వహిస్తున్న 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం శుక్రవారంతో ముగిసింది. ఈ కాలంలో సరోజినీ దేవి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రజలను భాగస్వాములు చేస్తూ వారికి అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు 1985 నుంచి ప్రతి ఏడాది పక్షోత్సవాలను జరుపుతున్న సంగతి తెలిసిందే. నల్లగుడ్డు మార్పిడితో అనేక మందికి చూపు తేగలిగిన అవకాశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం దీని ఉద్దేశం. ప్రపంచవ్యాప్తంగా 37 మిలియన్ల మంది అంధులుండగా, భారతదేశంలో 13 మిలియన్ల మంది ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో ఏడాదికి ఒక లక్ష మందికి కార్నియా మార్పిడి అవసరముందని అంచనా ఉండగా ఏడాదికి 25 వేల నుంచి 30 వేల వరకు మాత్రమే దాతల నుంచి లభిస్తున్నాయి. ప్రజల్లో నెలకొన్న మూఢ నమ్మకాలే నేత్రదాన కార్యక్రమానికి ప్రధాన ఆటంకంగా మారింది.

అపోహలు తొలగించుకోవాలి

ప్రజలు అనవసరమైన అపోహలు తొలగించుకుని నేత్రదానానికి ముందుకు రావాలని హైదరాబాద్ లోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం సూచించారు. ఆస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బంది మరింత చురుగ్గా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేసే వారు మిగిలిన దానాలు కూడా చేయవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేత్రదానంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కార్నియా విభాగాధిపతి డాక్టర్ కేశవరావు, ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మోదినీ, ఆర్ఎంఓ నజాఫీ సుల్తానా, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ దీపక్ రెడ్డి, కార్నియా విభాగం వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మాలతీ క్రిస్టీనా తదితరులు పాల్గొన్నారు.

జనగామలో అడుగు పెట్టొద్దు..

- ప్రకటన వచ్చేంత వరకూ అటు వైపు చూడొద్దు...
- ఎమ్మెల్సీ పల్లాకు మంత్రి కేటీఆర్ వార్నింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జనగామ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అడుగు పెట్టొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్... ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. టిక్కెట్‌పై ప్రకటన వెలువడేంతవరకూ అటు వైపు కూడా చూడొద్దంటూ ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ తొలి జాబితాలో జనగామ పేరు లేని సంగతి విదితమే. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా కొత్త వారికి టిక్కెట్ ఇస్తారనే ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈసారి కూడా తనకే టిక్కెట్ ఇవ్వాలంటూ ముత్తిరెడ్డి... రకరకాల రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఆ సీటుపై కన్నేసిన పల్లా రాజేశ్వరరెడ్డి... ఇప్పటికే అక్కడ రకరకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తాజాగా శుక్రవారం జనగామ నియోజకవర్గంలోని రెండు మండలాలకు చెందిన నేతలతో పల్లా వరస భేటీలు, చర్చలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ ఆయనపై సీరియస్ అయినట్టు సమాచారం. జనగామపై సీఎం కేసీఆర్ ప్రకటన వెలువరించేంత వరకూ అటు వైపే వెళ్లొద్దంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. కాగా కేటీఆర్ అనుచరుడు, సన్నిహితుడు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి కూడా అక్కడి నుంచి బరిలోకి దిగుతారనే ప్రచారం జరుగుతోంది. ఆయనకు అన్ని రకాలుగా కేటీఆర్ అండదండలున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

మైనంపల్లి స్థానంలో మర్రి...?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీ మారే విషయమై బలమైన సంకేతాలున్న నేపథ్యంలో ఆయన స్థానంలో మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డికి టిక్కెట్టు కేటాయించాలని బీఆర్ఎస్ అధిష్టానం యోచిస్తోంది. అయితే స్థానిక నేతలు మాత్రం ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేస్తున్నారు. మైనంపల్లిని ఢీ కొట్టేందుకు మర్రి శక్తి సామర్థ్యాలు సరిపోవని వారు భావిస్తున్నారు. 'వీలైతే మైనంపల్లిని బుజ్జగించండి.. లేదంటే సమర్థులైన అభ్యర్థులను చూసి పోటీలో నిలబెట్టండి, అంతేతప్ప మర్రికి మాత్రం టిక్కెట్ ఇవ్వొద్దు...' అని బీఆర్ఎస్ లోకల్ లీడర్లు తేల్చి చెప్పినట్టు సమాచారం.

జీవో 142ను సవరించాలి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వైద్య ఆరోగ్యశాఖలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మానవ వనరుల హేతుబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 142 ను సవరించాలని వైద్య ఆరోగ్యశాఖలోని ట్రేడ్ యూనియన్స్ (టీఆర్ఎస్‌కేవీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి, జనాభా ప్రాతిపదికన ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో సరిపడా సిబ్బందిని నియమించాలనీ, ఇప్పటికే పనిచేస్తున్న సిబ్బందిని ఎక్కువగా ఉన్నారనే పేరుతో క్రమ పద్ధతి లేకుండ ఇతర ప్రాంతాలకు పంపించడం అన్యాయమన్నారు, ఈ మేరకు శుక్రవారం ప్రజా ఆరోగ్య సంచాలకులుకు కలిసి వినతి పత్రం సమర్పించినట్టు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె. యాద నాయక్, ఎండి ఫసియుద్దీన్, కె.బలరాం, టీఆర్ఎస్‌కేవీ నాయకులు సాయిరెడ్డి, రాజశేఖర్, ఐఎన్‌టియుసి నాయకులు బి వెంకటేశ్వర్ రెడ్డి, శ్యామ్ సుందర్, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భావోద్వేగాలతో

బీజేపీ రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడూ ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని, ఉపాధి అవకాశాలు కల్పించి ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడారు. ప్రజా సమస్యలు పక్కదారి పట్టించేందుకే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సున్నిత అంశాల ఆధారంగా భావోద్వేగాలు రెచ్చగొడుతోందన్నారు. దేశంలో రోజు రోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులపై విపరీతమైన భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఖమ్మం జిల్లా ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఖమ్మంనగరం, ముదిగొండ, ఖమ్మంరూరల్, బోనకల్, వైరా, పెనుబల్లి, నేలకొండపల్లి మండలాల్లో నిరసనలు తెలిపారు. తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. కరీంనగర్, పెద్దపల్లి కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. నిత్యావసర సరుకులపై పన్నులు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలని నేతలు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి సిద్దిపేట బయలుదేరిన ఆయనకు ప్రజ్ఞాపూర్ వద్ద గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నా రన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పట్టుకొమ్మల్లా పని చేస్తున్నారన్నారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనకు ప్రజలు స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అజ్గర్, యూత్ నాయకులు పంజల రవి, సల్మాన్, అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సుంకిశాల పంపు హౌస్‌లో ప్రమాదం

- కార్మికుడు మృతి • నలుగురికి తీవ్రగాయాలు
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు



నవతెలంగాణ- పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని పాల్తీ తండా సమీపంలోని సుంకిశాల పంపు హౌస్ పనుల్లో ప్రమాదం జరిగింది. పంపు హౌస్ లోపల కాంక్రీట్ చేస్తుండగా శుక్రవారం 11 గంటల సమయంలో బండరాళ్లు కూలి కింద పనిచేస్తున్న కార్మికులపై పడిపోయాయి. దాంతో ఒకరు మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి పెద్దవూర ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్‌కు చెందిన అజయ్ ఠాగూర్, రబీముడి రాహుల్ కుమార్, కార్తీక్ మాలిక్, గత్తు మాలిక్, బికాస్ కర్మకర్ కొంతకాలంగా సుంకిశాల పంపు హౌస్‌లో పనిచేస్తున్నారు. ఉదయం కాంక్రీట్ వర్కు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు పైనుంచి బండరాళ్లు పడి కార్మికులకు తీవ్ర గాయలయ్యాయి. వెంటనే కార్మికులను నాగార్జున సాగర్ కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. అందులో జార్ఖండ్‌కు రాష్ట్రం ఈస్ట్ సింగ్‌భూమ్ జిల్లా పవనపూర్ గ్రామానికి చెందిన బికాస్ కర్మకర్(20) మృతిచెందాడు. నలుగురిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. వారి పరిస్థితి మెరుగ్గానే ఉన్నది. మృతుని స్నేహితుడు పవన్‌సింగ్ సర్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నవచిత్రం

100 % వినోదం గ్యారెంటీ



కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి

నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్'. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రత్నం కృష్ణ దర్శకుడు. రింకు కుక్రెజ సహ నిర్మాత.

శుక్రవారం మేకర్స్ రిలీజ్ చేసిన ట్రైలర్ మాటల తూటాలతో 100 శాతం వినోదం గ్యారెంటీ అనే నమ్మకం కలిగిస్తోంది. నాయకానాయికల మధ్య సన్నివేశాలు కూడా వినోదాన్ని పంచుతున్నాయి. అలాగే రూల్స్ రంజన్‌లా ఉండే మనో రంజన్ కాస్తా పబ్ రంజన్‌గా మారడం వంటి సన్నివేశాలతో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. అసలు రూల్స్ రంజన్, పబ్ రంజన్‌గా ఎందుకు మారాడు? మందు వల్ల అతని ప్రేమకి, స్నేహానికి వచ్చిన సమస్య ఏంటి? అతని ప్రేమ ఫలించిందా? అనే ఉత్కంఠను రేకెత్తిస్తూ సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేస్తోంది ట్రైలర్. అమ్రిష్ గణేష్ పాటలలోనే కాదు నేపథ్య సంగీతంలో కూడా తన ప్రతిభ కనబరుస్తున్నారు. అలాగే ట్రైలర్‌లో విజువల్స్, నిర్మాణ విలువలు బాగున్నాయి. పూర్తి స్థాయి వినోద భరితంగా రూపొందుతోన్న ఈ చిత్రం ఈనెల 28న థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా దులీప్ కుమార్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎం.సుధీర్ వ్యవహరిస్తున్నారు.

నటుడు మారిముత్తు కన్నుమూత



మారి ముత్తు

తమిళ నటుడు, దర్శకుడు జి.మారిముత్తు గుండెపోటు రావడంతో శుక్రవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. రెండు దశాబ్దాలుగా తమిళ పరిశ్రమలో భిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆయన అలరించారు. ఇప్పటివరకు ఆయన వందకు పైగా సినిమాల్లో నటించారు. కేవలం నటుడుగానే కాకుండా 'కన్నుమ్ కన్నుమ్', 'పులివల్' మూడు సినిమాలకు దర్శకత్వం కూడా వహించి, అభిరుచిగల దర్శకుడిగానూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. నేరుగా తెలుగులో ఆయన నటించకపోయినా.. పలు తమిళ డబ్బింగ్ సినిమాలతో ఇక్కడి ప్రేక్షకులను పలకరించారు. 'చినబాబు, పందెం కోడి-2, సుల్తాన్, డాక్టర్' వంటి ఎన్నో సినిమాల్లో కీలకపాత్రలు పోషించారు. ఎక్కువగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లోనే మారిముత్తు కనిపించారు. ఇక ఇటీవలే రిలీజైన రజనీకాంత్ 'జైలర్'లోనూ విలన్‌కు నమ్మకస్తుడిగా కీలకపాత్ర పోషించారు. అలాగే శంకర్ తెరకెక్కిస్తున్న 'ఇండియన్-2'లో మారిముత్తు ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. వెండితెర ప్రేక్షకులనే కాకుండా పలు తమిళ సీరియల్స్‌లోనూ నటించి బుల్లితెర ప్రేక్షకుల్ని సైతం అలరించారు. నటుడిగా, దర్శకుడిగా ప్రేక్షకుల మదిలో మంచి స్థానం సొంతం చేసుకున్న మారిముత్తు మృతిపట్ల పలువురు తమిళ, తెలుగు చిత్ర ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

గుణపాఠం చెప్పే సరోజ



కౌశిక్‌బాబు, శాన్వి మేఘన

సినిమా అంటే వినోదాత్మకంగానే కాదు ప్రయోజనాత్మకంగా కూడా ఉండాలన్న ఆలోచనతో సేవ్ గర్ల్స్ కాన్సెప్ట్ ఆధారంగా రచయిత డా. సదానంద్ శారద ఎస్-3 క్రియేషన్స్ పతాకంపై శ్రీమాన్ గుమ్మడవెల్లి దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'నేనే సరోజ' ఉరఫ్ కారంచాయ్.

శాన్వి మేఘన, కౌశిక్ బాబు జంటగా నటించిన ఈ చిత్ర టీజర్‌ను శాసన సభ్యులు ముఠా గోపాల్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సామాజిక అంశంతో సినిమా నిర్మించిన దర్శక, నిర్మాతలను అభినందిస్తున్నా. ఆడపిల్లను ఒక చైతన్య మూర్తిగా, ప్రతిభావంతంగా టీజర్‌లో చూపించారు. ఉన్మాదులను ఎదిరించే కాలేజీ విద్యార్థిని పాత్రలో శాన్వి మేఘన పవర్‌ఫుల్‌గా నటించింది. టీజర్, టైటిల్ ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఈ చిత్రం విజయవంతమవ్వాలి' అని అన్నారు.

'ఆడపిల్లల మీద దాడి చేసే ఉన్మాదులకు, వివక్షత చూపేవారికి 'తాగిస్తం కారంచాయ్' అంటూ నాయిక సరోజ గుణపాఠం చెబుతుంది' అని దర్శకులు శ్రీ మాన్ గుమ్మడవెల్లి చెప్పారు. రచయిత, నిర్మాత డా సదానంద్ శారద మాట్లాడుతూ, 'వరంగల్ కోట వంటి ఆహ్లాదకరమైన చారిత్రక ప్రదేశాలు, హృద్యమైన సంగీతం, ఆలోచనాత్మక సంభాషణలు, శాన్వి మేఘన వీరోచిత పోరాటాలు, ఆర్.యస్.నంద హాస్యం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలు. ఇటీవల సెన్సార్ పూర్తయి 'యు' సర్టిఫికెట్ పొందింది' అని తెలిపారు.

వరుణుడు.. ప్రపంచ క్రికెట్ ఇటీవల ఎదుర్కొంటున్న అతి పెద్ద వాతావరణ సమస్య!. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా.. వర్షం ప్రమాదం నుంచి తప్పించుకునే మార్గం ప్రపంచ క్రికెట్‌కు కనిపించటం లేదు. వరుణుడు మ్యాచులను వర్షార్పణం చేస్తూనే.. క్రికెట్ బోర్డుల నడుమ చిచ్చుకు కారణమవుతున్నాడు!. ఆసియా కప్‌లో రూ.వేల కోట్ల వాణిజ్య విలువలతో కూడిన భారత్, పాకిస్థాన్ సూపర్ 4 మ్యాచ్‌కు రిజర్వ్ డే ప్రకటించటంతో.. ఈ నిర్ణయం వివాదాస్పదంగా మారింది.

భారత్,పాక్ మ్యాచ్‌కు రిజర్వ్ డే

- ఏసీసీ, పీసీబీ సంచలన నిర్ణయం
- వాణిజ్య విలువలకు ప్రాధాన్యత



భారత్, పాక్ గ్రూప్ దశ మ్యాచ్‌లో విరాట్ కోహ్లితో పాక్ క్రికెటర్లు

నవతెలంగాణ-కొలంబో

కాదేది కార్పొరేట్ లాబీకి అతీతం!. ఆసియా కప్‌లో ఉన్నపళంగా 'ప్లేయింగ్ కండిషన్స్' మార్పుతో ఇది మరోసారి రుజువైంది. సాధారణంగా, ఓ టోర్నీలో ప్లేయింగ్ కండిషన్స్‌ను ఆరంభంలోనే నిర్ణయిస్తారు. టోర్నీ ఆరంభం అనంతరం అందులో ఎటువంటి మార్పులు ఉండవు. కరోనా మహమ్మారి పరిస్థితుల్లో ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్‌లో అనివార్య మార్పు అవసరమైనా.. అన్ని జట్లకు సమ న్యాయం జరిగేలా మార్పులు చేశారు. కానీ తాజాగా ఆసియా కప్ సూపర్ 4 మ్యాచుల్లో కేవలం భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే కేటాయించారు. దీంతో బంగ్లాదేశ్, శ్రీలంక జట్ల కోచ్‌లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసియా కప్‌లో ఓ దశ ముగిసిన అనంతరం.. ప్లేయింగ్ కండిషన్స్ మార్పు చేయటం.. అది కూడా ఓ మ్యాచ్‌కే పరిమితం చేయటం పట్ల క్రికెట్ పండితులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఏసీసీ, పీసీబీ లొల్లి : ఆసియా కప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్ క్రికెట్ బోర్డువి. హైబ్రిడ్ మోడల్‌లో పీసీబీ టోర్నీని నిర్వహిస్తుంది. ఆసియా కప్‌లో కీలక సూపర్ 4 మ్యాచులు మొదలయ్యాయి. అయితే, సూపర్ 4 మ్యాచుల వేదిక కొలంబోలో భారీ వర్షం సూచనలు ఉన్నాయి. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఆదివారం జరుగనుండగా.. ఆ రోజు సుమారు 90 శాతం వర్షం కురువనుందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో భారత్, పాకిస్థాన్ సూపర్ 4 మ్యాచ్‌ను కొలంబో నుంచి హంబన్‌టొటెలోని మహీంద్ర రాజపక్స అంతర్జాతీయ స్టేడియానికి మార్పు చేస్తూ పీసీబీ ఓ ప్రకటన చేసింది. దీనిపై మండిపడిన ఆసియా క్రికెట్ కౌన్సిల్.. వేదిక మార్పును వ్యతిరేకించింది. దీంతో భారత్, పాక్ మ్యాచ్ కొలంబోలోనే కొనసాగుతుందని పీసీబీ వెల్లడించింది. గ్రూప్ దశలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ వర్షార్పణం కావటంతో ప్రసారదారు స్టార్ ఇండియాకు తీవ్ర నష్టం వాటిల్లందని సమాచారం. దీంతో వేదిక మార్పును తొలుత ప్రసారదారే కోరినట్టు తెలిసింది. వేదిక మార్పునకు అంగీకారం తెలపని ఏసీసీ.. అందుకు భిన్నంగా భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు రిజర్వ్ డేను కేటాయించింది. దీంతో భారత్, పాక్ మ్యాచ్ ఆది, సోమ వారాల్లో జరుగుతుంది.

తొలుత ఫైనల్‌కు మాత్రమే : ఆసియా కప్‌లో తొలుత ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే కేటాయించారు. సెప్టెంబర్ 17న కొలంబోలో ఫైనల్ జరుగుతుంది. సెప్టెంబర్ 18 రిజర్వ్ డే. క్రికెట్ చరిత్రలోనే తొలిసారి నాకౌట్ కాని మ్యాచ్‌కు రిజర్వ్ డే కేటాయించారు. భారత్, పాక్ మ్యాచ్‌కు ఇప్పుడు ఫైనల్ మ్యాచ్ నిబంధనలు వర్తిస్తాయి. ఆదివారం వర్షం అంతరాయం కలిగించినా.. కుదించిన ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించేందుకు తొలుత ఫీల్డ్ అంపైర్లు ప్రయత్నిస్తారు. ఆదివారం వర్షం ఆటకు వీలు లేకుండా చేసి.. మ్యాచ్ రిజర్వ్ డేకు వెళితే అప్పుడు ఓవర్లలో ఎటువంటి కోత ఉండదు. పూర్తి 50 ఓవర్ల ఇన్నింగ్స్‌లు ఉంటాయి. రెండో రోజు సైతం వర్షం కురిస్తే అప్పుడు మళ్లీ సమయానుకూలంగా ఓవర్లలో కోత విధించి ఫలితం తేలేలా చూస్తారు.

బంగ్లా, లంక కోచ్‌ల ఫైర్! : భారత్, పాకిస్థాన్ సూపర్4 మ్యాచ్‌కు రిజర్వ్ డే కేటాయింపుపై బంగ్లాదేశ్ కోచ్ చండిక హతురసింఘె, శ్రీలంక కోచ్ క్రిస్ సిల్వర్‌వుడ్‌లు తప్పుపట్టారు. 'టోర్నీ మధ్యలో నిబంధనలు మార్చుతూ నిర్ణయాలు తీసుకునే పరిస్థితులను నేను ఏ టోర్నీలోనూ చూడలేదు. ఆసియా కప్ టెక్నికల్ కమిటీలో అన్ని దేశాల సభ్యులు ఉంటారు. అయినా, మరేదో కారణంతో ఈ నిర్ణయానికి వచ్చి ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదు. వర్షం ప్రభావిత మ్యాచులకు రిజర్వ్ డే ఉండటం మంచిదే. కానీ అది ఒక్క మ్యాచ్‌కే ఎలా పరిమితం చేస్తారు. దీనిపై ఇప్పుడు స్పందించడానికి ఏమీ లేదు. నిర్ణయం తీసుకునే ముందు అభిప్రాయాలు చెప్పటం వేరు. ఇప్పుడు నిర్ణయం తీసుకున్నారు. ఇక మాట్లాడానికి ఏముంటుంది?' అని చండిక హతురసింఘె అన్నారు. ' ఈ నిర్ణయం వినగానే తొలుత కాస్త ఆశ్చర్యానికి గురయ్యాను. కానీ టోర్నీని మేము నిర్వహించటం లేదు. కాబట్టి మేము పెద్దగా చేసేదేమీ లేదు. రిజర్వ్ డే రూల్‌తో ఓ జట్టుకు పాయింట్లు లభించి.. రిజర్వ్ డే లేకపోవటం వల్ల మరో జట్టు పాయింట్లు కోల్పోవాల్సి ఉంటుంది. అదే ప్రధాన సమస్య. ఇప్పుడు చేయడానికి ఏమీ లేదు. పరిస్థితులకు తగినట్టుగా మెరుగ్గా సిద్ధమవ్వటం ఒక్కటే మార్గం' అని క్రిస్ సిల్వర్‌వుడ్ తెలిపాడు.

21 నుంచి ఐఎస్ఎల్

తొలిసారి రేసులో 12 జట్లు

హైదరాబాద్: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) పదో సీజన్‌కు ముస్తాబైంది. ఐ-లీగ్ జట్లు సైతం లీగ్‌లో పోటీపడుతున్నాయి. దీంతో పదో సీజన్లో టైటిల్ రేసులో 12 జట్లు బరిలోకి దిగుతున్నాయి. సెప్టెంబర్ 21న కేరళ బ్లాస్టర్స్, బెంగళూర్ ఎఫ్‌సీతో సీజన్ షురూ కానుండగా.. మాజీ చాంపియన్ హైదరాబాద్ ఎఫ్‌సీ టైటిల్ వేటను సెప్టెంబర్ 22న గోవా ఎఫ్‌సీతో మొదలుపెట్టనుంది. డిసెంబర్ 29న చివరి లీగ్ మ్యాచ్ ముగియనుండగా.. ఆ తర్వాత నాకౌట్ మ్యాచులు మొదలవుతాయి.

అక్టోబర్ 9, 10న కబడ్డీ వేలం

ప్రొ కబడ్డీ లీగ్ నిర్వాహకుల వెల్లడి

ముంబయి : ప్రొ కబడ్డీ లీగ్ (పీకెఎల్) ఆటగాళ్ల వేలం అక్టోబర్ 9, 10న ముంబయిలో నిర్వహించనున్నారు. ఈ మేరకు పీకెఎల్ నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 9న ముంబయిలోనే ఆటగాళ్ల వేలానికి రంగం సిద్ధమైనా.. ఓ వైపు భారత జట్ల ఆసియా క్రీడల శిక్షణ శిబిరం జరుగుతుండగా.. ఇప్పుడు ఆటగాళ్ల వేలం వద్దని భారత కబడ్డీ సమాఖ్య పీకెఎల్ నిర్వాహకులను కోరింది. దీంతో ఈవెంట్‌ను వాయిదా వేసిన నిర్వాహకులు.. తాజాగా నూతన తేదీలని వెల్లడించారు.



వైరా కారులో వార్

బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ తీరుపై రాములునాయక్ ఆగ్రహం

- కేసీఆర్‌పై విశ్వాసం ప్రకటించినా ఎమ్మెల్యే నాయక్‌కు చేదు అనుభవం
- బంధువుల మధ్య చిచ్చుపెట్టిన దళితబంధు దరఖాస్తులు
- నియోజకవర్గంలో మంత్రి పువ్వాడ జోక్యంపైనా ఎమ్మెల్యే సీరియస్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వైరా ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ దూరపు బంధువులు. వరుసకు బావబామ్మర్దులయ్యే వీరిరువురి మధ్య నెలకొన్న 'కారు' టిక్కెట్ పోరులో బామ్మర్ది మదన్‌లాల్ పైచేయి సాధించారు. అయినప్పటికీ కేసీఆర్‌పై విశ్వాసం ప్రకటిస్తూ...పార్టీ వీడనని, మదన్‌లాల్‌కు సహకరిస్తానన్న ఎమ్మెల్యే రాములునాయక్ మధ్య 'బంధా'నికి దళితబంధు చిచ్చుపెట్టింది. 'మంచితనాన్ని చేతగాని తనంగా తీసుకున్నారని' రాములునాయక్, మదన్‌లాల్ తీరుపై కన్నెర్ర చేశారు. అదేవిధంగా మదన్‌లాల్‌కు టిక్కెట్ ఇప్పించారనే భావనతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పైనా ఆగ్రహించారు.

నాయక్ ఆగ్రహం వెనుక...

తనకు టిక్కెట్ రాకున్నా పార్టీ అభివృద్ధికి, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యేలో ఒక్కసారిగా ఆగ్రహావేశాలు పెల్లుబికడానికి ప్రధాన కారణం మదన్‌లాల్ వ్యవహారశైలేనని రాములునాయక్ గ్రూపు మాట. ఎమ్మెల్యే హోదాలో రాములునాయక్ 600 మంది పేర్లతో దళితబంధు జాబితాను కలెక్టరేట్‌కు పంపారు. మదన్‌లాల్ 472 పేర్లతో మరో జాబితాను ఇచ్చారని సమాచారం. ఎమ్మెల్యేగా రాములునాయక్ ఉండగా మదన్‌లాల్ ఎలా ప్రభుత్వ పథకాల్లో జోక్యం చేసుకుంటారని ఎమ్మెల్యే వర్గీయుల ప్రశ్న. 'ఎమ్మెల్యే మంచితనాన్ని చేతగాని తనంగా తీసుకుంటున్నారని' వారంటున్నారు.

అయితే, మదన్‌లాల్ పంపిన పేర్లకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించినట్టు నియోజకవర్గంలో ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి, జూలూరుపాడు మండలాల్లో ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మదన్‌లాల్ గ్రూపు మంతనాలు సాగించారని తెలుస్తోంది. రాములునాయక్ నిర్వహించే సమావేశాలకు వెళ్లద్దని ఆ మీటింగ్‌ల సారాంశంగా వినిపిస్తోంది. సంక్షేమ పథకాలపై వైరా మార్కెట్ యార్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అటు మదన్‌లాల్‌పై, ఇటు మంత్రిపై ఎమ్మెల్యే మండిపడ్డారు.

బామ్మర్దితో పాటు మంత్రికి వార్నింగ్...

బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ తీరుపై మండిపడుతూనే మంత్రి అజయ్ వ్యవహారశైలిపైనా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏ అధికారంతోని మదన్‌లాల్ పెట్టిన లిస్టును మంత్రి అజయ్ ఆమోదిస్తారు. మీ బాధ్యతలు నిర్వహించడం మర్చిపోయి వైరా నియోజకవర్గంలో జోక్యం చేసుకోవద్దు. ఉమ్మడి జిల్లాలో పార్టీ నాయకులు, అభ్యర్థుల మధ్య చిచ్చుపెట్టి ఆయనొక్కడినే గెలిచాననే పేరుతో మంత్రి పదవి పొందాడు. మళ్లీ ఆ విధంగానే చేయాలని చూస్తున్నారు. మంత్రి పువ్వాడ నా విధులకు ఆటంకం కలిగిస్తే తగిన గుణపాఠం చెబుతా. కేసీఆర్ రాజైతే... కేటీఆర్ యువరాజు...మంత్రి పువ్వాడ అజయ్..సామంతరాజులా వ్యవహరిస్తున్నాడు. మంత్రి నా నియోజకర్గంలో వేలుపెట్టడమేంటి?' అంటూ ఎమ్మెల్యే మంత్రిపై మండిపడ్డారు. వేదిక మీద నుంచే 'మంత్రి అజయ్ డౌన్..డౌన్' అని ఎమ్మెల్యే నినదించటం అందర్నీ ఆశ్చర్యచకితులను చేసింది. ప్రభుత్వ పథకాలపై 'గులాబీ' గుత్తాధిపత్యానికి అధికారపార్టీ ఎమ్మెల్యే మాటలే ఓ నిదర్శనమని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

జై కేసీఆర్..జై రాములునాయక్...

రాములునాయక్ ఉపన్యాసం సాగుతుండగా కార్యకర్తలు నినాదాలు చేశారు. జై కేసీఆర్...జై రాములు నాయక్ అని నినదించారు. రాష్ట్రంలో కేసీఆర్ మాటే వేదం...వైరా నియోజకవర్గంలో రాములునాయక్ మాటే వేదం...అని నినాదాలు చేశారు. ఈ పరిణామాలతో త్వరలో రాములునాయక్ అనుచరగణం మొత్తం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందనే చర్చ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదలైంది. రాములునాయక్ మాట్లాడిన తీరుపై ప్రశ్నించేందుకు వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

డీఎస్సీ-2008లో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలి

- సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీఎస్సీ-2008 కామన్ మెరిట్‌లో ఎంపికై నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. వారికి న్యాయం చేస్తామంటూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. డీఎస్సీ-2008 నియామకాల్లో నిబంధనల మార్పు వల్ల సుమారు నాలుగు వేలకుపైగా బీఎడ్ అభ్యర్థులు ఉద్యోగావకాశాలు కోల్పోవడంతో తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలిపారు. కామన్ మెరిట్‌లో ఎంపికై నష్టపోయిన 1,200 మంది అభ్యర్థులు గత 13 ఏండ్లుగా న్యాయ పోరాటం చేస్తున్నారని వివరించారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వారికి ఉద్యోగాలిస్తామంటూ 2016లో వరంగల్ మహాసభలో సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. ఆ ప్రకటనను ఆదర్శంగా తీసుకుని ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్సీలు, విద్యాశాఖ అధికారులతో కమిటీ వేసి ఆ నివేదిక మేరకు జీవోనెంబర్ 39ని విడుదల చేసిందని తెలిపారు. వారిని మినిమం టైంస్కేల్ పద్ధతిలో 2021లో ఎస్జీటీలుగా నియమించిందని పేర్కొన్నారు. కానీ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ తెలంగాణలో ఇప్పటికీ నెరవేరలేదని తెలిపారు. మెరిట్ మార్కులు సాధించినా ఉద్యోగం రాకపోవడంతో వారు తీవ్రమైన నిరాశతో ఉన్నారని తెలిపారు. ఈ విషయంలో జాప్యం చేయకుండా స్వయంగా సీఎం జోక్యం చేసుకుని డీఎస్సీ-2008 అభ్యర్థులకు ఉద్యోగాలిచ్చి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

ఈసీ నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకోవచ్చు

- రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అన్యాయం జరిగితే కోర్టులు చూస్తూ ఊరుకోవు
- రాజకీయ పార్టీలన్నింటికి సమాన అవకాశాలు కల్పించకపోతే ఎన్నికలు న్యాయంగా జరగవు : సుప్రీం కోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకోవచ్చునని సుప్రీం కోర్టు శుక్రవారం కీలక తీర్పు ఇచ్చింది. ఎన్నికల కమిషన్ నిర్ణయాల వల్ల రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అన్యాయం జరిగితే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోలేవని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజకీయ పార్టీలన్నింటికి సమాన అవకాశాలు కల్పించకపోతే ఎన్నికలు న్యాయంగా ఎలా జరుగుతాయని ప్రశ్నించింది. లడాక్‌లో జేకేఎన్‌సీ పార్టీకి 'నాగలి' గుర్తును కేటాయించడానికి ఎన్నికల కమిషన్ నిరాకరించింది. దీంతో ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జేకేఎన్‌సీ పార్టీ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సుప్రీం ధర్మాసనం తప్పుపట్టింది. ఎన్నికల జాప్యాన్ని నివారించడానికి మాత్రమే ఎన్నికల కమిషన్ నిర్ణయాలను కోర్టులు పట్టించుకోవని ధర్మాసనం తెలిపింది. లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ కల్పించకపోతే ఖచ్చితంగా కోర్టులు జోక్యం చేసుకుంటాయని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

కేసీఆర్ దోపిడీకి బీజేపీ సహకారం

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నేత వినయ్‌రెడ్డి





నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ దోపిడీకి పాల్పడుతున్నారనీ, అందుకు బీజేపీ సహకారం కూడా ఉందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు వినయ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌తో కొట్లాడే వారికి బీజేపీ పదవులు ఇవ్వలేదని చెప్పారు. ఈ పరిస్థితి రాష్ట్రమంతా ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై ఈడీ, సీబీఐ కేసులు పెట్టిన బీజేపీ...సీఎం కేసీఆర్‌పై ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? అని నిలదీశారు. శాండ్, ల్యాండ్, మైన్ అన్ని దందాల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారని ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యే ఎన్నికల్లో రూ.50 కోట్లు ఖర్చు చేసి గెలవాలనుకుంటున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ రూ.5వేల కోట్లు ఖర్చు చేయాలని ప్లాన్ చేశారని తెలిపారు. రాష్ట్రం ఏడున్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. జమిలి పేరుతో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని చూస్తున్నాయని చెప్పారు. ఇద్దరు కాదు... వంద మంది వచ్చినా కాంగ్రెస్‌ను ఏం చేయలేరని హెచ్చరించారు. ఆర్మూర్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు.

మాంసాహారం తింటే...

- ఉత్పాతాలు తప్పవు : ఐఐటీ మండీ డైరెక్టర్



సిమ్లా : ప్రజలు మాంసాహారం భుజించడం వలనే రాష్ట్రంలో కొండచరి యలు విరిగిపడటం, కుంభవృష్టి వంటి ఉత్పాతాలు జరుగుతున్నాయని హిమాచల్ ప్రదేశ్‌లోని ఐఐటీ సంస్థ పేర్కొంది. ఇకపై మాంసాహారం భుజించబోమంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ కూడా చేయించింది. ఈ ఘటన హిమాచల్ ప్రదేశ్‌లోని ఐఐటీ మండిలో జరిగింది. ఐఐటీ మండి డైరెక్టర్ లక్ష్మీంధర్ బెహ్రా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గత కొన్ని రోజులుగా హిమాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న కుంభవృష్టికి పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలు పలువురు మృత్యువాతపడ్డారు. దీనిపై బెహ్రా తనదైన రీతిలో స్పందించారు. 'హిమాచల్‌ప్రదేశ్ గణనీయమైన పతనాన్ని చూస్తోంది. ఇది అంతా జంతువులను చంపడం వలనే జరుగుతున్నది. అమాయక ప్రాణులను క్రూరంగా చంపుతున్నారు. ఇది పర్యావరణ క్షీణతతో సంబంధాన్ని కలిగి వుంటుంది. అది మీరు చూడలేరు' అని విద్యార్థులనుద్దేశించి బెహ్రా మాట్లాడుతున్న వీడియో వైరల్‌గా మారింది. 'కొండచరియలు విరిగిపడటం, కుంభవష్టి, ఇలాంటివి మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉంటాయి. ఇవన్నీ కూడా జంతువులను హింసించడం, ప్రజలు మాంసాహారం తినడం వలనే జరుగుతున్నాయి. మంచి మనుషుల్లాగా మారాలంటే... మాంసాహారం తినకూడదు' అన్నారు. కాగా, ఐఐటీ పూర్వ విద్యార్థి, వ్యాపారవేత్త ఒకరు స్పందిస్తూ... '70 ఏండ్లుగా విద్యార్థుల్లో నింపుతున్న విజ్ఞానం ఈ మూఢనమ్మకాలతో తుడిచిపెట్టుకుపోతుంది. పతనం ప్రారంభమైంది' అని తెలిపారు. ఐఐటీ మండిలో ఇటువంటి అంశాలను ప్రస్తావించడం విచారకరమని ప్రొఫెసర్ గౌతమ్ మీనన్ పేర్కొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | సెప్టెంబర్ 09, 2023 | www.navatelangana.com

మేఘాలయ సీఎంను కలిసిన నగేష్



నవతెలంగాణ- చైతన్యపురి

మేఘాలయ సీఎం కొన్రాడ్ సంగ్మాను శుక్రవారం ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ చిత్రా లేఔట్ కాలనీ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా పెండ్యాల నగేష్ మాట్లాడుతూ మేఘాలయ క్యాడర్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్, తల్లిదండ్రులైన లక్ష్మి, వీరయ్యలను కలవటానికి చిత్ర లే ఔట్ రావడంతో కలిసినట్లు తెలిపారు. నగేష్ వెంట కాలనీ వాసులు రేగట్టే సుధాకర్ రెడ్డి, దివాకర్ రావు, రాంచందర్ రావు, నారాయణ రెడ్డి, తిరుపతి రావు ఆదిత్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలి జీఎంను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ- వనస్థలిపురం

జల మండలి నూతన జీఎం గడ్డం. శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని డ్రైనేజీ, తాగునీటి పైపులు, తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్పొరేటర్ వెంట పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జీవో 118 పై చర్చించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌తో కలిసి జీవో 118పై చర్చించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 118 జీవో పత్రాలు తీసుకున్న వాటి నందు కొన్ని తప్పులు రావడం జరిగిందని తెలిపారు. అందులో సరిహద్దులు, ప్లాట్ నంబర్లు, ఇంటి పేర్లు, అడ్రస్ వంటి చిన్న చిన్న తప్పులు రావడం జరిగిందని, వారి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. వాటి వలన రాబోయే కాలంలో పలు ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తు చేశారు. అలాగే గతంలో అప్లై చేసుకున్న వారికి డిమాండ్ నోటీసులు రాలేదని, ఎంక్వయిరీ కూడా చేయలేదని తెలిపారు. అలాగే ఓపెన్ ప్లాట్స్ వారికి కూడా రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వారు అందరూ డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే కొందరి అప్లికేషన్ రిజెక్ట్ అయిందన్నారు.వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు. ఇది ప్రభుత్వ తప్పిదం వలన జరిగింది కాబట్టి.. ఎలాంటి రుసుము లేకుండా రీ వెరిఫికేషన్ చేయాలని కోరారు. అలాగే 118 జీవో కింద కన్వేనెస్ డీడ్ వచ్చిన ప్రతి ఒక్కరికీ బ్యాంక్ లోన్ వచ్చే విధంగా బ్యాంకు వారితో సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో రిజెక్ట్ చేయకుండా చూడాలన్నారు. 118 జీవో వలన ఆ స్థలంపై పూర్తి హక్కులు వారి కలిగి ఉన్నారు కావున వారికి లోన్ సదుపాయం కల్పించాలని సూచించారు. అలాగే 118 జీవో నందు కన్వేనెస్ డిడ్ ఉన్న వారు అమ్మకాలు, కొనుగోలు చేసే విధంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ శాఖ మంత్రి.కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. మంత్రి కూడా ఆదేశాలు జారిచేశారని తెలిపారు. అనంతరం నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అధికారుల తప్పిదం వలన జరిగినందున.. రెండు రోజుల్లో కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి రుసుము లేకుండా ఎంక్వయిరీ, తప్పొప్పులను అన్ని సరి చేయిస్తానని తెలిపారు. అలాగే డిమాండ్ నోటీసు రానివారికి, రిజెక్ట్ అయిన వారికి కూడా మళ్లీ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బ్యాంకు అధికారులచే సమావేశం ఏర్పాటు చేయించి 118 జీవో కింద కన్వేనెస్ డీడ్ ఉన్న ప్రతి ఒక్కరికీ లోన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పోగుల రాంబాబు, శరత్ రెడ్డి, అంజిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా

- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ, సరూర్ నగర్ మండల కార్యాలయాల ఎదుట డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, నిత్యవసర ధరలు తగ్గించాలి డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. తర్వాత వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోడీ ఆవాస్ యోజన కింద, సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని తొమ్మిది ఏండ్ల నుంచి ప్రజలను మభ్యపెగుతూ మోసం చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 2018 నాటికి ఇల్లు లేని ప్రతి పేదవారికీ ఇల్లు ఇస్తానని చేసిన వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లు లేని పేదలందరికీ వెంటనే ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ధరలు చూస్తుంటే..ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. దీంతో పేదలు, కార్మికుల జీవితాలు అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన డిజీల్, పెట్రోల్ ధరలను తగ్గించాలన్నారు. అర్హులకు రేషన్ కార్డులను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సరూర్ నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, వీరయ్య గోపి, రాములు, పాండు నాయక్, మున్నా, శ్రీరాములు, చంద్రకళ, శాంతి, ప్రేమ, లింగమ్మ, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



జిలాటిన్ స్టిక్స్ వాడితే కఠిన చర్యలు

రాచకొండ సీపీ



నవతెలంగాణ-హయత్‌నగర్

జనావాసాల్లో అనుమతి లేకుండా జిలాటిన్ స్టిక్స్ ఉపయోగించి బ్లాస్టింగ్‌లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహన్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండు వారాలుగా రాచకొండలో 5 కేసులు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేశామన్నారు. యాదగిరిగుట్ట పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో యాదగిరి గుట్టకు చెందిన వినోద్.. తన ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్న 6 జిలాటిన్ స్టిక్స్, 5 డేటోనేటర్స్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా భువనగిరి మండలం, రాయిగిరి గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్ ఇంట్లో నుండి 239 జిలాటిన్ స్టిక్స్, 666 డేటోనేటర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు సీపీ వెల్లడించారు.

ఆదివాసి, ఎరుకల, గిరిజనులపై ఎందుకింత చిన్నచూపు..?

- తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్



నవతెలంగాణ- నాగోల్

ఆదివాసి, ఎరుకల, గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో ప్రభుత్వం ఎందుకింత చిన్నచూపు చూస్తుందని తెలం గాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మర్తి శేఖర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లా డుతూ..ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోలు డివిజన్‌లో ఉన్న నాంచారమ్మ బస్తీలో 70% వరకు ఆదివాసి, ఎరుకల ,గిరిజనులు ఉన్నారన్నారు. ఇప్పటికీ ఇండ్లు లేక పూరి గుడిసెల్లోనే నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాంచారమ్మ బస్తీలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ ఇండ్లలో కేవలం 10 శాతం మాత్రమే కేటాయించి..90 శాతం ఇతర కులాల వారికి కేటాయించడం సరైనది కాదని అన్నారు. 2016-18 లలో డబుల్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ఆదివాసి, ఎరుకల, కులస్తులకు 60 శాతం మందికి కేటాయించాలని కోరుతూ...15 రోజుల నుండి చంటి పిల్లలతో రోడ్డుపై నిరాహార దీక్షలు చేపట్టినా ఈ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దరఖాస్తులు చేసుకున్న వారికి ఇండ్లు కేటాయించాలని కోరారు. లేని పక్షంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని శేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నాయకులు గంగయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

'అబద్ధపు ప్రచారాలు చేస్తే సహించేది లేదు'



నవతెలంగాణ- చైతన్యపురి

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై అబద్ధపు విష ప్రచారాలు చేస్తే సహించేది లేదు అని మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిలు మురుకుంట్ల అరవింద్ శర్మ, బేర బాల కిషన్‌లు హెచ్చరించారు. ఆర్కేపురంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారత్ జూడో యాత్ర సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సరూర్నగర్ నుండి ఆర్కే పురం లోని ఎన్టీఆర్ నగర్ వరకు చేసిన పాదయాత్రలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్..మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కల్ల బొల్లి మాటలు చెప్తే వినే పరిస్థితిలో ప్రజలు లేరు అని అన్నారు. ఫ్లై ఓవర్, స్కై ఓవర్ లు నిర్మించి.. దేశం అబ్బురపోయేలా అభివృద్ధి చేశాం అని తెలిపారు. దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కోట్లాది నిధులతో మహేశ్వరం నియోజకవర్గంలో అర్బన్ డెవలప్‌మెంట్, పార్కులు, మెడికల్ కాలేజ్, డిగ్రీ కళాశాలలు, మోడల్, గురుకుల పాఠశాలలు, తుక్కుగూడలో ఐటీ కంపెనీ (ఫ్యాక్స్ కాన్, అమోజాన్,) ఫార్మసిటీ లాంటి పెద్ద కంపెనీలను తీసుకోవచ్చి..ఎంతో మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఇంకా తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కనబడకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు అవాక్కులు, చవాక్కులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుబ్బాక శేఖర్, గొడుగు శ్రీనివాస్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్, పాషా, మైసయ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సు పోస్టరు ఆవిష్కరణ



నవతెలంగాణ - ధూల్ పేట్

అన్వేషి, రీసర్చ్ సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్, ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా 'స్త్రీల రచనలు-విభిన్న దృక్పథాలు: సమాలోచన" అనే అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నాయి. సెప్టెంబర్ 14 నుండి 15 తేదీలలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రాంగణంలో ఆజామ్ హాల్లో జరిగే ఈ సదస్సు ఆహ్వాన పత్రాన్ని సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ్ దత్ శుక్లా, అన్వేషి ప్రతినిధులు కె.సజయ, డాక్టర్.ఉమా భృగుబండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14న ప్రారంభ సభలో ఓల్గా, డాక్టర్. ఉమామహేశ్వరి భృగుబండ, డాక్టర్.మామిడి హరికృష్ణ, ఆచార్య పి.బాల భాస్కర్, డాక్టర్.కోయి కోటేశ్వరరావు, డాక్టర్.కె.లలిత పాల్గొంటారని చెప్పారు. ఆచార్య.సి.మృణాళిని కీలక ఉపన్యాసం చేస్తారన్నారు.19వ శతాబ్ది రచనలు, నేపథ్యాలు, బహుళ అస్తిత్వాలు, అనువాదాలు, స్త్రీల ఆత్మకతలు, జీవిత చరిత్రలు, స్త్రీల విమర్శ, పరిశోధన తదితర అంశాలపై రెండు రోజుల సదస్సులో కాత్యాయని విద్మహే, కె.మధుజ్యోతి, చల్లపల్లి స్వరూపరాణి, తిరునగరి దేవకీదేవి, ఎం.ఎం.వినోదిని, డాక్టర్.కె.ఎన్.మల్లీశ్వరి, గోగు శ్యామల, గౌరీ కృపానందన్, డాక్టర్.త్రివేణి, కళ్యాణి కుంజ, బి.అనూరాధ, రచన ముద్ర బోయిన, మెర్సీ మరగరెట్, మానస యెండ్లూరి , దాసోజు లలిత, స్వర్ణ కిలారి, పి.జ్యోతి, సలీమా, డాక్టర్.యాకమ్మ, పింగళి చైతన్య, కవితా పులి పత్ర సమర్పణ చేస్తారని వివరించారు. కె.సజయ, జూపాక సుభద్ర, పద్మజా రమణ, జె.నీరజ, అనిశెట్టి రజిత వివిధ సాంకేతిక సభలకు అధ్యక్షత వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.వసుధ, ఆస్మా మధు, తెలుగు శాఖ ఆచార్యులు పాల్గొన్నారు.

మంత్రి సబితను కలిసిన ధర్మకర్తలు



నవతెలంగాణ -సంతోష్ నగర్

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నూతన పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ధర్మకర్తలతో కలిసి శుక్రవారం మంత్రి నివాసంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. కర్మన్ ఘాట్ దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పాలకమండలి సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, శైలజ, మధుసాగర్, బిల్లా కంటి కిరణ్ కుమార్ గుప్తా, చీర తిరుమలేష్, యాదగిరి, చేగోని సురేష్ గౌడ్, సతీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం



- రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్
- 22 కేసుల్లో పురోగతి
- రూ.50లక్షలు విలువ గల వస్తువులు స్వాధీనం

నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణలో పోలీసు వ్యవస్థ చాలా పురోగతి సాధించిందని, దానిలో భాగంగా ఎంతటి వారైనా చోరీలు, చైన్ స్నాచింగ్‌లు చేసినా 24 గంటల్లో రాచకొండ పోలీసులు.. పట్టుకుని బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహన్ అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో చోరీలకు పాల్పడిన నిందితుల వివరాలను మీడియాకు వెల్లడించారు. తమిళనాడుకు చెందిన రామకృష్ణ..బజ్జీల వ్యాపారం చేస్తూ మేడ్చల్ జవహర్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. జవహర్ నగర్ లో ఉంటున్న కాగ్ గోవింద్, మహేందర్ పవార్, బచు సంతోష్, రామకృష్ణ తమిళనాడులో రెండు చోట్ల దొంగతనాలు చేశారు. గోవిందు తరచూ రామకృష్ణ దుకాణానికి వచ్చేవాడు. వారిద్దరూ ఆన్లైన్ ఆటలు ఆడుతూ అప్పుల పాలు కావడంతో రామకృష్ణ దొంగతనాలు చేసి గోవిందుకు ఇచ్చేవాడు. అందులో కొంత భాగాన్ని సంతోష్, బచు పవార్‌కు కూడా ఇచ్చేవాడు. రామకృష్ణ ముసుగు ధరించి, ద్వీ చక్ర వాహనంపై వచ్చి చోరీలకు పాల్పడేవాడు. జవహర్ నగర్, కుషాయిగూడ, కీసర పోలీస్ స్టేషన్లలో కలిసి మొత్తం 22కేసుల్లో పురోగతి సాధించినట్లు తెలిపారు. 680గ్రాముల బంగారం, 2479గ్రాముల వెండి, ల్యాప్ టాప్, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు ఫోన్లు, టూల్ కిట్ లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ.50లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, కీసర ఇన్ స్పెక్టర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితం'





నవతెలంగాణ -సంతోష్ నగర్

వాహనాల రాకపోకలు సాగించే మార్గాల్లో నిర్లక్ష్యంగా ఉండకూడదని, జాగ్రత, భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితమని బేగంపేట టీటీఐ ఏసీపీ జి. శంకర్ రాజు అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గం మీర్ చౌక్, సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సీఐ ఈ. నరసింహ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటప్ప, ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) శ్రీధర్, కృష్ణ, ప్రసాద్, చిరంజీవితో కలిసి శుక్రవారం 'రోడ్డు భద్రత.. ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటలు వింటూ రోడ్లపై నడవడం చాలా ప్రమాదకరమని అన్నారు. త్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రోడ్డు భద్రత స్టాఫ్ లైన్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వలన కలిగే దుష్పరిమాణాలను వివరించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బంది రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో చంచల గూడ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.రవి, ఎన్ఎస్ఎస్, కళాశాల విద్యార్థులు, సైదాబాద్ డివిజన్ సెంట్ మాజ్ పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇద్రీస్ అలీ, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.


గంజాయి స్మగ్లర్ అరెస్ట్



నవతెలంగాణ - హయత్ నగర్

బీహార్ నుండి గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిందితుడి వివరాలను మీడియాకు వెల్లడించారు. చౌటుప్పల్ మండలం, దేవులపల్లి నాగారం గ్రామానికి చెందిన లాల్ దాస్. ఇతని స్వస్థలం బీహార్. 2సంవత్సరాల కిందట చౌటుప్పల్‌కు వలస వచ్చి రొట్టెలు అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నారు. దీంతో పాటు బీహార్ నుండి గంజాయిని తెచ్చి, చౌటుప్పల్ యువతకు అమ్ముతున్నాడు. ఈ నెల 7న చౌటుప్పల్ బస్ స్టాండ్ వద్ద అర్ధరాత్రి నిందితుడి వద్ద నుండి 3కేజీల గంజాయిని, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ 1లక్ష రూపాయలు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ మోగిలయ్య, చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, ఎస్ ఐ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'బీసీల సింహ గర్జనను విజయవంతం చేద్దాం'



నవతెలంగాణ -చైతన్యపురి

సరూర్ నగర్ స్టేడియంలో ఈ నెల 10న నిర్వహించబోయే బీసీల సింహ గర్జనను విజయవంతం చేద్దాం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సభాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు దామాషా ప్రకారం రాజకీయంలో సీట్లు కేటాయించాలని అన్నారు. బీసీలను ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నారు తప్ప రాజకీయంలో వాటా ఇస్తలేరని అన్నారు. బీసీలు అంటే అన్ని పార్టీలకు చిన్న చూపు అని మండిపడ్డారు. బహుజనులందరూ ఏకమైతే స్వయం పాలన దిశగా అడుగులు పడతాయన్నారు. బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సింహగర్జనకు అన్ని పార్టీల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సభ బీసీల ఆత్మగౌరవానికి ప్రతిక అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల చైర్మన్ గణేష్ చారి, కనకాల శ్యామ్ కురుమ, కార్యనిర్వహక అధ్యక్షుడు కుల్క చర్ల శ్రీనివాస్, మహేష్ యాదవ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు, బీసీ సమైక్య అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, నరసింహ నాయక్, మాధవి, శ్యామల, విజయ్ నేత తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ - నాగోల్

అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గీతా నగర్‌లో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంకు చెందిన సంధ్య(22)కు అదే ప్రాంతం చింతల తండాకు చెందిన బానోత్ హుస్సేన్‌కు 2020 జూన్ 6న పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడికి రెండేండ్లు, చిన్న కుమారుడు 9నెలలు.. కాగా గత కొద్ది రోజులుగా హుస్సేన్ మద్యం సేవించి ఇంటికి ఆలస్యంగా వస్తుండడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుండేంది. గొడవ జరిగిన ప్రతిసారి సంధ్యను హుస్సేన్ చితకబాదేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి కూడా హుస్సేన్ మద్యం సేవించి ఇంటికి రావడంతో గొడవ జరిగిందని, దీంతో సంధ్య ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో సంధ్య తండ్రి లక్ష్మణ్‌కు హుస్సేన్ ఫోన్ చేసి సంధ్య ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని చెప్పాడు. అదే రాత్రి హుటాహుటిన కామినేని హాస్పిటల్‌కు చేరుకున్న లక్ష్మణ్ విగత జీవిగా పడి ఉన్న తన కూతుర్ని చూసి తల్లడిల్లాడు. మృతురాలి ఒంటిపై గాయాలను గమనించిన తండ్రి..అల్లుడు హుస్సేన్ ఉరివేసి హత్య చేశాడని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వరకట్న వేధింపులతో పాటు 306సెక్షన్స్ కింద నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన సత్తెనపల్లి రామకృష్ణ 23వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చైతన్యపురి శివాజీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి ఎల్బీ నగర్ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ నాయకులు, తెలంగాణ క్షౌర వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారపు మల్లేశం, ఎల్బీనగర్ వృత్తి సంఘాల నాయకులు వెంకన్న, రంగారెడ్డి జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి.మల్లేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవతెలంగాణ - చైతన్యపురి

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - బడంగ్ పేట్

కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను చరిత్ర సబ్జెక్టు బోధించేందుకు (పోస్ట్-01) అతిథి అధ్యాపకులు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యాపకులను అవర్లీ బేసిస్‌లో నియమిస్తామని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 13 సాయంత్రం 5:00 గంటల లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతలు పీజీలో మినిమం 55% మార్కులు (50%ఎస్సీ /ఎస్టీలకు), సంబంధిత సబ్జెక్టులో పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పీహెచ్‌డీ లేకపోతే నెట్, సెట్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డిని వారి నివాసంలో చర్లపల్లి డివిజన్ న్యూ వాసవి శివ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి సీసీ రోడ్డు వేయించాలని వినతిపత్రం అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు.కార్యక్రమంలో న్యూ వాసవి శివ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోమల బెడదతో స్థానికులకు ఇబ్బందులు..!



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీలో నాలా కుచించకపోయి నాలా పైన పైకప్పు లేకపోవడంతో ఆ చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర దుర్గంధంతో, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై అక్కడి స్థానికులు కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్‌తో మాట్లాడడంతో వెంటనే వారు ఏఈ ని పంపించి అట్టి నాలా ఎత్తు పెంచడంతోపాటు పై కప్పు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఈ హరిలాల్‌కు , ఏఈ స్వరూపకు వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అభ్యంతరాల స్వీకరణ

- బదిలీలు, పదోన్నతుల ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల
- 13న తుది సీనియారిటీ జాబితా వెల్లడి
- 15 నుంచి హెచ్‌ఎంల బదిలీల ప్రక్రియ షురూ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఇటీవల విద్యాశాఖ ప్రారంభించిన విషయం తెలిసిందే. హైకోర్టు తుది తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల 1వ తేదీ నాటికి సర్వీసును కటాఫ్‌గా నిర్ణయిస్తూ.. ఈ నెల 3 నుంచి 5 వరకు ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా పాత, కొత్తవి కలిపి 3,246 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారుల హార్డ్‌కాపీలను కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌ల ద్వారా ఈనెల 6,7 తేదీల్లో డీఈవో కార్యాలయానికి పంపించారు. రెండు రోజులు పూర్తిస్థాయిలో వెరిఫై చేసిన అధికారులు శుక్రవారం ప్రాథమిక సీనియారిటీ జాబితాను విడుదల చేశారు. ప్రస్తుత జాబితాలో అభ్యంతరాలపై హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఆర్జేడీ, డీఈవో స్థాయిలో సదరు అభ్యంతరాలను పరిశీలించి రెండు మూడు రోజుల్లో పరిష్కరించున్నట్టు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో ఇది పరిస్థితి..

హైదరాబాద్ జిల్లాలో ప్రధానోపాధ్యాయులు (గ్రేడ్-2), స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీలు) మొత్తం 4,600కుపైగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో బదిలీలు కోరుతూ మొత్తం 3,246 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో కొత్తగా 467 మంది దరఖాస్తు చేసుకోగా.. 2,598 టీచర్లు పలు మార్పు చేర్పులు చేసుకున్నారు. మరో 181 మంది ఎలాంటి చాయిస్ ఇవ్వలేదు. వచ్చిన దరఖాస్తుల్లో సీనియర్ ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారనే దానిపై అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఐదేండ్లు ఒకేచోట సర్వీసు పూర్తి చేసుకున్న ప్రధానోపాధ్యాయులు, ఎనిమిదేండ్లు నిండిన ఉపాధ్యాయుల వివరాలతో పాటు, స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతుల జాబితాను రెడీ చేయగా.. సుమారు 1950కుపైగా ప్రధానోపాధ్యాయులు ఐదేండ్లు, ఎనిమిదేండ్లు పూర్తి చేసిన వారు ఉన్నారని గుర్తించారు.

జిల్లాలో బదిలీలు, పదోన్నతులకు సంబంధించి తాజాగా విద్యాశాఖ ప్రాథమిక సీనియారిటీ జాబితాను విడుదల చేసింది. ఇందులో అభ్యంతరాలు, ఇతర ఫిర్యాదులు ఉంటే ఈ నెల 8, 9వ తేదీల్లో డీఈవో కార్యాలయంలోని సంబంధిత అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇందుకు డీఈవో ఆఫీస్‌లో క్యాటగిరీల వారిగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఈ ఫిర్యాదుల్లో ఎక్కువగా సర్వీస్ మ్యాటర్స్‌వి ఉంటున్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. సదరు అభ్యంతరాలను ఈనెల 11, 12లోగా పూర్తిచేసి.. 13న తుది సీనియారిటీ జాబితా విడుదల చేసి.. 15న ప్రధానోపాధ్యాయుల బదిలీలకు శ్రీకారం చుడుతారు. అనంతరం 17 నుంచి 19వ తేదీల్లో స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీలు పూర్తిచేసి.. ఆ తర్వాత 26,28 తేదీల్లో ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు కల్పించనున్నారు. 29 నుంచి వచ్చే నెల 1 వరకు ఎస్జీటీలకు బదిలీలకు వెబ్ ఆప్షన్లు అడగనున్నారు. అక్టోబర్ 3న వారిని బదిలీ ప్రక్రియను చేపడుతారు. 5 నుంచి 19 వరకు బదిలీలపై అభ్యంతరాలపై అప్పీళ్లకు అవకాశం కల్పిస్తారు. అనంతరం పదోన్నతులతో ఏర్పడిన ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నారు.

జిల్లాలో ఒకే చోట అయిదేండ్లు, ఎనిమిదేండ్లు పనిచేసిన హెచ్‌ఎంలు, టీచర్లు ఇలా..

ప్రధానోపాధ్యాయులు (గ్రేడ్-2)	-	70
స్కూల్ అసిస్టెంట్‌లు(ఎస్ఏ)	-	700
సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్జీటీ	-	1200
మొత్తం	-	1970

అంగన్‌వాడీలపై అధికారుల బెదిరింపులు దుర్మార్గం

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

చట్టబద్ధంగా, న్యాయంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై జిల్లా అధికారులు బెదిరింపు చర్యలకు పాల్పడటం అత్యంత దుర్మార్గం అని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11వ తేదీన సమ్మెలోకి వెళ్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులపై జిల్లా అధికారుల బెదిరింపు చర్యలు తక్షణమే మానుకోవాలన్నారు. అంగన్‌వాడీల మనోభావాలను పరిగణలోకి తీసుకుని వారి సమస్యల పరిష్కారం కోసం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. చర్చలు జరిపి సామరస్యంగా సమ్మెను పరిష్కారం చేసే విధంగా అధికారులు ఆలోచించాలని డిమాండ్ చేశారు. అధికారుల బెదిరింపు చర్యలను జిల్లాలోని అంగన్‌వాడీ ఉద్యోగులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సోమవారం నుంచి జరిగే అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పోరాడే వారిపై భౌతిక దాడులా..?

- ఏబీవీపీ గుండాలను వెంటనే అరెస్టు చేయాలి
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-కాప్రా

సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన ఏబీవీపీ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ నాయకులు దాడులు చేశారని, ఈ దాడిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ తల పగలగొట్టి, కర్రలతో తీవ్రంగా దాడి చేశారన్నారు. ఏబీవీపీ దాడులకు నిరసనగా ఈసీఐఎల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నేటి నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయని.. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదల ఓర్వలేని మతోన్మాద ఏబీవీపీ ఈ సమావేశాలు అడ్డుకునేందుకు పక్కా ప్రణాళికతో కర్రలతో, రాళ్ళతో దాడి చేశారన్నారు. ప్లీనరీ ఏర్పాట్లల్లో జెండాలు,బ్యానర్స్, తోరణాలు కడుతుంటే కావాలని గొడవ సష్టించి రాళ్ళతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ పై దాడి చేశారని తెలిపారు. రమేష్‌తో పాటు జిల్లా నాయకత్వం పై తీవ్రంగా దాడి చేశారన్నారు. సామాన్య ప్రజలను సైతం బెంబేలెత్తించారన్నారు. విద్యార్థుల సమస్యలపై చేతనైతే పోరాడాలి కానీ పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై దాడి చేసి ఎదుగుదలను అడ్డుకోవాలని అనుకుంటే చరిత్రలో ఎం జరిగిందో ఏబీవీపీ తెలుసుకోవాలన్నారు. ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అభ్యుదయ శక్తులు ఖండించాలని చెప్పారు. రాష్ట్రంలో తమ అస్తిత్వం కాపాడుకోవడం కోసం ఏబీవీపీ ఇలాంటి దాడులు చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి దాడులు చేస్తే ప్రతి దాడులు చేయడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు కే.శ్యామ్ రావు, తీగల అరుణ్, మండల ఉపాధ్యక్షులు అనిల్, నిఖిల్, రాకేష్, సహాయకార్యదర్శి మనీష్,రవి కిరణ్, మండల నాయకులు షేకిబ్, రాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కశ్యప్
- తుర్కపల్లిలో సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన సమావేశం




నవతెలంగాణ-శామీర్‌పేట

గ్రామాలు అభివద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ కశ్యప్ అన్నారు. మండలంలోని తుర్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉప సర్పంచ్ యూసుఫ్ బాబా అధ్యక్షతన "సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన" సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ రాహుల్ కశ్యప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయం లో ఆధునిక పద్ధతిలో డ్రోన్ సహాయంతో విత్తనాలు, ఫెర్టిలైజర్స్ చల్లుట తదితర అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. తుర్కపల్లి గ్రామంలో అత్యధిక జనాభా ఉన్నందున 50 పడకల ఆస్పత్రి నిర్మాణం, వ్యవసాయ పంటల నిల్వలకు కోల్డ్ స్టోరేజీ, గోదాం నిర్మాణము, మినీ ఫంక్షన్ హాల్, క్రీడా మైదానం, డ్వాక్రా భవనం నిర్మాణం , డైరీ ఫామ్ సెంటర్, బెస్త/ముదిరాజ్ కులస్తులు ఎక్కువగా ఉండడం, చెరువులు కూడా ఉండటం వలన చేపల ఉత్పత్తి కేంద్రం, రవాణా కొరకు ఆటోలు ఏర్పాటు, వ్యవసాయ ఉత్పతుల ట్రాన్స్ పోర్ట్ కోసం ట్రాక్టర్స్, చాకలి కులస్తులు ఎక్కువ ఉండటం వలన దోబీ ఘాట్స్, మిషనరీ ఏర్పాట్లు ముఖ్యంగా వాషింగ్ మిషన్ , నిరుద్యోగ యువతకు కంప్యూటర్ శిక్షణకు కంప్యూటర్ సెంటర్లు ఏర్పాటు, క్రీడా స్థలం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఓఆర్‌డీ జాయింట్ సెక్రటరీ రాహుల్ కశ్యప్, పీఆర్ అండ్ ఆర్‌డీ జాయింట్ కమిషనర్ నర్సింలు, పీఆర్ అండ్ ఆర్‌డీ ఎస్‌పీఎం శ్యామల, పద్మజా రాణి, డీపీఓ రమణమూర్తి, ఎంపీడీఓ జి. వాణి, జెడ్పీ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ వసంత కుమారి, వైస్ ఎంపీపీ సుజాత, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మీర్ పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌కు చెందిన రూప వివాహానికి ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ పర్వీన, భాగ్యమ్మ జ్యోతి పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా నిర్మిస్తున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని కోరుతూ మేడ్చల్ మున్సిపల్ బీజేపీ నాయకులు శుక్రవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి సమస్యను తొందరగా పరిష్కరించాలని కోరుతూ రైల్వే శాఖ మంత్రికి లేఖ రాస్తానని తెలిపినట్టు నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు,గిర్మాపూర్ మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్ రెడ్డి, అంజిరెడ్డి,అనిల్ రెడ్డి,బాబు గౌడ్, శ్రీపాల్ రెడ్డి,రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు ఆర్టీసీ బస్ సర్వీసును ఏర్పాటు చేయాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ బంధాల గీత శుక్రవారం బండ్లగూడ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ రమేష్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిల్కానగర్ చౌరస్తా నుంచి సికింద్రాబాద్ వెళ్లడానికి నూతన బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు స్కూల్ పిల్లలకు, కాలేజీకి వెళ్లే పిల్లలకు, ఉద్యోగాలకు వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. కావున వెంటనే చిల్కానగర్ చౌరస్తా నుంచి సికింద్రాబాద్‌కు కొత్త సర్వీస్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే కొత్త సర్వీస్‌ను చిలుకనగర్ నుంచి సికింద్రాబాద్ కు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, సరిత,శైనాజ్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి

- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రగతి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 8వ డివిజన్ సంతోష్‌నగర్ కాలనీవాసుల భాగస్వామ్యం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో రూ.5 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, ఎక్కడ చూసినా ప్రగతి పనులతో సర్వాంగ సుందరంగా కనిపిస్తుందని తెలిపారు. జవహర్‌నగర్‌కు అత్యధిక నిధులు కేటాయించి అభివద్ధి చేస్తున్న ఘనత మల్లారెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిశెట్టి మహేశ్, శ్రీమన్, సైదులు, భారతి, సుజాత, కాలనీవాసులు పాల్గొన్నారు.



సమాజంలో గురువుల పాత్ర కీలకం

సమాజంలో గురువుల పాత్ర కీలకమని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముందుంటారని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తును నిర్దేశించడంలో ఉపా ధ్యాయులు కృషి వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ గొడుగు వేణు, ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

నవతెలంగాణ-కీసర

జిల్లాలో శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. గణేష్ చతుర్థి పండుగ ముందస్తు ఏర్పాట్లపై శుక్రవారం నాగారం మున్సిపాలిటీలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పండుగను విజయవంతం చేయాలని సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. అనంతరం రాంపల్లి పాత చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ,కౌన్సిలర్లు ఎలిజాల నగేష్ గౌడ్, మంగలపురి వెంకటేష్ , బీఆర్ఎస్ నాయకులు కౌకుంట్ల కష్ణారెడ్డి ,వరకల పెంటయ్య గౌడ్ ,కొత్త శ్రీనివాస్ గౌడ్ ,అన్నంరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ఆధ్వర్యంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ఉప్పల్ హైదరాబాద్ శాఖ శ్రవణ్ కుమార్,సరిత ఆధ్వర్యంలో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలు ఉప్పల్ గణేష్ నగర్‌లో మూడు రోజులు ఘనంగా నిర్వహించి గురువారం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రైత సిద్ధాంతం ఆధారంగా పుట్టిన భగవత్ గీత కార్యక్రమం,దేవుడు శరీరాన్ని తీసుకువచ్చిన శ్రీకష్ణుని అష్టమి పండుగను ఉప్పల్‌లో నిర్వహించారు.భగవత్ గీత జ్ఞానము కులాలకు, మతాలకు అతీతంగా అందరూ తెలుసుకోవాల్సిన జ్ఞానము శ్రీకష్ణ పరమాత్మ చెప్పిన మోక్ష సాధన మార్గము కేవలం త్రైత సిద్ధాంతం ద్వారానే జరుగుతుంది.ఈ సత్యాన్ని మేము తెలుసుకొని ఆచరణలో పెడుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సింద్ధాంతం ఉప్పల్ శాఖ సభ్యులు గిర్మాజీ శ్రీనివాస్ చారి, శ్రీలత, బి.శ్రీనివాస్, స్వరూప, సుందర్, పద్మ రవీంద్ర, శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

కుషాయిగూడలో వైభవంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

జీవితంలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ధర్మం వైపే నిలబడాలన్న శ్రీ కష్ణతత్వాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, తద్వారా మెరుగైన సమాజ నిర్మాణానికి పాటు పడాలని పలువురు వక్తలు సూచించారు. కుషాయిగూడలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ ఎస్ ప్రభాకర్, టీకపీసీసీ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి లు హాజరయ్యారు. ముందుగా కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం నుంచి చక్రిపురం చౌరస్తా వరకు డీజేచప్పుళ్ల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ కష్ణుని విగ్రహాన్ని అందంగా అలంకరించి వాహనంలో ఉంచి శోభాయాత్ర చేపట్టారు. అనంతరం కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా చిన్నారుల శ్రీకష్ణ, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టి సందడి చేయగా అతిథులు చిన్నారులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల పోచయ్య, కుషాయిగూడ కాలనీ కార్యదర్శి చక్రపాణి గౌడ్, యాదవ సంఘం అధ్యక్షుడు శీలం అనిల్, తదితరులు పాల్గొన్నారు.


వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ వడ్డెర సంఘం నూతన అధ్యక్షునిగా మాగాని నరసింగరావును ఎన్నుకున్నారు. సంఘం నూతన కమిటీని ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండపూర్ లో శుక్రవారం నియమించారు. ఉపాధ్యక్షుడిగా మొక్కల మైసయ్య, ప్రధాన కార్యదర్శిగా బొంత సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలపు బాల మల్లేష్, కోశాధికారిగా మాగాని శ్రీనివాస్, ఉప కార్యదర్శిలు బొంత శేఖర్, దాసర్ల పాపయ్య, శేష్, శివ, సలహాదారులు నాగరాజు, రమేష్, మల్లేష్, దుర్గయ్య, రాజులను నియమించారు. అనంతరం నూతన అధ్యక్షుడు నర్సిరావు మాట్లాడుతూ మున్సిపల్ లోని వడ్డెర సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్టు తెలిపారు.

మేఘనకు ప్రథమ బహుమతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాజ్ భవన్ 'నూతన విద్యా విధానం -2020' పేరుతో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో తెలుగు విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మావిల్ల పల్లి మేఘన గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మేఘనను టి.ఎం.వి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజ్ఞులత, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.వారిజారాణి, వైస్ ప్రిన్సిపాల్ డా.శైలజ, తెలుగు అధ్యాపకుడు డా.గడ్డం మోహన్ రావు అభినందించారు. మేఘన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి, నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రజక సేవా సంఘం నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి నివాసంలో చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ రజక సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈనెల 10న చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో కుషాయిగూడ రజక సేవా సంఘం అధ్యక్షులు చల్ల వెంకటేష్ , బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, లక్ష్మి నారాయణ, సురేష్, నాని, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

హృద్రోగ రోగులకు ప్రశాంతాత అవసరం

- డా. మురళీధర్..



నవతెలంగాణ-బంజారాహిల్స్
హృద్రోగ రోగులకు ప్రశాంతత అవసరమని కార్డియాక్ రేహాబ్ స్పెషలిస్ట్ సీఎంసీ డాక్టర్ మురళీధరన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం 52 మంది రోగులు 42 కే,21కే,10కే,5కే మారథాన్‌లో పాల్గొన్నారని.. ఆ రోగులంతా కార్డియాక్ వ్యాధితో బాధపడినవారేనన్నారు. అయినా కూడా నిపుణుల ఆధ్వర్యంలో కఠినతక పరుగుల్లో పాల్గొన్న వీరందరూ నిజమైన ధైర్యవంతులనీ ఆయన కొనియాడారు. లింగం,దుర్గయ్య,రవి,ఆనంద్ రావు,శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులు వైద్యుల బృందంతో కలిసి కేక్ కట్ చేసి కార్డియాక్ రేహాబ్ 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రజా కలలు వర్ధిల్లాలి..



నవతెలంగాణ - ధూల్ పేట్
గరికపాటి రాజారావు వర్ధంతి సందర్భంగా ప్రజా నాట్యమండలి కార్యాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యం మండలి కళాకారులు భారతి, అక్షయ, ప్రమీల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి

సీపీఐ (ఎం) కన్వీనర్ అబ్బుల్ సత్తార్

నవతెలంగాణ - ధూల్ పేట్
దేశంలో రోజురోజుకీ నిత్యావసర సరుకుల ధరలు హద్దూ అదుపు లేకుండా పెరుగుతున్నాయని, అదుపు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ (ఎం) కన్వీనర్ అబ్బుల్ సత్తార్ అన్నారు. సీపీఐ(ఎం) చార్మినార్, బహదూర్‌పుర జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకులు, బియ్యం ధరలకు రెక్కలొచ్చాయని, పప్పుల ధరలు కొండెక్కాయన్నారు. కూరగాయలు, నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ప్రజలు గగ్గోలు పెడుతూ, దేశంలో కొట్టాడి మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. వీరిపై పన్నుల భారం పెంచి మరింత దారిద్ర్యంలోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు విద్య, వైద్యం కోసం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో ప్రజలు అప్పులు చేస్తూ వడ్డీ కోరల్లో చిక్కుకుంటున్నారని వాపోయారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి, రేషన్ షాపుల ద్వారా 14రకాల సరుకులను అందించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం. మీన, జోన్ కమిటీ సభ్యులు ఎస్ రఘు, ఎస్. మహేందర్, ఎస్.విజేందర్, సుక్రాజ్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE XII th ADDL CHIEF JUDGE; CITY CIVIL COURT, AT: SECUNDERABAD
A.S.NO.20 OF 2023

Between:-
TIWARI GEETH DEVI ....APPELLANT
AND
1.THE MANDAL REVENUE OFFICER
2.ALL CONCERNED ....RESPONDENTS
To,
ALL CONCERNED .....RESPONDENT NO.2

Please take notice that tha above named appellant has filed the above Appeal as against the judgement and decree passed in O.S.No.1133 of 2021 by the Hon'ble 1st Junior Civil Judge; Secunderabad. The Appeal is now posted on **21-09-2023** The concerned person/s are hereby directed to appear either in person or through an advocate before the said Court at 10-30 A.M. failing which the appeal will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
S.M.SUBHANI
Smt.S.AMEERUNNISA BEGUM
ADVOCATES
10-1-703, Plot No.514, Ist Floor Road No.10, Lane No.9, Kasturba College Road, West Marredpally Secunderbad-500026

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE CUM FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
G.W.O.P.No. 63 of 2023

BETWEEN:-
Alamanda Ghena Saraswathi Acharya and another ......Plaintiffs
And
All the Concerned .....Defendant

The General public hereby informed that Alamanda Ghena Saraswathi Acharya and another have filed the Petition to seek permission from the Hon'ble court to sell the property on the name of Petitioner No.1 (minor). The case is posted for any claims are objections on **04-10-2023** from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble District and Sessions Judge, Medchal-Malkajgiri District at Malkajgiri on 04-10-2023 at 10:30am failing which the material will be decided on the material available.

(By order of the Court)
Sd/-
YATA BHASKAR
PEEKA RAMAKRISHNA
PENCHALA SURENDER RAO
Advocates
H.No.LIG-97, TSIIC Colony, Post: ECIL, Hyderabad -500062
Cell No. 9849613691/9912317626

IN THE COURT OF HON'BLE ADDL.. JUNIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A.NO. 605 OF 2018
IN
O.S.NO. 3 OF 2017

Between:
Katepally Shiva Reddy, ... **Petitioner/Plaintiff**
AND
Kotha Janamma & Others .... **Respondents/Defendants**
To
(R-1) Kotha Janamma, W/o. Sathi Reddy, Aged about 63 years, Occ: Housewife, R/o: Ravipahad Village, Bibinagar Mandal, Yadadri Bhuvanagiri district.
(R-2) Shamshabad Janardhan Reddy, S/o: Late Ram Reddy, Aged about 59 years, Occ: Housewife, R/o: Indiranagar Colony, Kushaiguda, Medchal Malkajgiri district.
(R-3) Katepally Janardhan Reddy, S/o: Late Ram Reddy, Aged about 59 years, Occ: Employee, R/o: Plot No.74, Road No.1, Nagarjunanagar colony, ECIL, Kushaiguda, Medchal Malkajgiri district.
(R-4) Katepally Kistamma, W/o: Late Ram Reddy, Aged about 83 years, Occ: Housewife, R/o: Dharmareddygudem, H/o. Malyala Village, Bommala Ramaram Village & Mandal, Yadadri Bhuvanagiri district.

NOTICE

Please take notice, that the above named petitioner/plaintiff is filed the above I.A. and suit against you and others for Partition and separate possession in respect of Petition schedule property in respect of Sy.No.83, 84, 85, 86, 88 and 95 of Malyala Revenue Village, Bommalaramaram Mandal, Yadadri Bhuvanagiri district and the above suit is posted to 14-09-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 14-09-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
PAILLA LINGA REDDY
ADVOCATE
BHONGIR-508116,
Cell: 9848026024
Place: Bhongir,
Date: 08-09-2023.

IN THE HON'BLE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No.34 OF 2023

Between:-
State Bank of India, RACPC-III, Himayatnagar, Hyderabad. .....Plaintiff
And:
Sadhya Divyasree and another .....Defendant
To
1. Sadhya Divyasree D/o Sandhyala Shanker H.No.12-1-331/75, Manju Diamand, Asifnagar, Dattatreya Colony, Hyderabad-500 028.
2. Sandyala Saichand S/o Sandyala Shanker H.No. 12-1-331/75, Manju Diamand, Asifnagar, Dattatreya Colony, Hyderabad-500 028.

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10-30 AM on 27-09-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA,
B.A, B.L.,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-60.
Cell: 9030617991
Email: arunasri365@gmail.com

IN THE HON'BLE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No.36 OF 2023

Between:-
State Bank of India, RACPC-III, Himayatnagar, Hyderabad. .....Plaintiff
And:
Anala Subrahmanyam Reddy .....Defendant
To
Anala Subrahmanyam Reddy S/o Penchal Reddy Anala Flat No.6, Swagruha Apts., B/H Mithrivanam, Ameerpet, Hyderabad-500 038

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10-30 AM on 27-09-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA,
B.A, B.L.,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-60.
Cell: 9030617991
Email: arunasri365@gmail.com

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.2857 OF 2021

BETWEEN:
CANARA BANK, JUBILEE HILLS BRANCH, HYDERABAD ...PLAINTIFF
AND
KASHA RAJU ...DEFENDANT
KASHA RAJU, S/o.Sri Ramaiah, H.NO.8-2-684/102/50, Road No.12, NBT Nagar Banjara Hills, HYDERABAD-500 034.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendant and the matter now posted to 05.10.2023 for your appearance. If you fail to appear before the Honorable Court on **05.10.2023** at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
M/S.T.NAGENDER
V.PRAMOD KUMAR AND
P.RAJESHWARI
ADVOCATES
FLAT NO.201, NIRMAN TOWER EAST MARREDPALLY, SECUNDERABAD-500 02 HYDERABAD

IN THE COURT OF HON'BLE XVII ADDITIONAL METROPOLITAN MAGISTRATE-CUM-PRINCIPAL JUNIOR CIVIL JUDGE : RACHAKONDA : AT : MAHESHWARAM
I.A.NO.470 OF 2023
IN
O.S.NO.79 OF 2023

Between:
Magavath Ganesh & others .....Petitioners/Plaintiffs
AND
Megavath Lakshmi .....Respodent/Defendant

PUBLIC NOTICE

Take notice that the plaintiffs herein have filed the above Suit for Declaration & Perperual Injuction agricultural land property bearing Sy.No.376/A1/4, Ac.0-09 gts and anther Sy.No.377/A1 Ac.0-21 gts totaling to Ac.0-30 gts and another property to an extent of Ac.0-30 gts in Sy.No.209/AA2/1, grand total land is Ac.1-20 gts, situated at Maheshwaram Village & Grampanchayat, Ranga Reddy District and bounded by: **East:** Agricultural land of Sri Sangamithra Acharya, **West:** Agricultural land of Sri Venkatesh Yadav, **North:** Agricultural land of Fayyaz Yacoob and 12'wide road **South:** House of Sri Somla, against the Defendant. The above suit is posted on **21-09-2023** for your appearance. If any person interest in respect of the claims made by the plaintiff may appear before the said Hon'ble court at 10:30 A.M. by person or through an advocate failing which the matter will be decided on merits.

//BY THE ORDER OF THE COURT//
M/s.S.P. LAW CONSULTANCY
SRINIVAS PENDOTA &
T. PADMAKAR
ADVOCATES
Shop No.31, Rajani Gandha, Complex, Kamala Nagar, Gaddiannaram,Chaitanyapuri, Hyd-500060

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో
O.S.NO.58/2022

జి.వి.సుబ్బారావు ....వాది
మరియు
గుళ్ళపల్లి గాంధీ మరియు 7 గురు ....ప్రతివాదులు

పైన తెలిపిన దావాలో 6 మరియు 8 ప్రతివాదులైన 1. గుళ్ళపల్లి విజయలక్ష్మి W/o లేట్ బాబూరావు, డోర్ నెం.10-2-289/95, శాంతి నగర్, హైదరాబాద్ - 500028, 2.గుళ్ళపల్లి శ్రీకాంత్ S/o లేట్ బాబూరావు, డోర్ నెం. 10-2-289/95 శాంతినగర్, హైదరాబాద్ - 500028. వారు యొక్క హాజరు నిమిత్తం కేసుని తేది : 29-09-2023కు వాయిదా వేయడమైనది. కావున సదరు గుళ్ళపల్లి విజయలక్ష్మి మరియు గుళ్ళపల్లి శ్రీకాంత్ లు పైన తేదీన సదరు కోర్టులో స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా కాని హాజరై వారి యొక్క వాదనలను వినిపించుకో గలరు.

వారు అలా హాజరు కాని యెడల కోర్టు వారు వారి యొక్క పరోక్షంలో తీర్పును చెప్పగలరు.

// కోర్టు వారి ఉత్తర్వు పై ఇవ్వబడిన నోటీసు//

ఇట్లు
సుధాకర్‌రావు ఆలూరి
అడ్వకేట్
సెల్ : 9392133535

PASSPORT LOST

I, Purushothama Naidu Penikilapati, S/o. Naganna Penikilapati, resident of Flat No.308, Venkatapathi Mansion, Bhagyanagar Colony, Kukatpally, Hyderabad-500072, Telangana, India lost/misplaced my original passport **No.H2077170**, while shifting the house within the limits of Bhagyanagar Colony, Kukatpally. If anybody found the above passport please contact on my mobile **No.7702299771.**

(TH_41199)

PUBLIC NOTICE

The General public hereby informed that **Smt. KAMSHANI ANASUYA W/o. Sri. PAPAIAH**, aged bout 69 years, Occ: House Wife, R/o. H. No. 6-245, Indiramma Nagar Colony, Bhoodan Pochampally Village and Mandal, Yadadri Bhongir District., Telangana State.. has approached the Maredpally Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. KAMSHANI ANASUYA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot Bearing No. 6 (Residential Zone), in Survey No.416/2^C, admeasuring an extent of 223 Sq. yds., or equivalent to 186.45 Sq. mts., Situated at Bhoodan Pochampally Village and Mandal, the then Nalgonda District, present Yadadri-Bhongir District, Regn. Sub-Dist:Bibingar, Regn. Dist: Nalgonda, G.P. Bhoodan Pochampally, M.P.P. Bhoodan Pochampally, Z.P.P.Yadadri Bhongir, Telangana State and bounded by: **NORTH:** 60' Wide Road, **SOUTH:** Plot No.7, **EAST:** 12' Wide Road, **WEST:** 12' Wide Road,

(P. SRINIVASA RAO)
ADVOCAT
FLAT NO. A-14, G.F. SRINIVASA HEIGHTS APTS ADARSHNAGAR, UPPAL, HYDERABAD-39
(M) 93466 66438

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Mallapur Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri Mala China Lakshmanna, S/o. Mala Thayanna, aged about 40 years, Occupation: Business, R/o. H.no.3, Mala Street, Kanakaveedu Village, Nandavaram Mandal, Kurnool District**, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDULE OF PROPERTY:-

All that the piece and parcel of Plot BNo.395 Part, in Survey No.96 to 98, admeasuring an area of 160 square yards or equivalent to 133.7 square meters, Situated at Ward No.3, Block No.13, Gokul Ngar, Mallapur, under GHMC Kapra Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District and bounded by:- **North** : Plot No.395 Part, **South** : Neighbour's Land, **East** : 30" Wide Road, **West** : Plot No.394, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL DISTRICT JUDGE ;;MAHABUBNAGAR
MV O.P No.713 OF 2019

Between;-
Patle Bhagyamma and others ...Petitioner
And
Ratlavath Nandu and others ... Respondent.

NOTICE

To
Rathlavath Chandu Nayak S/o R Laxma Nayak,Aged;Major,Owner of Motor Cycle bearing no TS 09 CPTR 3921,R/o H No;;104G,Block No13,Singareni Colony,Saibabad,Hyderabad.
......**Respondent No.2**

Take notice that the above O.P filed for compensation under section16 6 of M.V.Act,1988 against you and another and it is posted on 29/9/2023 for your appearan ce,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble Court on 29/09/2023 at 10.30 AM the petition will be decided ex-party.

"By the order of the Court"
G Karthik
B.Tech.,LL.B.
Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar.

IN THE COURT OF HON'BLE COURT I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, SECUNDERABAD
I.A.NO. OF 2022
IN
O.S.NO.152 OF 2022

Between:-
1.Smt.H.Mangamma W/o.Late Devender, aged about 50 years, Occ:Household
2.H.L.V.PRAVEEN S/o.H.DEVENDER, aged 26 yrs, Occ:Business
3.Handasyam Pranavi D/o.H.Devender, aged about 24 yrs, Occ : Household
All R/o.11/6, Flat No.202, Shiva Arun Colony, Bhuputra House, West Marredpally, Secunderabad
.....Petitioners / Plaintiffs
AND
1. The Manager, ICIC Bank, Clock tower branch, Secunerabad
2. To Whomsoever it may concern
.....Respondents/defts
1. The Manager, ICIC Bank, Clock tower branch, Secunderabad
2.To Whomsoever it may concern
.....Defendent

NOTICE

This is to inform that my clients and plaintiff 1 to 3 in the above Suit, i.e., have filed above Suit to declare them as Legal Heirs of Late Devender. The summons/notices have not been served on the respondent/ defenant no.2 in the Suit.
Take notice that the case is posted on **21-09-2023** for appearance of respodent no.2. If any one has any claim or any objection, he/she may appear before the Hon'ble Court on the said date and put forth their claim or objections if any, otherwise the matter would be decided accrodingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
N.JEEVAN
ADVOCATE
Flat.No.G-6, Kakaguda, Jyothi colony, Secunderabad - 15
Cell: 9030416249

IN THE HON'BLE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No.1166 OF 2020

Between:-
State Bank of India, (Formery State Bank of Hyderabad) RACPC-III, Himayatnagar, Hyderabad. .....Plaintiff
And:
Kashyap Ghanshyam and another .....Defendants
To
1. Kashyap Ghanshyam S/o K. Narsing Rao. H.No.42-782/1/41, Flat No.G1, Swathi Chaitnaya Apartments, Andalnagar, Hyderabad-500 040.
2. Gampa Arun Kumar S/o G. Srinivasulu H.No.15-8-36, 1s Floor, Venkateswara Colony, Saroornagar, Hyderabad-500 035.

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10-30 AM on 05-10-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA,
B.A, B.L.,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-60.
Cell: 9030617991
Email: arunasri365@gmail.com

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Ltd, Habsiguda Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI.MOHAMMED TAUFEEQ S/o.SRI MOHD RASOOL MIYA AND SRI MD.M EHARAJ S/O.SRI MD.CHAND PASHA** approached our client accepted to deposit his title deeds in respect of his property i.e.

SCHEDULE OF THE PROPERTY

All that the House Property Bearing Part of Old Municipal No.13-2-193 & New Municipal No.13-2193/1(PTINo.1145500766) (comprising of Ground, First & Second Floors), admeasuring 90 Square Yards or 75-24 Square Meters, situated at Kagaziguda, Hyderabad and bounded by: **NORTH:** Neighbour's House **SOUTH:** 8'-0" Wide Lane **EAST:** Neighbour's House No.13-2-192 **WEST:** Old Part of House security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

K. NAGA SRI VALLI
ADVOCATE
HIG II Block No.8, Flat no. 5 SIRI Baghlingampally,Hyd-500044
Email:Nagasri_valli@yahoo.co.in
Mobile: 9395375845

IN THE HON'BLE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No.1164 OF 2020

Between:-
State Bank of India, (Formery State Bank of Hyderabad) RACPC-III, Himayatnagar, Hyderabad. .....Plaintiff
And:
Diwakarla Srinivas and another .....Defendants
To
1. Diwakarla Srinivas S/o D. Bhaskaram H.No.1-102/2, Plot No.58, Madhapur, Hyderabad - 500 008.
2. Smt. Navatha Vangeti H.No. 1-102/2, Plot No.58, Madhapur, Hyderabad -500 008. .

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at **10-30 AM on 05-10-2023** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA,
B.A, B.L.,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-60.
Cell: 9030617991
Email: arunasri365@gmail.com

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL DISTRICT JUDGE ;;MAHABUBNAGAR
MV O.P No.24 OF 2021

Between;-
Bane Mamatha ...Petitioner
And
Praveen and others ... Respondent.
To
G.Praveen S/o G Anjaneyulu,Aged;Major,Driver Cum Owner of Motor Car bearing no AP 09 CH 0069 R/o H No;6-3-841/A/H, Near Old Post office Building,Ameer pet,Hyderabad.
.... **Respondent No.1**

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act,1988 against you and another and it is posted on 29/9/2023 for your appearan ce,in person or through an Advocate,in ca se you failed to appear before this Hon'ble Court on 29/09/2023 at 10.30 AM the petition will be decided ex-party.

"By the order of the Court"
G Karthik
B.Tech.,LL.B.
Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR
O.S.NO. 331 OF 2023

Between:
1. Gilla Suguna W/o Gilla Rajendra Nath, Aged about 72 years, Occ: Household,
2. Gilla Priyanka, W/o late Gilla Naresh Kumar, Aged about 28 years, Occ: Household, R/o H.No. 3-5-1,Peddashapur Village, Shamshabad Mandal, R.R.Dist., T.S-509325.
3. Gilla Deeraj S/o Late Gilla Naresh Kumar, Aged about 9 years, Occ: Student,
4. Gilla Nainka Lokeshwari D/o Late Gilla Naresh Kumar, Aged about 6 years, Occ: Student, Plaintiff No. 1, 3 and 4 are R/o. H.No. 3-5, Peddashapur Village, Shamshabad Mandal, Ranga Reddy District, T.S-509325
.. PLAINTIFFS
AND
The Tahsildar, Shamshabad Mandal
All concerned ... DEFENDANTS

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Gilla Naresh Kumar S/o G.L. Rajendra Nath against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to **26-09-2023.**
Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(P.RAJU BABU)
ADVOCATE
Upparpally, Hyderabad
9392466070

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO.4428 OF 2022

Between:-
1. Peddada Satyavani W/o.Late.Subramanyam A/a.63 years, Occ: Housewife
2. Peddada Venkata Surya Shiva Rama Krishna, S/o.Late Peddada Subramanyam A/a.36 years, Occ:Pvt.Service,
Both 1&2 are R/o.2-2-1121/3-3A,F-204, Vikaasini Apts, New Nallakunta, Hyd-44
3. Jandhyala Venkata Kameswari, D/o.Late Peddada Subramanyam, A/a.39 years, Occ: Housewife, R/o.C/o.B1-501, The residences, Sector-33, Gurgaon, Haryana-122001
.....Plaintiffs
AND
1.The Deputy Commissioner, GHMS, Circle no-16, Abids Road, Hyderabad
2.The Tahsildar, Amberpet, Hyd
3. All concerned
.....Defendants

Please take notice,
In the above matter, Plaintiffs filed the O.S.No.4428/2023 on the file of XIX Junior Civil Judge, CCC, Hyderabad for declaring the plaintiffs as the legal heirs of deceased Peddada Subrahmanyam and the matter is posted on **16-11-2023** for the appearance of the defendants and if any interested person for calling the objection.Hence this notice.

//BY ORDER OF THE COURT//
KAATRAPATI SATYANARAYANA
ADVOCATE
H.No.2-2-1127, F-2, 1st Floor, Siddhartha Mansion, New Nallakunta, Hyd-44
Cell: 9849405073

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, శ్రీకాకుళం.
I.A.No.109/2019
IN
O.S. No. 6/2010

Between:
Jami Rajasekhar .....Petitioner / Plaintiff
And:
1) Jami Rama Rao (died)
2) Gurugubelli Suryanarayana (died)
3) Vibuti Prabhakara Rao @ Siddanthi (died)
4) Jami Chandrasekhar and others .....Respondents / Defendants
To
Sivalanka Ramadevi @ Devisri W/o Late Kondala Rao, Hindu, aged 61 years, Household duties, r/o Raju Colony, Maseed Galli, Balanagar, Hyderabad, State of Telangana
.....Proposed Defendant No. 15

పై నెంబరు **I.A.No.109/2019 IN O.S. No. 6/2010** దావాలో మీరు 15వ ప్రతివాదిగా చేర్చబడుతున్నారు. మీ అమ్మగారైన లేటు విభూతి సత్యవతమ్మ W/o ప్రభాకరరావు గారు (Defendant No. 8) చనిపోయినందున ఆయన వారసులుగా 15 నుండి 22 ప్రతివాదులుగా చేర్చబడుతున్నారు. సదరు **I.A.No.109/2019 IN O.S. No. 6/2010** లో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసినా మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందున సదరు పై కోర్టువారు పబ్లికేషన్ ఆర్డర్ చేయడమైనది. కావున సదరు కోర్టువారు తే.26.09.2023దీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

శ్రీ శంకరరావు,
న్యాయవాది
శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 9182012843

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A.N.O 914 OF 2018
IN
O.S.N.O 31 OF 2013

Between :
E. Raghu Ramulu & others.
... Petitioners / Plaintiffs
AND
B. Anasuya Reddy & another.
... Respondents / Defendants.
To
Md. Ahmed Khan S/o. Md. Sultan Khan, Aged about 55 years, Occ: Business, R/o. H.No. 9-9-510, Chotabazar, Golkonda, Hyderabad,

NOTICE

Whereas the Plaintiffs filed the above case against you & others. The case is posted on 26.09.2023 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P. RAVI,
Advocate,
Sangareddy

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR
O.S.NO. 353 OF 2023

Between:
1. Ainala Shoba, W/o. Late Ainala Rajavardhan Reddy, Aged about 42 years Occ: Housewife,
2. Ainala Vijay Deep Sai Reddy, S/o. Late Ainala Rajavardhan Reddy, Aged about 9 years, Occ: Student,
3. Ainala Jayadeep Sai Reddy, S/o. Late Ainala Rajavardhan Reddy, Aged about 9 years, Occ: Student, All are R/o. H.No. 1-89, Malkaram Village, Shamshabad Mandal, Ranga Reddy District, T.S-501218.
.. PLAINTIFFS
AND
The Tahsildar, Shamshabad, Mandal
All concerned ... DEFENDANTS

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Ainala Rajavardhan Reddy S/o late A.Narayana Reddy against all concerned (D2). The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to **26-09-2023.**
Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(A.RAVIKANTH REDDY)
ADVOCATE
Opp Rajendranagar Court building, Attapur, Rajendranangar, Ranga Reddy District.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, శ్రీకాకుళం.
O.S. No. 6/2010

Between:
Jami Rajasekhar .....Plaintiff
And:
1) Jami Rama Rao (died)
2) Gurugubelli Suryanarayana (died)
3) Vibuti Prabhakara Rao @ Siddanthi (died)
4) Jami Chandrasekhar and others .....Defendants
To
Malla Usha W/o Mohana Rao, aged 46 years, Household duties, r/o Mohana Nagar, New Nagool, Hyderabad, State of Telangana
.....Defendant No.14

పై నెంబరు **O.S. No. 6/2010** దావాలో మీరు 14వ డిఫెండెంటుగా యున్నారు. పై నెంబరు **O.S. No. 6/2010** - దావాలో మీ నాన్నగారైన లేటు జామి రామారావు (Defendant No.1) చనిపోయినందున ఆయన వారసులుగా 9 నుండి 14 డిఫెండెంట్లుగా చేర్చియున్నారు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసినా మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందున సదరు పై కోర్టువారు పబ్లికేషన్ ఆర్డర్ చేసియున్నారు. కావున సదరు కోర్టువారు తే.26.09.2023దీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

శ్రీ శంకరరావు,
న్యాయవాది
శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 9182012843

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CCC, SECUNDERABAD
O.S.NO.1081 OF 2021

Between:
M/s.MAHALAKSHMI RUBBER INDUSTRIES & Others .....PLAINTIFFS
THE JOINT MANAGING DIRECTOR & OTHERS .....DEFENDANTS
To,
1.M/s.Balaji Enterprises Rept By its Managing Partner (Defendant No.-4)
2.Gunda Sravan Kumar Managing Partner M/s.Balaji Enterprises (Defendant No.5)
3.Sridhar Nallan Chakravarthy (Defendant-6)
Defendants 4 to 6 Office At H.No.1-4-284/A, M.G. Road, Suryapet, Dist.

Whereas the above named Plaintiffs have filed suit for Declaration of Sale letter as null & void. You all are hereby summoned to appear in this court in person or by a pleader on **20-10-2023** at **10:30** 'O' clock, failing which the matter will be heard and determined in your absence as set-exparte.

(BY ORDER OF THE XI COURT)
M/s.Dr.P.NAGESH
SMT.P.PUSHPAMALA
B.SHANKER
ADVOCATES
H.No.1-34, 'A' Block, S-213, Green gold apts, Malkajgiri, Hyd-47

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | సెప్టెంబర్ 09. 2023 | www.navatelangana.com

మంత్రి కేటీఆర్‌ను కలిసిన లాస్య నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జీహెచ్ఎంసీ పరిసర ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు అంశంపై మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యేలతో నిర్వహిం చిన సమావేశానికి ఆమె హాజర య్యారు. సందర్భంగా కంటోన్మెం ట్ ప్రాంతంలోని పలు విషయాలను ఆమె మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎన్‌హెచ్ఎం స్కీంలో పని చేస్తున్న అకౌంటెంట్స్, డీఈవో సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోఠి డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఇన్సూరెన్స్ వర్తింప చేయాలన్నారు. కార్యక్రమంలో బాల సుబ్రహ్మణ్యం కపిల్, శ్రీమణి, శ్రీలక్ష్మి, భార్గవి, లోకేష్, ప్రకాష్, బాల్ రెడ్డి, సందీప్ ఖలీల్, మునీర్, త్రివేణి, సందీప్, ప్రతిభ, శిరీష, పద్మ, వాణి, మంజుల, లక్ష్మి, పల్లవి. త్రివేణి, భారతి, గౌరీ, చంద్రకళ, జయమ్మ, రమేష్, హైదరాబాద్ మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ సమస్యలపై విద్యార్థులను ఏకం చేయాలి

- తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో నెలకొన్న యూనివర్సిటీల సమస్యల పరిష్కారానికి విద్యార్థులను ఏకం చేసి పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే యూనివర్సిటీలను విధ్వంసం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ యూనివర్సిటీలు, ప్రభుత్వ నిర్లక్ష్యం అనే అంశంపై బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విద్యార్థి జన సమితి అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్



కోదండరామ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రొఫెసర్ వినయ్ బాబు, ప్రొఫెసర్ పద్మజా షా, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగన్నలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండ రాం మాట్లాడుతూ. యూనివర్శిటీలకు ఏడాదికి రూ.700 కోట్ల బడ్జెట్ కావాల్సి ఉండగా గతేడాది రూ.500 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దీంతో ఎగ్జామినేషన్ బ్రాంచ్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా మిగతా ఆదాయాన్ని సమకూర్చుకోవాల్సిన గత్యంతర పరిస్థితులు నెలకొన్నాయని విచారం వ్యక్తం చేశారు. యూనివర్శిటీలకు ఆత్మలాగా పనిచేసే అధ్యాపకుల నియామకాలను నిలిపివేయడం కారణంగా, సరైన మౌళిక సదుపాయాలను కల్పించకపోవడం కారణంగా ర్యాంకింగ్ పడిపోతోందన్నారు. యూనివర్శిటీ విద్య నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో యూనివర్శిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై సర్వే చేసి, ప్రత్యేక ఉద్యమాలను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో విజేఎస్ నాయకులు బస్వంత్, నరహరి గౌడ్, నగేష్ యాదవ్, ఆంజనేయులు, సత్య, అరుణ్ కుమార్, శేఖర్ యాదవ్, గోపి, సలీం పాషా, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

200 ఏండ్ల చరిత్ర ఉన్న శివాజీనగర్ కోనేరు వీధిలోని వెంకటేశ్వరస్వామి పెరుమాళ్ ఆలయం రినోవేషన్ పనులు చేపడుతున్నట్లు రినోవేషన్ కమిటీ చైర్మెన్ వై.నర్సారెడ్డి, ఈవో సత్యమూర్తి తెలిపారు. శుక్రవారం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ పునఃరుద్ధరణ పనుల వివరాల కరపత్రాన్ని విడుదల చేశారు. శుక్రవారం నుంచి 10వతేదీ వరకు వెంకటేశ్వరస్వామి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. దాతల సహాయంతో సుమారు రూ.60-70 లక్షల వ్యయంతో రాజగోపురం, గర్భాలయం, అమ్మవారి ఆలయం, కృష్ణాలయంలో పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో అర్చకులు సారధి, కమిటీ సభ్యులు కసిరెడ్డి నరేదర్‌రెడ్డి, గోవిందన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

25 మందికి షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 24 మంది షాదీముబారక్ లబ్దిదారులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నగేష్‌తో కలిసి వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లికి రూ.లక్షా 116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సీఎం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక కార్యక్రమాలు చెపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహసీల్దార్ అశోక్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్, నళిని కిరణ్, సీనియర నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఏబీవీపీ గూండాల దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిపై కర్రలతో దాడిచేసి తల పగలగొట్టిన ఏబీవీపీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని SFI, AISF, PDSU, RSO, PDSU సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట వామపక్ష విద్యార్థుల ఆధ్వర్యంలో ఏబీవీపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు, కార్యదర్శి లెనిన్, సత్య నెల్లి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నేటి నుండి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశాలు అడ్డుకునేందుకుక ఏబీవీపీ పక్కా ప్రణాళికతో కర్రలతో దాడి చేశారని పేర్కొన్నారు. ప్లీనరీ ఏర్పాట్లలో జెండాలు, బ్యానర్స్ కడుతుంటే కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌పై రాళ్లతో దాడి చేశారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై చేసిన ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అభ్యుదయ శక్తులు ఖండించాలన్నారు. దాడి చేసిన ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. పీడీఎస్‌యూ ఓయూ అధ్యక్షులు సుమంత్, రీసర్చ్ స్కాలర్ అసోసియేషం ఆజాద్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీలో నూతన జాతీయ విద్యా విధానం, దేశంలో అభ్యుదయ, డార్విన్ సిద్ధాంతం, భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తీసేస్తున్న మతోన్మాద ఫాసిస్టు ప్రభుత్వంపై చర్చిస్తారనే దాడులు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్ మనోజ్ ఉమేష్ సంతోష్ పాల్గొన్నారు.

కోఆర్డినేటర్ సంపత్‌కుమార్‌కు ఘన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వైవా, ఎంబీఏ ప్రాజెక్ట్, బిజినెస్ ఎనలాటిక్స్ కంప్యూటర్ ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఓయూ ఆడిషినల్ కంట్రోలర్, కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.సంపత్ కుమార్‌ను శుక్రవారం ఎంబీఏ హెడ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.డి.శ్రీరాములు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీవోఎస్ ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, ప్రొఫెసర్ సుధ, ప్రొఫెసర్ బి.అర్చన, అఫ్లియేటెడ్ ఎంబీఏ కళాశాలాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం : డాక్టర్ సర్దార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

శరీరాన్ని పటిష్టంగా ఉంచుకోవాలంటే క్రమం తప్పకుండా కదలికలతో కూడిన వ్యాయామం చేయాలని చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ సర్దార్ తెలిపారు. శుక్రవారం అమీర్‌పేట్‌లోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్లో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించి కదలికలతో కూడిన వ్యాయామంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్దార్ మాట్లాడుతూ..మానవుని శ్రమకు ఫలితం దక్కినట్టే శారీర శ్రమకు ఆరోగ్యం అనే ఫలితం దక్కుతుందన్నారు. శారీరక శ్రమతో అనారోగ్యాలు దూరం అవుతాయన్నారు. డా.సురేషి మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన శైలిలో శారీరక శ్రమ తగ్గి అనారోగ్యాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. ఫిజియోథెరపిస్ట్ డా.భవ్య మాట్లాడుతూ..కార్పొరేట్ ఉద్యోగాల నేపథ్యంలో కదలికలతో కూడిన వ్యాయామాలు శరీరానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్స్ మేనేజర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ డా.ప్రియాంక, పలువురు వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

'అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం'



నవతెలంగాణ-అంబర్‌పేట

అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం వర్తిస్తుందని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ అన్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు పత్రాలను అంబర్‌పేట డివిజన్ పరిధిలోని హైమద్‌నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు సొంత జాగా ఉంటే ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3లక్షల అందజేస్తుందన్నారు. దరఖాస్తు పత్రాలను తన కార్యాలయంలో తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, షానూర్, మోసిన్, ఆదిల్, యూసుఫ్ బాబా, జమీల్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో కొత్త కార్ల కొనుగోలు

- కాప్రి లోన్స్ వెంచర్ సీఈవో గౌరవ్ అగర్వాల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

25 నుంచి 35 ఏండ్ల వయస్సు కలిగిన యువకులు ఆన్‌లైన్‌లో ప్రముఖ బ్రాండ్ గల నూతన కార్లను కొనుగోలు చేయడానికి ఎక్కువ ఆసక్తిని చూపుతున్నారని కార్‌లేలో (కాప్రి లోన్స్ వెంచర్) సీఈవో గౌరవ్ అగర్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పండుగ సీజన్‌లోకి ప్రవేశిస్తున్న వేళ ప్రముఖ ఆన్‌లైన్ కొత్త కార్ల కొనుగోలు ప్లాట్‌ఫారమ్ కార్‌లేలో (కాప్రి లోన్స్ వెంచర్) ఎస్‌యూవీల డిమాండ్‌లో పెరుగుదల ను చూస్తుందన్నారు. ఈ ట్రెండ్‌లో మారుతీ సుజుకి, మహీంద్రా, హ్యుందాయ్, హోండా, కియా, టాటా, టయోటా, ఎంజీ వంటి బ్రాండ్‌లు తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నాయని, క్రెటా, బ్రెజ్జా, గ్రాండ్ విటారా, జిమ్నీ, అర్బన్ క్రూయిజర్ హైరైడర్, థార్ వంటి మోడల్‌లు తమ సంబంధిత కేటగిరీలలో అగ్రశ్రేణి మోడల్‌లుగా ఎదుగుతూ బలమైన డిమాండ్‌ను కొనసాగిస్తుంద న్నారు. కొత్త కార్ల పరిశ్రమపై సాంకేతికత పెద్ద ప్రభావాన్ని చూపుతుందని, తమ కొనుగోలుదారు లు, డీలర్‌షిప్‌లు కలిసి వచ్చే వన్-స్టాప్ షాప్, ఫైనాన్సింగ్ ఆప్షన్‌లతో పాటు అనేక రకాల కార్ బ్రాండ్‌లు, మోడళ్లను ఒకే చోట అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఒకే షాపులో అన్ని రకాల మెడిసిన్స్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అల్లోపతితో పాటు ఆయుర్వేద, హెూమియోపతి మందులను ఒకే చోట అందుబాటులో ఉన్నాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం, నాగేందర్ అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం పంజాగుట్టలో ఏర్పాటు చేసిన ఫార్మామాల్‌ను వారు ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు శ్రీధర్ మాట్లాడుతూ.. వన్ స్టాప్ ఫర్ ఆల్ ఫార్మా నీడ్స్ లక్ష్యంగా తమ షాపును అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. కేవలం అల్లోపతి మందులే కాకుండా హెూమియోపతి, ఆయుర్వేదిక్ మెడిసిన్ సైతం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా మెడిసిన్స్ పై ప్రత్యేక రాయితీ అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సంతోషిమాతను దర్శించుకున్న మంత్రి తలసాని



నవతెలంగాణ-బేగంపేట్

శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా రాంగోపాల్ పేట డివిజన్‌లోని శ్రీ సంతోషిమాత అమ్మవారిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా మంత్రికి ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ రాజు, ఆలయ అధ్యక్షులు మనోజ్ కుమార్, సభ్యులు ప్రేమ్ కుమార్, కృష్ణంరాజు, కుమార్ యాదవ్, అరుణ్ గౌడ్, అనుపమ, అంజన్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజల అభిష్టాన్ని గౌరవించాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజల అభిష్టం మేరకే బీజేపీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు పల్లపు గోవర్ధన్‌రాజ్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈసారి బీజేపీ టికెట్ తనకు ఇవ్వాలని ఖైరతాబాద్ నియోజకవర్గంలో కార్యకర్తలు కోరుతున్నారని చెప్పారు.





విదేశీ పర్యటనను ముగించుకొని నగరానికి వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రగతి భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-బేగంపేట

సేవ చేసే వారికే ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

- సామాజిక కార్యకర్త తలారి దినకరన్

నవతెలంగాణ - ముషీరాబాద్

నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజల మధ్య ఉండే నాయకునికే రాజకీయ పార్టీలు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని సామాజిక కార్యకర్త తలారి దినకరన్ అన్నారు. ముషీరాబాద్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాజకీయాలు పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టాయన్నారు. ఓట్ల కోసం ప్రజల్లో తిరిగే నాయకులు ఇష్టానుసారంగా హామీలు ఇస్తూ తీరా గెలిచిన తర్వాత ఆ హామీలను పూర్తిస్థాయిలో విస్మరిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు విచ్చలవిడిగా ధనార్జన ధ్యేయంగా అవినీతికి పాల్పడుతూ రాజకీయ వ్యవస్థని పూర్తిస్థాయిలో మార్చి వేశారని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో నిత్యం ప్రజా సేవ చేసే అవినీతి ఆరోపణలు లేని ప్రజల మధ్య ఉండే నాయకులకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని రాజకీయ పార్టీలను కోరారు. యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని సమాజంలో మార్పు రావాలంటే యువతతోనే సాధ్యమన్నారు. రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదని ప్రజా సేవ చేసే ప్రతి ఒక్కరూ రాజకీయ నాయకులే అన్నారు. ప్రజలు అవినీతి రహిత సమ సమాజం ఏర్పడాలంటే తమ అమూల్యమైన ఓటును సరైన నాయకునికి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరు, రంజిత్, ప్రేమ్, అరుణ్, సుదర్శన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటిపై అధికారులు దృష్టి సారించాలి

- కార్పొరేటర్ బి. పద్మావెంకట్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

కలుషిత నీటి సమస్యపై అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మావెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మహంకాళి టెంపుల్ పరిసర ప్రాంతాలలో కలుషిత మంచినీటి సరఫరా ఫిర్యాదుపై స్థానిక కార్పొరేటర్ వాటర్ వర్క్స్ లైన్‌మాన్ విజయ్‌తో కలిసి ఇంటింటికి తిరిగి మంచినీటి సరఫరాను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహంకాళి టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఉన్న బస్తీలలో నెలకొన్న కలుషిత మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి డివిజన్ అధ్యక్షులు జగన్, నాయకులు దత్తు ముదిరాజ్, పేడూరి కృష్ణ గౌడ్, విజయశేఖర్, నర్సింగ్ రావు ముదిరాజ్, పృథ్వి గౌడ్, ఎస్ఎఫ్ఐ హరినాథ్ గౌడు బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్ డివిజన్‌లో రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వినాయక చవితిని దృష్టిలో పెట్టుకుని రహ్మత్ నగర్ డివిజన్‌లో మంజూరైన రోడ్లను కార్పొరేటర్ సీఎన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..వినాయక మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈనెల 18వ తేదీలోపు పనులు పూర్తి చేయాలన్నారు. రహ్మత్ నగర్ డివిజన్‌లో ఇంకా సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

శాంతి నికేతన్ కళాకారులతో హస్తకళా ప్రదర్శన



నవతెలంగాణ-కంటోన్మెంట్

శాంతినికేతన్‌లోని కళాకారులతో నిర్వహించబడుతున్న ఏడు రోజుల హస్తకళల ప్రదర్శన శుక్రవారం ప్రారంభం అయ్యింది. పశ్చిమ బెంగాల్ శాంతినికేతన్‌కు చెందిన స్వయంభర్ నారీ అస్వచ్ఛంద బృందానికి చెందిన కళాకారులతో ఏడు రోజుల పాటు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శనలో కళాత్మక ఉత్పత్తులను మార్కెట్ చేయలేని పేద చేతివృత్తుల వారికి మద్దతుగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శాంతినికేతన్ సంస్థలో 1000 మందికి క్రాఫ్ట్ స్కూల్స్ నడుపుతుందని తెలిపారు. డిజైన్‌పై వారికి సలహాలు, సూచనలు ఇస్తుందని పేర్కొన్నారు. వారి కార్యకలాపాలకు డెవలప్‌మెంట్ కమిషనర్-హస్తకళలు, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మద్దతు ఇస్తుందని వివరించారు. వెదురుతో చేసిన జమ్దానీ చీర ధర రూ. 5500ఉంటుందని పేర్కొన్నారు. దీనిని పూర్తిగా చేతితో అల్లుతారని పేర్కొన్నారు.

అపోలో లేజర్ మెషిన్ ఫెమ్టో ఎల్డీవీ జెడ్ 8 ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫారమ్, అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్‌లో సరికొత్త నేత్ర లేజర్ మెషిన్ ఫెమ్టో ఎల్డీవీ జెడ్8ను ఆఫ్తాల్మికేర్‌లో శుక్రవారం ఇన్‌స్టాల్ చేసింది. ఇంతవరకు జిమెర్ టెక్నాలజీ ఉండేది. సమగ్ర సామర్థ్యాలతో అత్యాధునిక యంత్రం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇదే మొదటిది. ఇది లేజర్ క్యాటరాక్ట్ సర్జరీ, కస్టమైజ్డ్ లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ (క్లియర్ - లెంటిక్యూల్ ఎక్స్‌ట్రాక్షన్), వివిధ లేజర్ అసిస్టెడ్ కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలతో సహా అనేక రకాల అధునాతన కంటి విధానాలను నిర్వహిస్తుంది. కచ్చితత్వం, భద్రత కలదు. దీంతో కణజాలానికి తక్కువ నష్టం ఉంటుంది. లేటెస్ట్ జనరేషన్ లేజర్ టెక్నాలజీ అపోలో హాస్పిటల్స్‌లోని ప్రఖ్యాత నేత్ర వైద్య నిపుణుల బృందం, నైపుణ్యంతో పాటు కచ్చితమైన ఆధారిత ప్రపంచ స్థాయి కంటి సంరక్షణను పొందేందుకు రోగులకు అవకాశం ఉంది. ఫెమ్టో ఎల్డీవీ జెడ్8 ఒక హై ఎండ్ లేజర్ యంత్రం. కంటిలో కచ్చితమైన కట్స్‌కు తక్కువ శక్తి కలిగిన ఫెమ్టోసెకండ్ లేజర్ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. శస్త్రచికిత్స సమయంలో ఎక్కువ కచ్చితత్వం, చిన్నపాటి గాయంతో చేయొచ్చు. దీంతో వేగంగా కోలుకోవడంతో పాటు మెరుగైన ఫలితాలు ఉంటాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌లోని నేత్ర వైద్య విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాజేష్ ఫోగ్లా మాట్లాడుతూ.. ఫెమ్టో రావడం కంటి సంరక్షణ విభాగానికి ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. ఈ యంత్రం వల్ల రోగులకు అత్యంత అధునాతనమైన, వినూత్నమైన కంటి సంరక్షణకు అవకాశం ఉందన్నారు. ఇది కంటికి సంబంధించిన వివరణాత్మక వీక్షణలను అందించే హై రిజల్యూషన్ ఇమేజింగ్ సిస్టమ్ అన్నారు. వివిధ రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లను ప్రతి రోగి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా మార్చవచ్చని తెలిపారు. అపోలో సీఈవో తేజస్వీ రావు మాట్లాడుతూ.. ఫెమ్టో ఎల్డీవీ జెడ్8 కంటి సంరక్షణలో గేమ్ ఛేంజర్ అన్నారు. ఫెమ్టో ఎల్డీవీ జెడ్8 ఇప్పుడు హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ ఆప్తాల్మాలజీ విభాగంలో అందుబాటులో ఉందన్నారు. అపోలో హాస్పిటల్స్ ఈ గ్రౌండ్ బ్రేకింగ్ టెక్నాలజీతో నేత్ర వైద్య సంరక్షణలో ముందుండడంతో గర్వంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి కంటి సంరక్షణను కోరుకునే రోగులు ఇప్పుడు మా ప్రఖ్యాత నేత్ర వైద్య నిపుణుల బృందం కచ్చితత్వం, నైపుణ్యం నుంచి ప్రయోజనం పొందవచ్చని తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



విదేశీ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఐ.టీ పురపాలక శాఖ మంత్రి వర్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని శుక్రవారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు గాను నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.

మృత్యు నాలాలు..! కొట్టుకుపోతున్న ప్రాణాలు..

- ఆధునీకరణ.. విస్తరణలో నిర్వహణ లోపాలు
- ఇండ్ల మధ్య ప్రమాదకరంగా మ్యాన్ హెూళ్లు
- ప్రతి ఏటా అనేక మంది మృత్యువాత

నవతెలంగాణ-బాలానగర్

ప్రతి ఏటా వర్షాకాలంలో కురిసే భారీ వర్షాల కారణంగా వరదలకు పొంగిపొర్లే నాలాల్లో అమాయక ప్రజల ప్రాణాలు కొట్టుకుపోతున్నాయి. నదులు ప్రవహించే నగర రోడ్లపై మ్యాన్ హెూళ్లు మృత్యు రూపంలో మింగేస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు, నగర ప్రజలు భయం భయంగా ప్రాణాలు ఉగ్గబట్టుకుని బతకాల్సిన దుస్థితి నెలకొంది. అస్తవ్యస్తంగా ఉన్న గ్రేటర్ రోడ్లపై నగరజీవి ప్రయాణం నరకప్రాయంగా మారింది. అడుగడుగునా ఆక్రమణలతో కుచించుకుపోయి నాలాలు వరద బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి... పాలకులు మారుతున్నారు. కానీ నగర రూపురేఖలు మార్చి విశ్వనగరంగా తీర్చిదిద్దుతామంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఉన్న రూపురేఖలు మారుతున్నాయే తప్ప, నగర దశదిశలు మాత్రం మారడంలేదు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రశాంత్ నగర్, ఫతేనగర్, బాలానగర్‌లో నాలాలు ఆయా బస్తీలలోని ఇండ్ల మధ్యనే ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. వర్షాకాలంలో నాలా



పరివాహక ప్రాంత బస్తీవాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించడానికి గ్రేటర్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నియోజకవర్గం పరిధిలోని డివిజన్లలో నాలాల పూడికతీత, నాళాల పరిసరాల్లో ప్రమాదకర పరిస్థితులను తొలగించేందుకు ఫెన్సింగ్, ఆధునీకరణ నిమిత్తం బల్దియా ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ అనేక ప్రాంతాలలో ఎటువంటి పనులు జరగడంలేదు. గ్రేటర్‌లో విలీనమైన శివారు ప్రాంతాలల్లో డ్రయినేజీ, మురుగునీటి కాలువలు మెరుగుపడడం లేదు. రోడ్డుకు సమాంతరంగా నాలాలు ఉండటంతో అమాయక ప్రజలు అందులో పడి మృత్యువాత పడుతున్నారు. నాలాలకు ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయకపోవడం, నివాసాల మధ్య ఉన్న నాలాలపై పైకప్పులు లేకపోవడం వల్ల ప్రతి ఏటా అనేక మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బాలా నగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్, వినాయక్ నగర్, కళ్యాణి నగర్, ఫతేనగర్ డివిజన్‌లోని జింకల వాడ, దీనదయాళ్ నగర్, ఎల్.బి శాస్త్రి నగర్, నాగార్జున కాలనీ, శోభన కాలనీ తదితర ప్రాంతాలలో నాలాలు కాలనీల మధ్య ప్రవహిస్తున్నాయి. వర్షాకాలంలో పరివాహక ప్రాంత ప్రజలు వరదలు తలెత్తిన సమయంలో భయంతో వణికిపోతున్నారు. ప్రధానంగా ఓపెన్ నాలాలు ఉండటం వల్ల వర్షం కురిసిన సమయంలో రక్షణ చర్యలు లేని కారణంగా నాలాలు అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. నాలాలపై ఆక్రమణలను తొలగించి, నాలాలను విస్తరించకపోవడం వల్ల కాలనీలు, బస్తీలు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. జీహెచ్ఎంసీ ప్రతి ఏటా నాళాల ఆధునీకరణకు కోట్లాది నిధులు వెచ్చిస్తున్నా నాలాల దుస్థితి ఏ మాత్రం మారడంలేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు నాళాలపై ఆక్రమణలను తొలగించి, వాటిని ఆధునీకరించాలని, ప్రమాదాలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బైకులు మంజూరు చేయాలి: సీఐటీయు



నవతెలంగాణ- మల్కాజిగిరి

అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు , బైకులు మంజూరు చేయాలని సీఐటీయు మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వినాయక నగర్ డివిజన్ , సంతోషిమాత అడ్డా భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించమని సీఐటీయు మాజీ సీనియర్ నాయకులు పి.మంగ తెలియజేశారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు ముఖ్యఅతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అడ్డా కార్మికులకు షెడ్డు, త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ను డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, కార్మిక శాఖ మంత్రి ప్రకటించిన లక్ష బైకులు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి. భవన నిర్మాణ కార్మికులకు బైక్ మంజూరు చేయాలన్నారు. అర్హులైన వాళ్ళందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి. అడ్డాల మీద సమగ్ర సర్వేలు నిర్వహించి సంబంధిత లేబర్ ఏఎల్ఓ అధికారులు నిర్మాణ కార్మికులందరికీ లేబర్ డిపార్ట్మెంట్ లో పేర్లు నమోదు చేయించుకోవాలని లేబర్ కార్డు మంజూరు చేయాలి. అలాగే సంక్షేమ బోర్డులో పేరు నమోదు కోసం బయోమెట్రిక్ విధానానికి బదులుగా ఐరిస్ విధానాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించలేని సమక్షంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఇండ్ల ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కృష్ణ ,రాజేష్ ,నారాయణ, వెంకటేష్ , నాయక్ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్1 స్థాయి అధికారులను నియమించాలి..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఉన్నత విద్యా మండలిలో గ్రూప్1 స్థాయి అధికారులను నియమించాలని టీ-ఆక్టా కన్వీనర్ రాజేష్ ఖన్నా అన్నారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న 224 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం జేఎన్టీయూహెచ్ హెడ్ క్వార్టర్స్, అనుబంధ కళాశాలల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు కళాశాల నుంచి ఐలవ్‌యూ జేఎన్టీయూహెచ్ ఐకాన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జేఎన్టీయూహెచ్ ఏపీ (సీ) అధ్యక్షులు డా. శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ, సాంకేతిక విద్య శాఖ కమిషనర్‌గా నవీన్ మిట్టల్ దాదాపు 4500 మంది జెఎల్, డీఎల్, పీఎల్‌లను చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జ 567 మందిని సీసీఎల్ కమిషనర్‌గా, మళ్ళీ అదే నవీన్ మిట్టల్ 20000 పైగా వీఆర్‌ఓలను రెగ్యులరైజ్ చేపిస్తే ఇక్కడ ఉన్న ఉన్నత విద్యా మండలి అధికారులు మాత్రం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఇటు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు "వారధులు"గా ఉండాల్సింది పోయి "విరోధులు" తయారయ్యారన్నారు. లేదంటే ఇపుడున్న ప్రిన్సిపల్ సెక్రటరీ హయ్యర్ ఎడ్యుకేషన్ వాకాటి కరుణకే ఉన్నత విద్యా మండలి పూర్తి స్థాయి బాధ్యతలు అప్పజెప్పాలని తెలిపారు. అపుడే మా కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ సాఫీగా ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్య మండలి స్పందించకుంటే రాబొయ్యే రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, అశోక్, సంధ్య, ఆశ్రిత, ఆంజనేయులు, వెంకన్న, రంజిత్ కుమార్, నరేందర్, దేవేందర్, రంజిత్, నరేష్, నరేష్ యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

భువన విజయం పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ ఆర్థిక చేయూత



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్ శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని కోరారు. ఈ మేరకు శ్రీరంగం ఫౌండేషన్ చైర్మెన్ డా. సత్యం శ్రీరంగం స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ సభ్యుల చేతులమీదుగా పాఠశాలలో అందజేశారు.

కార్మికులకు గుర్తింపు కార్డులు ఉపయోగకరం

- ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు

హరినాథ్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఉజ్జిని హరినాథ్ రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ చివరి బస్ స్టాప్‌లోని అడ్డ వద్ద ఏఐటీయుసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి బోర్డు నుండి గుర్తింపు కార్డులు మంజూరైనాయి. కార్మికులకు మేడ్చల్ జిల్లా మున్సిపల్ అధ్యక్షులు చరపల్లి రాములతో కలిసి ముందుగా భవన నిర్మాణ కార్మికులైన మంగీలాల్, సైదులు, సత్యమ్మ ,లక్ష్మణ్ ,భాస్కర్ రెడ్డి,లకు అందజేశారు. మిగతా కార్మికులకు త్వరలోనే అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని భవన నిర్మాణ కార్మికుల అండగా ఏఐటీయుసీ ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ఇలాంటి సంక్షేమ బోర్డు అందజేస్తున్న కార్డులను ప్రతి ఒక్క కార్మికుడు, మహిళ కార్మికులు, ఎలక్ట్రీషన్, కార్పెంటర్స్ ,పెయింటర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గుర్తింపు కార్డులు తప్పకుండా తీసుకోవాలని కార్మికులను కోరారు. త్వరలోనే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాపూర్, గండి మైసమ్మ, బాచుపల్లి, బాలానగర్, అడ్డలో కూడా భవన నిర్మాణ కార్మికులకు అందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి వంగాల శ్రీనివాసు, జగద్గిరిగుట్ట అడ్డా అధ్యక్షులు సామేలు, కార్యదర్శి రాములు, కోశాధికారి ముసలయ్య, సభ్యులు బాబు, ఆశప్ప, కాశప్ప, శ్రీను, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో రామ్ రాజ్ కాటన్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలో నూతనంగా రామ్ రాజ్ కాటన్ షోరూం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద ,మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రజాప్రతినిధులతో కలిసి రామ్ రాజ్ కాటన్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు నిర్వాహకులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర సభ్యులుగా లక్ష్మణ్ నియామకం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్, సంజీవయ్య నగర్‌కు చెందిన బొమ్మిడాల లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్‌తోపాటు బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, హెచ్ఏఎల్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ .ఎస్.మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం దివాకర్‌ల చేతులమీదుగా నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నియామక పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన బొమ్మిడాల లక్ష్మణ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా బీజేపీలో క్రియాశీలక కార్యకర్త స్థాయి నుండి అంకితభావంతో పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నందుకు తన సేవలు గుర్తించి ఈ పదవీ బాధ్యతలు అప్పగించారన్నారు. ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి పాటుపడడంతోపాటు రానున్న ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అధినాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

పొట్టి శ్రీరాములు జీవితం అంతా పోరాటమే

- జస్టిస్.రామ లింగేశ్వరరావు

నవతెలంగాణ-కల్చరల్



పొట్టి శ్రీరాములు ఒక ధర్మబద్ధమైన ఆశయంతో పోరాటం వివిధ సందర్భాల్లో చేశారని కొందరు అనుకున్నట్లు ఆయన విప్లవ కారుడు కారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు. శ్రీ రాములు జీవితం అంతా పోరాటాలేనని ఆయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా దీక్షితులు కళా వేదికపై వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా నిర్వహణ లో డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచించిన అమరజీవి పొట్టిశ్రీరాములు పోరాట జీవిత కథ సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ రామలింగేశ్వర రావు పాల్గొని సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రముఖ చరిత్ర పరిశోధకుడు రామచంద్ర గుహ నెహ్రూ దేశ రూప శిల్పి అయితే శ్రీ రాములు దేశ భౌగోళిక రూప కర్త అన్నారని ఆయన వల్లనే భాషా రాష్ట్రాల ఆవిర్భావం జరిగింది అన్నారు. జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన శ్రీరాములు చరిత్రను నేటి తరాలకు బోధనాంశంగా చేర్చాలన్నారు. గ్రంథ సమీక్ష చేసిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కోయి కోటేశ్వర రావు మాట్లాడుతూ దళిత బంధువు శ్రీరాములు అని ఆయన వారి కోసం పోరాటాలు చేశారాన్నరు. వేణుగోపాల్ నాలుగు దశాబ్దాలు గా పలు అంశాలపై పరిశోధనలు చేసి సమాజానికి మంచి రచనలు అందిస్తున్నారని అభినందించారు. శ్రీ రాములు జీవిత కథ వాస్తవాలను ఆసక్తికరంగా సంపుటి లో తెలిపారని పేర్కొన్నారు. ప్రముఖ పత్రికా రచయిత రామచంద్రమూర్తి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములును కేవలం తెలుగు ప్రాంత నాయకునిగా భావించ రాదని ఆయన దేశంలో భాషా ప్రాధాన్యతగా రాష్ట్రాల ఏర్పాటుకు కారకులని వివరించారు. రచయిత నాగ సూరి వేణు గోపాల్ అధ్యక్షత వహించి తొలి సంపుటిని పొట్టి శ్రీరాములు మనుమరాలు దేవకీ అనూరాధకు అందజేశారు. వంశీ రామరాజు సభకు స్వాగతం పలికారు.

కత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పులి సైదులు అధ్యర్యంలో శుక్రవారం కత్బుల్లాపూర్ , గాజులరామారం సూపెర్వైసర్స్‌తో సమావేశం నిర్యహించారు.ఈ సమావేశంలో కొత్త ఫారం 6,7,8 వెరిఫికేషన్ గురించి వివరించారు. మరల సూరారం కాలనీలో థర్డ్ జెండర్ వాళ్లతో సమావేశం నిర్యహించారు. ఈ సమావేశంలో కొత్త ఓట్ల నమోదు గురించి వాళ్ళకి అవేర్నెస్ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, మేడ్చలు అధికారులు పాల్గొన్నారు. తరువాత భగత్ సింగ్ నగర్‌లో గాజులరామారం బూత్ లెవెల్ ఆఫీసర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఫార్మ్స్ వెరిఫికేషన్ వేగవంతం చేయడం గురించి వివరించారు. ఈఆర్ఓ, డీసీ కత్బుల్లాపూర్ ఎసీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



- ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యాశాఖను పటిష్టం చేయాలంటే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్‌కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట విద్యాశాఖ-సమగ్ర శిక్షణ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఏనుగు సుదర్శన్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలనీ, కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి ఉద్యోగికీ జీవిత బీమా రూ.10లక్షలు, ఆరోగ్య బీమా రూ.5లక్షల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఇలా రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన హామీలను నెరవేర్చే వరకూ తన వంతు బాధ్యతగా పోరాటం చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో కుటుంబ పరిపాలన సాగుతుం దని, దేశంలో ఎక్కడో జరిగిన ఘటనలను తీసుకొచ్చి ర్యాలీలు చేసి రోడ్డు ఎక్కి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు కానీ, ఇక్కడ ఈ ఉద్యోగులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అన్ని రంగాల్లో ఉద్యోగస్తులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అఘాయిత్యాలకు పాల్పడొద్దని,తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని, లేకపోతే ఈ ప్రభుత్వం మెడలు వంచైనా సరే సమగ్ర శిక్ష న్యాయమైన కోరికలు నెరవేర్చే వరకు పోరాటం సాగిస్తామని చెప్పారు.

ఆరోగ్యశ్రీ ఈ - కేవైసీ కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కేసీఆర్ ప్రభుత్వం శుభవార్త చెప్పి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధిపొందే వారి కోసం వైద్య సేవల పరిమితిని రూ. 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచింది. ఇందుకు సంబంధించిన కెవైసీ ప్రక్రియను పూర్తి చేయడానికి ,ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని పీజెఆర్ నగర్ ఫేస్ 2 లో ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డ్ ఈ - కే వైసీ నమోదు కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, కెవైసి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితిని రెండు నించి అయిదు లక్షలకు పెంచి, పూర్తి ఉచితంగా అయిదు లక్షల రూపాయల వరకు కుటుంబం మొత్తానికి ప్రైవేట్ లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే వీలు కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలియచేసారు. అర్హులైన పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీ సేవలు ఎంతో మంది పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత వైద్యంపై మరింత దృష్టి పెట్టిన కేసీఆర్ సర్కార్ ఎప్పటికప్పుడు పేదవాడికి అవసరం అయ్యే నిర్ణయాలు తీసుకుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్, ముజీబ్, వాలి నాగేశ్వరరావు, వాసుదేవరావు, ఐలయ్య గౌడ్, మహేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు



- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్, పరిధిలోని రంగారెడ్డి నగర్‌లో గల శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 25 వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండే ఏకాదశ కలశాలతో అమ్మవారికి పూర్ణాహుతి, చండీహెూమ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎం. ప్రతాప్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు టి. సంతోష్ కుమార్, వొజ్జోళ్ళ బాలరాజు కురుమ, నరసింహ, ఏర్వ శంకరయ్య పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి
- కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో వివిధ దినపత్రికలు, టీవీ, యూట్యూబ్ చానెల్స్‌లలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల పట్టాలను అందిస్తామని గతంలో అనేక సందర్భాల్లో సీఎం హామీనిచ్చినా, నేటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో జిల్లా, మండలం, మున్సిపాల్టీ స్థాయిల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు బతుకు భారమై ఆత్మహత్యలకు పాల్పడి తనువు చాలిస్తున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జగద్గిరిగుట్ట పరిధి పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా సాయంత్రం చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలతో అబ్బురపరుస్తూ బుడిబుడి నడకలతో సందడి చేశారు. పాఠశాల కరస్పాండెంట్ యాద నరేంద్ర, ప్రిన్సిపల్ యాదా రేణుక, అకాడమిక్ డైరెక్టర్ యాదా కార్తీక్, లతోపాటు ఉపాధ్యాయులు, చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలు కోలాహలంగా నిర్వహించుకున్నారు.



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కమీషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)పనితీరు ఎలక్షన్ కమీషన్ ద్వారా పోలింగ్ బూత్ వైజ్ అవగాహన వంటి విషయాల్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్





అభివృద్ధిలో అలుపెరుగని మంత్రి మల్లారెడ్డి







నవతెలంగాణ-ఘట్కేసర్

అభివృద్ధిలో అలుపెరగకుండా ప్రజల శ్రేయస్సు కోరుతూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలాన్ని అందంగా తీర్చిదిద్దుతూ ప్రజల గుండెల్లో నిలిచాడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి. శనివారం ఆయన జన్మదినం. ఈ సందర్భంగా ఘట్కేసర్ మండలంలోని ఆయన చేసిన అభివృద్ధి పనులపై ప్రత్యేక కథనం

ఘట్కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీలు రెండు మున్సిపాల్టీలు పోచారం మున్సిపల్ ఘట్కేసర్ మున్సిపల్‌లలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అమలు అయ్యే విధంగా మంత్రి చూస్తున్నారు. ఘట్కేసర్ మండలంలోని ప్రతీ గ్రామంలో ఘట్కేసర్, పోచారం మున్సిపల్‌లోని ప్రతీ కాలనీలోని మంత్రి చామకూర మల్లారెడ్డి తన సొంత నిధులతో సీసీ రోడ్లు, ఆలయాలు ముస్లింలకు ఈద్గలకు కమ్యూనిటీ హాళ్ళు, షెడ్లు తదితర అభివృద్ధి పనులకు కొన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ ప్రజల మన్నాలు పొందుతూ వారి గుండెల్లో దేవుడిగా నిలిచాడు. మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ అత్యధిక మెజార్టీతో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి గెలవబోతున్నారని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి చూసి కాంగ్రెస్ తదితర పార్టీల నుండి అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తాను చేసిన అభివృద్ధితో మేడ్చల్ నియోజకవర్గం నుంచి మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేస్తున్నారు.





త్వరలో దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ప్రారంభం

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్ 14.5 మెగావాట్ల సామర్థ్యం గల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం ఈ.పి.టి.ఆర్.ఐ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్ తో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 14.5 మెగావాట్ల సామర్థ్యం తో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ సుమారు 800 టి.పి.డి ఆర్.డి.ఎఫ్ వినియోగించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్, ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్‌తో కలిసి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పలు యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ర్యాంపు, ఆర్‌డీఎఫ్ టైపింగ్ హాల్ పిట్ టర్బైన్ జనరేటర్, మాస్టర్ కంట్రోల్ రూం బాయిలర్, బూడిద పిట్ ఎఫ్‌సీజీఎస్ చిమ్నీ, ఏసీసీ, స్విచ్ యార్డ్ యూనిట్ లను పరిశీలించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు అన్ని అనుమతులు వచ్చిన నేపథ్యంలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. ప్లాంట్‌కు సంబంధించిన స్టిచ్చింగ్ స్టేషన్, కంట్రోల్ రూమ్ పనులు పూర్తయిన నేపథ్యంలో ప్లాంట్ ను ఛార్జ్ చేసేందుకు ట్రాన్స్మిషన్ లైన్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను, ఏజెన్సీ నీ ఆదేశించారు. కమిషనర్ వెంట ఎస్.డబ్ల్యూ ఎం ఎస్ సి కోటేశ్వర రావు, అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, రీల్ (రాంకీ) డైరెక్టర్ వి.ఎస్ వెంకటేశన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శాస్త్రి, తోట కృష్ణారావు, హెచ్ఐఎంఎస్‌డబ్ల్యూఎల్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్, బీజీజీ హెడ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత, తదితరులు ఉన్నారు.




జనరల్ నర్సింగ్ కోర్సుల్లో అడ్మిషన్స్ కోసం ఆన్‌లైన్ అప్లికేషన్స్..

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా పరిధిలోని ప్రయివేటు నర్సింగ్ స్కూల్స్‌లలో 2023-2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ కోసం ఆన్‌లైన్‌లో అప్లికేషన్స్ కోరుతున్నట్లు హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి ఒక ప్రకటనలో తెలిపారు. రోస్టర్, రూల్స్ ప్రకారం సీట్లు కేటాయిస్తారని తెలిపారు. పూర్తి వివరాల కోసం http://dme.Telangana,gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్ ఆప్లై చేసుకోవాలని తెలిపారు.



23 మంది పిల్లల దత్తత కేసులు పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఆధారిటీ(సీఏఆర్ఏ) నుంచి వచ్చిన మొత్తం 23 మంది పిల్లల దత్తత కేసులను శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి అక్కేశ్వర్ రావుతో కలిసి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. దత్తత తీసుకునే తల్లిదండ్రుల ఆర్థిక, మానసిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని 23 మంది పిల్లల దత్తతకు కలెక్టర్ అనుమతినిచ్చారు. వీరిలో దేశంలోని తల్లిదండ్రులకు 15 మంది, ఇతర దేశస్థుల తల్లిదండ్రులకు 6 మంది, రక్త సంబంధీకులకు ఇద్దరు చొప్పున దత్తతకు అనుమతినిచ్చారు. ఈ పిల్లలకు అయిదేండ్లు నిండేంత వరకు వారి బాగోగులను పర్యవేక్షించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీరికి భారత దేశ చట్ట ప్రకారం అన్ని దత్తత మార్గదర్శకాలు వర్తిస్తాయని తెలిపారు.

ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా రెవెన్యూ అధికారి

నవతెలంగాణ-సిటీబ్యూరో

15వ తేదీన నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ, పోలీసు, విద్య, విద్యుత్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 99 సెంటర్లు ఏర్పాటు చేశామని, మొదటి పేపర్ ఉదయం 9:30 నుంచి 12:00 గంటల వరకు, రెండవ పేపర్ 2:30 గంటల నుంచి 5:00 గంటల వరకు ఉంటుందని వివరించారు. ఇందు కోసం కేటాయించిన అధికారులు పనులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. పరీక్ష సమయానికి అభ్యర్థులు కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు ఏర్పాటు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలు నిమిత్తం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బందిని అవసరమైన ప్రాథమిక కిట్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలియజేశారు.

అందాల కనువిందు.. తళుక్కుమన్న సినీ తారలు..!

- మిర్రర్స్ లగ్జరీ సెలూన్స్ ప్రారంభోత్సవంలో సెలబ్రెటీల సందడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

టాలీవుడ్ సెలబ్రెటీలు కోకాపేటలోలో సందడి చేశారు. ఇక్కడి రాయ్ చందాని బిజినెస్ బెల్‌లో నూతనంగా ఏర్పాటైన మిర్రర్స్ లగ్జరీ సెలూన్‌ను టాలీవుడ్ నటి రాశీఖన్నా ప్రారంభించగా, ప్రిన్స్ మహేష్‌బాబు సతీమణి నమ్రత శిరోద్కర్, కుమార్తె సితార కూడా హాజరయ్యారు. నటి జయ సుధ, జీవితా రాజశేఖర్, శివాని, చాందినీ చౌదరి, సంజనా గర్లాని నవదీప్, దగ్గుబాటి అభిరామ్, కిరణ్ అబ్బవరం, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్, సినీ డైరెక్టర్లు కోదండరామిరెడ్డి, బి.గోపాల్, రాజారవీందర్, శ్రీకాంత్ కిడంబి, ఇండియన్ బ్యాడ్మింటన్ ప్లేయర్‌తోపాటు పలువురు ఈ ప్రారంభోత్సవ వేడుకలో తళుక్కుమన్నారు. ఈ సందర్భంగా మిర్రర్స్ లక్జరీ సెలూన్ ఫౌండర్ డాక్టర్ గూడపాటి విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ అందంగా ఉండాలనేది అందరి కోరిక అని, ఇందుకు తగ్గ స్కిన్, హెయిర్, గ్రూమింగ్‌లో విభిన్నమైన సేవలను అందించడంలో ముందుతున్న తాము ఇంకో అడుగు ముందుకేస్తూ, యూఎస్‌లో ప్రఖ్యాతి పొందిన హెయిర్ బ్రాండ్ రెడ్ కెన్ ఉత్పత్తులను దక్షిణాదిలోనే మొదటి సారిగా తమ మిర్రర్స్ సెలూన్ భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ రెడ్ కెన్ త్పత్తుల ద్వారా హెయిర్ ఫ్యాషన్ అండ్ ఆన్ ట్రెండ్ స్టైలింగ్ వంటి వివిధ రకాల సర్వీసులు అందిస్తామన్నారు.













నిర్లక్ష్యం చేయొద్దు



శరీరం, అలవాట్లు, దైనందిన చర్యల్లో మార్పులు వస్తున్నా గమనించుకో లేనంత బిజీ జీవితాలు మనవి. ముఖ్యంగా వర్కింగ్ ఉమన్... ఓ పక్క ఇంటిని చక్కదిద్దుకుంటూ, మరో పక్క ఉద్యోగాల కోసం పరుగులు తీసే క్రమంలో తమ ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. దాంతో కొన్ని ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారు. వాటిలో మూత్రాశయ క్యాన్సర్ ఒకటి. మూత్రం, మూత్ర విసర్జనా క్రమంలో వచ్చే మార్పులను గమనించుకోక పోవడం వల్ల మూత్రాశయ క్యాన్సర్‌ని ముందుగా గుర్తించలేకపోతున్నారు. తద్వారా ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఈ సమస్య వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అప్పుడు తప్పకుండా డాక్టర్‌ని సంప్రదించండి.

- మూత్ర విసర్జన సమయంలో నొప్పిగా ఉంటుంది. చురుక్కు చురుక్కు మనడంతో మొదలై నరాలు మెలిపెడుతున్నంత నొప్పి కలుగుతుంది.
- మాటిమాటికీ మూత్రం వస్తున్నట్టు అనిపిస్తుంది. వెళ్తే చుక్కలు చుక్కలుగా చిన్న మొత్తంలో వచ్చి ఆగిపోతుంది.
- మూత్రం ఎరుపు రంగులోకి మారుతుంటే పరీక్ష చేయించుకోవాల్సిందే. మూత్రంలో రక్తం పోతూ ఉన్నప్పుడే అలా రంగు మారవచ్చు.
- తరచుగా యూరిన్ ఇన్ఫెక్షన్ బారిన పడుతుంటారు.
- అరికాళ్ళు, మడమల దగ్గర వాపు వస్తూ ఉంటుంది. అలా అని ప్రతి వాపూ క్యాన్సర్ లక్షణం కాదు. కొన్నిసార్లు వేరే కారణాల వల్ల నీరు చేరవచ్చు. అయితే వాపు వచ్చి ఓ పట్టాన తగ్గకపోతే మాత్రం ఆలోచించాల్సిందే.
- కటి ప్రాంతంలో ఎముకలు, నరాలు నొప్పిగా అనిపిస్తాయి.
- బరువు వేగంగా తగ్గిపోవడం కూడా సంభవిస్తుంది.

అయితే ప్రతి ఒక్కరిలో ఇవన్నీ కనిపించకపోవచ్చు. ఏ ఒక్క లక్షణం కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లాలి. నిజంగా వ్యాధి ఉంటే కనుక దాన్ని తొలి దశలోనే గుర్తిస్తే చికిత్సకు వీలుంటుంది. లేదంటే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది.

అజీర్తికి కరివేపాకు...



- కరివేపాకు అజీర్ణాన్ని అరికట్టి ఆకలిని పెంచుతుంది. జీర్ణాశయ సమస్యలను నియంత్రిస్తుంది.
- విరేచనాలతో బాధ పడుతున్నట్లయితే తప్పకుండా కరివే పాకును తీసుకోవాలి.
- శరీరంలోని అనారోగ్య కరమైన కొవ్వును తగ్గిస్తుంది. కాబట్టి గుండెకు మేలు జరుగుతుంది. బరువు కూడా తగ్గొచ్చు.
- ఇందులోని లాక్సేటివ్ లక్షణాలు మలబద్దకాన్ని నివారిస్తాయి.
- కార్బోహైడ్రేట్స్, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఇనుము, మెగ్నీషియం, రాగి, ఖనిజాలు కరివేపాకులో పుష్కలంగా ఉన్నాయి.
- విటమిన్ సి,ఎ,బి,ఇ లతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, ప్లాస్టీ స్టెరాల్స్, అమైనో ఆమ్లాలు, గ్లైకోసైడ్లు, ఫ్లేవానాయిడ్స్ వంటి అనేక పోషకాలు ఉన్నాయి.
- మధుమేహం, రక్తపోటు, రక్తహీనత వంటి సమస్యలను కరివేపాకు నియంత్రిస్తుంది.
- పేగులు, పొట్ట కండాలను బలోపేతం చేయడంలో కరివేపాకు కీలకపాత్ర పోషిస్తుంది.
- క్యాన్సర్ ప్రేరేపిత కారకాలను నియంత్రిస్తుంది. కాబట్టి.. కరివేపాకు రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటే క్యాన్సర్ భయం ఉండదు.

భార్యా భర్త ఓ అది

భార్యభర్తల మధ్యలో మూడో వ్యక్తి వస్తే ఆ బంధం ఎంత ఘోరంగా వుంటుందో అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ మధ్య కాలంలో మూడో వ్యక్తి స్థానాన్ని సెల్‌ఫోన్ ఆక్రమించింది. పిల్లల నుండి పెద్దల వరకు ఫోన్లకు బానిసలై పోతున్నారు. ఆ వ్యసనం నుండి బయటకు రావడం చాలా కష్టంగా మారిపోయింది. పరిస్థితి దారుణంగా తయారై చివరకు రీహాబిలిటేషన్ సెంటర్ల వరకు వెళ్ళాల్సి వస్తుంది. అలాంటి ఓ సమస్య గురించి ఈ వారం ఐద్వా అదాలత్‌లో తెలుసుకుందాం...



ఐద్వా అదాలత్
సెల్: 9490098024



> ఏదో తన హడావుడిలో తను, నా ఫోన్ గోలలో నేను ఉంటున్నాం. మేమిద్దరం మాట్లాడుకోవడం పూర్తిగా తగ్గిపోయింది. ఇకపై మీరు చెప్పినట్టే చేస్తాను. మీ దగ్గరకు వచ్చినందుకు ముందు అవమానంగా ఫీలయ్యాను. కానీ మీరు మా ఇద్దరి మధ్య ఉన్న కనిపించ కుండా ఏర్పడిన దూరాన్ని చెరిపేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. ఇకపై నీలిమతో ప్రేమగా ఉంటాను

నీలిమకు 40 ఏండ్లు ఉంటాయి. పెండ్లి జరిగి 20 ఏండ్లు అవుతుంది. ఈమెకు ఒక పాప, కాలేజీకి వెళుతుంది. ఇంట్లో వీరితో పాటు అత్త కూడా ఉంటుంది. ముందు ఉమ్మడి కుటుంబంగా ఉన్నప్పుడు ఇంట్లో మొత్తం 16 మంది ఉండేవారు. ఆడపడుచు కూడా నీలిమ ఇంటికి దగ్గర ఉండేది. వాళ్ళు కూడా ఎప్పుడూ ఇక్కడే ఉండేవారు. దాంతో ఇల్లు సందడిగా ఉండేది. ఇప్పుడు అందరూ విడిపోయి ఎవరికివారు ఉంటున్నారు. కేవలం పండగలప్పుడు మాత్రమే అందరూ కలిసుకుంటున్నారు. ఇప్పుడు సమస్య నీలిమ భర్త దినేష్‌తో.

అతనికి ఎలాంటి చెడు అలవాట్లు లేవు. చాలా మంచి వ్యక్తి. నీలిమకు అతనికి దాదాపు 10 ఏండ్లు తేడా వుంటుంది. నీలిమ ఎప్పుడూ చాలా బిజీగా ఉంటుంది. అయినా ఈ మధ్య ఆమెకు నేను ఒంటరి దాన్ని అనే ఫీలింగ్ వస్తుంది. భర్త ఎప్పుడూ ఫోన్ చూస్తూనే ఉంటాడు. అతను ఇంట్లో ఉండే సమయం చాలా తక్కువ. ఉదయం వెళితే మళ్ళీ రాత్రి వస్తాడు. భర్త వచ్చే వరకు నీలిమ ఎదురు చూస్తూ ఉంటుంది. అతను వచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి భోజనం చేస్తారు. అతను మాత్రం ఆమెతో ఒక్క మాట కూడా మాట్లాడడు. గబగబ తినేసి ఫోన్ తీసుకుని కూర్చుంటాడు. తిన్నంత సేపు కూడా టీవీ చూస్తూనే ఉంటాడు. భార్యతో రోజు మొత్తంలో కనీసం ఐదు నిమిషాలు కూడా మాట్లాడడు. ఆమె మాట్లాడటానికి ప్రయత్నించినా ఎలాంటి ఉపయోగం ఉండదు. ఆమె చెప్పింది ఆయన వింటున్నాడో లేదో కూడా తెలియదు. ఫోన్ చూస్తూ నవ్వుకుంటూ ఉంటాడు తప్ప ఆమె మాట ఏమాత్రం వినడు.

ఏం చెప్పినా నీ ఇష్టం అంటాడు. ఆమెను మాత్రం ఎప్పుడూ చిన్న మాట కూడా అనడు. కాకపోతే ఎక్కడికైనా బయటకు వెళ్దాం అంటే రాడు. 'నాకు టైం లేదు' అంటాడు. రాత్రి 12, 1 గంట వరకు ఫోన్ చూస్తాడు. ఇంత సేపు ఎందుకు అంటే 'రోజు మొత్తంలో నాకు ఫోన్ చూడటానికి దొరికేది ఇప్పుడే. ఇప్పుడు కూడా చూడ కూడదు అంటే ఎలా' అంటాడు. దాంతో ఆమె తన ఒంటరి తనాన్ని భరించలేక ఓ ఎన్జీవోలో ఉద్యోగం కోసం చేరింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు చాలా బిజీగా అయిపోయింది. అయినా ఆమెకు భర్త తనతో ప్రేమగా ఓ ఐదు నిమిషాలు మాట్లాడితే చాలు అనే కోరిక మాత్రం అలాగే మిగిలి పోయింది. ఎలాగైనా భర్తను మార్చుకోవాలని మా దగ్గరకు వచ్చింది.

'నేను పక్కన వున్నా ఫోన్‌లో ఏదో చూస్తూ నవ్వుకుంటూరు. నన్ను మాత్రం పట్టించుకోరు. బయటకు వెళ్ళినపుడు ఫోన్ చేసినా మాట్లాడరు. ఎప్పుడైనా గుర్తు చేసుకుందామన్నా ఆయన నాతో ప్రేమగా మాట్లాడిన మాట ఒక్కటి కూడా గుర్తుకు రాదు. ఆయనతో నా జీవితం కేవలం ఒక సర్దుబాటు అనే అనిపిస్తుంది. మా పాపకి ఇప్పుడు 19 ఏండ్లు. ఒక్కోసారి ఈ వయసులో ఏమిటి ఇలాంటి ఆలోచనలు అనిపిస్తుంది. కానీ చూస్తూ చూస్తూ నా జీవితం మొత్తం అయిపోయింది' అంటూ బాధపడింది.

ఆమె చెప్పింది అంతా విని మేము దినేష్‌ను పిలిపించాము. అతనితో మాట్లాడితే 'పెండ్లి జరిగి దాదాపు 20 ఏండ్లు అవుతుంది. ఇప్పటి వరకు నేను ఆమెను ఎప్పుడూ ఒక్క మాట అనలేదు. ఆమెకు కావాల్సినట్లుగా ఆమెను ఉండమని చెప్పాను. ఏ ఒక్క రోజూ కూడా నీవు చేసింది తప్పు అనలేదు. తను నాకు చెప్పకుండా ఎక్కడికైనా వెళ్ళినా, ఏదైనా తీసుకువచ్చినా నాకు చెప్ప కుండా ఎందుకు వెళ్ళావు అని అడగలేదు. ఆమె ఎప్పుడు బిజీగా ఉంటుంది. ఉద్యోగం, ఎన్జీవో వర్క్, పాప. మా ఇద్దరి కుటుంబాలు కూడా పెద్దవి. అక్కడా, ఇక్కడా ఆమెనే పెద్ద. మా వాళ్ళు కూడా ఆమె లేకుండా ఎలాంటి పూజా కార్యక్రమంగానీ, ఫంక్షన్‌గానీ చేయరు. వాళ్ళ అమ్మా వాళ్ళు అయితే మరి ఎక్కువ. ఆమె లేకుండా ఏ పనీ చేయరు. ఆమె కోసం ఏ పనినైనా, ఫంక్షన్ అయినా మార్చుకుం టారు. ఆమెకు ఎప్పుడు వీలు అయితే అప్పుడే ప్లాన్ చేసుకుంటారు. అందరూ ఆమెను అంతగా ప్రేమిస్తారు.

ఆమె బాధపడితే నేను చూడలేను. తనంటే నాకు అంత ఇష్టం. ఆమె చేసే ఎన్జీవో వర్క్ ఒక్కొక్కసారి నైట్ అవుతుంది. నేనే అర్థం చేసుకుని పాపా, నేను బయట నుండి ఫుడ్ తెచ్చుకుని తింటాం. కానీ నీవు ఈ టైం వరకూ వెళితే ఎలా అని ఎప్పుడూ అనలేదు. ఎందుకంటే ఆమె చేసేది మంచి పని. అందుకే చిన్న మాట కూడా అనను. కానీ ఆమె అర్థం చేసుకోకుండా ఇప్పుడు నన్ను ఇక్కడి వరకు తీసుకు వచ్చింది. నేను ఏ ఒక్క రోజూ ఆమెను బాధపెట్టలేదు. కానీ ఆమె మాత్రం నన్ను ఈ రోజు ఇంతగా బాధపెడుతుంది' అన్నాడు.

దానికి మేము 'మీరు గౌరవించడం లేదని ఆమె మాకు చెప్పలేదు. మీరు తనని ఒక్క మాట అనరనే చెప్పింది. అయితే మీరు రోజు మొత్తంలో కనీసం ఆమెతో ఒక్క ఐదు నిమిషాలైనా మనసు విప్పి మాట్లాడుతున్నారా? మీ భార్య మీ నుండి అదే కోరుకుంటుంది. ఎప్పుడూ ఫోన్ చూస్తూ మీ భార్యతో మాట్లాడటమే మర్చిపోయారు. అర్థ రాత్రి వరకు ఫోన్‌తోనే గడుపుతున్నారు. అంతగా ఫోన్ చూస్తే ఇటు మీ ఆరోగ్యానికీ, ఇటు మీ రిలేషన్‌షిప్‌కీ మంచిది కాదు. ఆ ప్రభావమే కదా ఇప్పుడు మీ ఇద్దరినీ ఇక్కడి వరకు తీసుకువచ్చింది. రోజులో కనీసం ఓ అరగంట సమయం ఆమెకు కేటాయించండి. ఆఫీసుకు వెళ్ళిన తర్వాత లంచ్ టైంలో ఫోన్ చేసి తిన్నావా, ఏం చేస్తున్నావు లాంటి చిన్న చిన్న మాటలే ఆమెకు ఎంతో తృప్తి నిస్తాయి. మీరు తన గురించి ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో అర్థమవుతుంది. లేకపోతే ఆమె మానసికంగా చాలా బలహీనంగా తయారవుతుంది. తర్వాత ఆమెకు మానసిక మైన సమస్య వస్తే దాన్ని తగ్గించడానికి చాలా సమయం పడుతుంది. అలా కాకుండా ఉండాలి అంటే మీరు తప్పని సరిగా ఆమెతో కొంత సమయం గడప వల్సిందే. ఇది కూడా మీ బాధ్యతే' అని చెప్పాము.

దానికి అతను 'మీరు చెప్పింది కూడా నిజమే. ఏదో తన హడావుడిలో తను, నా ఫోన్ గోలలో నేను ఉంటున్నాం. మేమిద్దరం మాట్లాడుకోవడం పూర్తిగా తగ్గిపోయింది. ఇకపై మీరు చెప్పినట్టే చేస్తాను. మీ దగ్గరకు వచ్చినందుకు ముందు అవమానంగా ఫీలయ్యాను. కానీ మీరు మా ఇద్దరి మధ్య ఉన్న కనిపించ కుండా ఏర్పడిన దూరాన్ని చెరిపేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. ఇకపై నీలిమతో ప్రేమగా ఉంటాను' అని చెప్పి వెళ్ళాడు. మళ్ళీ నెల తర్వాత ఇద్దరూ వచ్చారు. ఇద్దరిలో చాలా మార్పు కనిపించింది. నీలిమా అయితే చాలా ఉత్సాహంగా కనిపించింది. 'మీతో మాట్లాడిన తర్వాత నా భర్తలో చాలా మార్పు వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. మీరు చేసిన సహాయాన్ని నా జీవితంలో మర్చిపోలేను' అని చెప్పి వెళ్ళిపోయింది.

- వై. వరలక్ష్మి, 9948794051

స్వీపర్ల కష్టాన్ని గుర్తించరా?

(మొదటిపేజీ తరువాయి)

వేతనం రూ. 26వేలు ఇవ్వాలి'.'1993 కటాఫ్ డేట్‌ను ఎత్తేసి పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లందరినీ పర్మినెంట్ చేయాలి'. 'స్వీపర్లను నిర్లక్ష్యం చేస్తే..తగిన మూల్యం తప్పదు'. 'కేసీఆర్ సారూ...మాకు న్యాయం చేయండి'. 'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలే'.. అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 30,40 ఏండ్ల నుంచి స్వీపర్లుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకుండా వారితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయనీ, జీతాలు పెరుగుతాయనీ వారు ఆశపడ్డారని గుర్తు చేశారు. కానీ.. వారి ఆశలు నిరాశలయ్యాయనీ, కల్లబొల్లి మాటలతో ప్రభుత్వం వారిని మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో పాటు వైద్యం, విద్య, ఇతర ఖర్చులు, అవసరాలన్నీ రూ.1,623తో ఎలా తీరుతాయని ప్రశ్నించారు. బడుగులతో కష్టం చేయించుకుంటున్న ఈ ప్రభుత్వం, శ్రమదోపిడికి పాల్పడుతున్నదని విమర్శించారు. సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల జీతాలను భారీగా పెంచుకున్నప్పుడు స్వీపర్ల కడుపాకలి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. బడుగులంటే ఈ సర్కారుకు ఏ పాటి ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుందని చెప్పారు. 75 రోజులుగా సమ్మె చేస్తుంటే..పాలకుల చెవులకు స్వీపర్ల నినాదాల గోస ఎందుకు వినిపించటం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే..రాబోయే కాలంలో ప్రగతి భవన్ ముట్టడించక తప్పదని హెచ్చరించారు. సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో 3,200మంది స్వీపర్లు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్నారని చెప్పారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ తరగతులకు చెందిన వారన్నారు. ఉదయం 7గంటలనుంచి సాయంత్రం వరకు గంట కొట్టే దగ్గరనుంచి బాత్రూంలు శుభ్రం చేసే వరకు అన్ని పనులు వీరే చేయాలని చెప్పారు. 60ఏండ్ల పైబడిన వారిని రిటైర్మెంట్ చేస్తే వారికి రూ.15లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్వీపర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాటల సోమన్న, జ్యోతి, సత్తయ్య, ఆర్ శ్రీనివాస్, సందీప్, స్వీపర్ల రాష్ట్ర నాయకులు కె యాదగిరి, ఏలేటి శంకర్, పి నర్సింహాగౌడ్, రాజ్ మహమ్మద్, గాదె చంద్రయ్య, హుస్సేన్, పరుష రాములు, యాదగిరి గౌడ్, రాజ మల్లయ్య స్వామి, పూలమ్మ సత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికల సమరం

(మొదటిపేజీ తరువాయి)

9న నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ సెప్టెంబర్ 16. నామినేషన్లను పరిశీలన సెప్టెంబర్ 18న నిర్వహించనున్నట్టు తెలిపింది. నామినేషన్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 20 చివరి తేదీ కాగా, అక్టోబర్ 4 ఓటింగ్‌ను నిర్వహిస్తారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్టు నోటిఫికేషన్ పేర్కొంది.

నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని.. నోటిఫికేషన్‌లో పేర్కొంది. కార్గిల్ జిల్లా మొత్తం కూడా వర్తిస్తుందని పేర్కొంది.నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అభ్యర్థులు నాగలిని ఎన్నికల గుర్తుగా వినియోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని పరిపాలక యంత్రాంగం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఎన్‌సీ అభ్యర్థులు తమ పార్టీ గుర్తును కొనసాగించవచ్చని తెలిపింది. యూటీ పరిపాలక యంత్రాంగాన్ని చీవాట్లు పెట్టడంతో పాటు లక్షరూపాయల జరిమానా విధించింది. అలాగే ఎన్నిక నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ.. తాజా ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాలని ఆదేశించింది. తీర్పు వెలువడిన వారం రోజుల లోపు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. లద్దాక్ కేంద్ర పాలిత ప్రాంతంలో భాగమైన కార్గిల్‌లో 26 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఓటింగ్ కోసం అధికారులు 278 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 , 35ఎను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన అనంతరం కార్గిల్‌లో అక్టోబర్‌లో పోలింగ్ జరగనున్నది. చివరి సారిగా ఎల్ఏహెచ్‌డీసీ -కార్గిల్‌లో 2018లో ఎన్నికలు జరిగాయి. అభివృద్ధి, పరిపాలన, పర్వత ప్రాంతాలపై స్థానిక ప్రాతినిధ్యం వహించనున్న 30 మంది సభ్యులతో కూడిన పాలకమండలి కోసం 89 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు.

మహిళల తెగువ దేశానికే ఆదర్శం




మాట్లాడుతున్న మరియం ధావలే..

కొల్‌కతా : పంచాయతీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ బీభత్సాన్ని ఎదుర్కొని మహిళలు సాగించిన పోరాటం యావత్ దేశానికే ఆదర్శమని ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ అఖిల భారత నాయకత్వం కొనియాడింది. మహిళా సంఘం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ శుక్రవారం రాణి రసమణి అవెన్యూలో 'ప్రతిఘటన ర్యాలీ'కి పిలుపునిచ్చింది. ఆ ర్యాలీలో వక్తలుగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కరత్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇదే అసలైన ప్రతిఘటన' రోజు అని అభివర్ణించారు. ఇక్కడకు వచ్చిన వారిలో అమరవీరుల కుటుంబానికి చెందిన మహిళలు ఉన్నారు. తమ వారిని కోల్పోయి.. దుఃఖంలో ఉండి కూడా ఈ సభకు రావడానికి ధైర్యం చూపించారు. భవిష్యత్తులో పోరాటానికి అండగా ఉంటానని బృందాకరత్ వారికి భరోసా ఇచ్చారు. బెంగాల్ పోరాటం యావత్ దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మహిళల పాత్రను ప్రశంసిస్తూ బందా కారత్ మాట్లాడుతూ.. "మీరు పంచాయతీ ఎన్నికల్లో పోరాడి అభ్యర్థులుగా నిలిచారు. ఓటు వేసే వరకు పోరాటంలోనే ఉన్నారు. రకరకాల చిత్రహింసల తర్వాత పోరాటాన్ని విరమించుకోలేదు. కొన్ని చోట్ల గెలిచారు. ఇంకొన్ని చోట్ల ఓడిపోయారు. కానీ సీపీఐ(ఎం) దృష్టిలో మీరు గెలిచారు" అని అన్నారు.రాష్ట్రంలో తృణమూల్, బీజేపీ శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు పోరాడాలి. అంటే "మీరు రెండు యుద్ధాలు చేయాలి" అని వివరించారు. కానీ ఇతర రాష్ట్రాల్లో అలా జరగడం లేదు. ఢిల్లీలో రాజ్యాంగాన్ని మోడీ బుల్‌డోజర్ చేస్తున్నారు.పశ్చిబెంగాల్ లో మోడీ బుల్‌డోజర్ అయితే.. డ్రైవర్ సీటులో మమతా బెనర్జీ ఉన్నారని విమర్శించారు. వీరిద్దరూ ప్రజాస్వామ్యాన్ని బుల్‌డోజర్ చేస్తున్నారని తెలిపారు.

మహిళలు ఐక్యమై హక్కులను కాపాడేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం మరింత ఉధృతమవుతోందని వివరించారు. అక్టోబర్ 5న ఢిల్లీలో ర్యాలీ జరగనున్నదని, అక్కడ జరిగే ర్యాలీకి మహిళలంతా హాజరుకావాలని కోరారు.

ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కనినికా ఘోష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.'ఒకవైపు గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. రూ. 400 ఉన్న గ్యాస్ ధర రూ.1,200లకు పెరిగింది. ఇప్పుడు ఎన్నికలు వస్తుంటే..రూ.200 తగ్గించిందని వివరించారు. "రాష్ట్రంలో బాల్య వివాహాలు పెరిగిపోతున్నాయి. చాలా మంది మహిళలకు ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనాలు అందడం లేదనీ, హక్కులపై దాడి జరుగుతోందని ఆరోపించారు. సమావేశంలో మరియం ధావలే, పీకే శ్రీమతి తదితరులు ప్రసంగించారు. జహనారా ఖాన్ అధ్యక్షత వహించారు. అంతకు ముందు నిర్వహించిన'ప్రతిఘటన ర్యాలీ'లో రసమణి రోడ్డు అంతా నినాదాలహోరుతో దద్దరిల్లింది.

ఢిల్లీ డిక్లరేషన్ సిద్ధం

- ఇది అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతు
- దేశాధినేతలకు అందజేస్తాం : జీ20 భారత్ దూత అమితాబ్ కాంత్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ డిక్లరేషన్ సిద్ధంగా ఉందని, దేశాధినేతలకు డిక్లరేషన్‌ను అందిస్తామని జీ20 భారత్ దూత అమితాబ్ కాంత్ వెల్లడించారు. ఢిల్లీ డిక్లరేషన్ గ్లోబల్ సౌత్,అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతును ప్రపంచ దేశాల ముందుంచుతుందని పేర్కొన్నారు. జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశ రాజధాని ఢిల్లీ సర్వం సిద్ధం అయిందన్నారు. ఝఈ20 అధ్యక్ష బాధ్యతను బాలిలో భారత్ చేపట్టినప్పుడు ప్రపంచ వ్యాప్తంగా వృద్ధి, ఉత్పాదకత మందగించిన పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. ప్రపంచమంతా ఒకే కుటుంబం అని చాటే వసుధైక కుటుంబం అనే థీమ్‌తో మన అధ్యక్ష బాధ్యతలు ప్రారంభించాలని భారత్ భావిస్తోందని చెప్పారు. భారత్ జీ20 ప్రెసిడెన్సీలో నిలకడతో కూడిన సుస్థిర అభివృద్ధి, వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికలు ప్రాధాన్యతాంశాలుగా ఉంటాయని అమితాబ్ కాంత్ పేర్కొన్నారు. 169 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కేవలం 12 మాత్రమే పూర్తయ్యాయని, షెడ్యూల్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయని అన్నారు. చర్చల నుంచి మెరుగైన సారాంశాలు, ఫలితాలు రాబట్టడం, పోషకాహార ప్రాధాన్యత గుర్తెరగడం వంటివి జీ20 భారత ప్రెసిడెన్సీలో చేపట్టాల్సిన కార్యక్రమాలని అన్నారు. వాతావరణ మార్పులపై కార్యాచరణకు అనుగుణంగా హరితఅభివృద్ధి దిశగా ప్రపంచం పయనించాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. ఈ అంశాలూ తమ ప్రాధాన్యతాంశాల్లో ఉంటాయని తెలిపారు.

మణిపూర్‌లో మళ్లీ హింస..

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో శుక్రవారం మరోసారి హింస చెలరేగింది. తెంగ్నౌపాల్ జిల్లాలోని పల్లెల్ పట్టణంలో సాయుధ స్థానికులు , భద్రతా బలగాల మధ్య భారీ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి.ఈ ఘటనలో ఇద్దరు మరణించగా.. 20 మందికిపైగా గాయపడినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతంఅక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్టు తెలిపాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అస్సాం రైఫిల్స్, మణిపూర్ పోలీసులతో కూడిన భద్రతా బలగాలు తీవ్రంగా శ్రమిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో టియర్ గ్యాస్ ప్రయోగించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొన్నట్టు పేర్కొన్నారు.

మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

ఒకే దేశం, ఒకే పౌరసత్వం, ఒకే చట్టం అనే పేరుతో చట్టాలను తీసుకురావడం ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ఇండియా పేరు మార్పు వెనకాల సంఘ్‌పరివార్ రాచరికపు భావజాలం దాగి ఉందని విమర్శించారు. మేడిన్ ఇండియా అని గొప్పలు చెప్పే మోడీ దేశంలో తయారు చేసిందేమీలేదని సాను అన్నారు. పేద వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ఎన్ఈపీని తీసుకొస్తున్నారని తెలిపారు. వాస్తు, జ్యోతిష్య శాస్త్రం వంటి అనేక అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చుతున్నారన్నారు. ప్రశ్నించే వ్యక్తులు, శక్తులతో సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తి లేకనే సంఘపరివార్, ఏబీవీపీ శక్తులు దేశమంతటా అభ్యుదయ, సామాజికవేత్తలపై దాడులకు పాల్పడుతున్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో జీవిస్తున్న దేశంలో హిందూత్వం పేరిట విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీని ఓడించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్ఈపీని రద్దు చేసే వరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం విద్యార్థి లోకం పోరాడాల్సి అవసరం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులకు రావాల్సిన రూ.5177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులు అర్థాకలి, అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం ఐదు వేల పోస్టులకు డీఎస్సీ వేయడం ఏమిటని ప్రశ్నించారు. విద్యారంగ సమస్యం పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబీవీపీ దాడులకు పాల్పడుతోందని, దాడులకు భయపడే సంఘం ఎస్ఎఫ్ఐ కాదని, ప్రతిఘటించి తీరుతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తానా మాట్లాడుతూ.. ప్లీనరీ సమావేశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య ప్రయివేటీకరణ, ఇతర అంశాలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్, సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, దాసరి ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, అరవింద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్, నాయకులు రజనీకాంత్, సతీష్, సంతోష్, సాక్షి, వాణి, విష్ణువర్ధన్, రవి పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థి లోకం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ప్రారంభం సందర్భంగా వేలాది మంది విద్యార్థులు కదం తొక్కారు. ఎస్ఎఫ్ఐ జెండాలు చేతబూని ఉవ్వెత్తున కదిలారు. ఐబీ నుంచి న్యూ బస్టాండ్ మీదుగా కల్వకుంట్ల రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందు భాగాన ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సాను, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూర్తి, నాగరాజు ఇతర నాయకులు నడిచారు. వేలాది మంది విద్యార్థులు అధ్యయనం-పోరాటం వర్ధిల్లాలి, సేవ్ ఎడ్యుకేషన్-సేవ్ ఇండియా నినాదాలు చేశారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ దాడి

- పలువురికి గాయాలు
- అసభ్య పదజాలంతో దూషణ
- మొన్న సంగారెడ్డిలో.. నిన్న కరీంనగర్‌లో..

నవతెలంగాణ - కరీంనగర్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను పురస్కరించుకుని గురువారం రాత్రి సంగారెడ్డి తోరణాలు కడుతున్న కార్యకర్తలపై ఏబీవీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనను నిరసిస్తూ శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గూండాలు అసభ్యపదజాలంతో దూషిస్తూ మళ్లీ దాడికి తెగబడ్డారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను పురస్కరించుకుని సంగారెడ్డిలో గురువారం రాత్రి ఏర్పాట్లలో ఉన్న కార్యకర్తలపై ఏబీవీపీ కార్యకర్తలు దాడి చేశారు. కర్రలతో వచ్చి దాడి చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, శ్రీకాంత్‌పై అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వారి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో మకాం వేసిన ఏబీవీపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగానే దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది. కాగా, దాడిపై శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో నిరసన చేపట్టారు. అక్కడకు చేరుకున్న ఏబీవీపీ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులను అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడిచేశారు. అమ్మాయిలు అని చూడకుండా వారిని సైతం నెట్టేశారు. అంతటితో ఆగకుండా జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌పై భౌతికదాడికి దిగారు. ఆయన తలకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ నాయకులు నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా తమపై దాడి చేశారని ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ నాయకులు కూడా ఫిర్యాదు చేశారు.

ఎదుర్కోలేకనే దాడులు

సైద్ధాంతికంగా ఎదుర్కొనే శక్తి లేకనే ఏబీవీపీ గూండాలు దాడులకు పాల్పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సాను, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూర్తి, నాగరాజు, ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సహాయ కార్యదర్శి మిశ్రీనా సుల్తానా అన్నారు. సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ఏర్పాట్లను చూసి ఓర్వలేక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, శ్రీకాంత్‌పై దాడులు చేసి తలలు పగులగొట్టారన్నారు. దాడులతో పోరాటాలను ఆపలేరని స్పష్టం చేశారు. దాడి చేసిన దుండగుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గాయపడిన రమేష్ మాట్లాడుతూ.. దాడులకు దడిసే సంఘం ఎస్ఎఫ్ఐ కాదన్నారు.





నమ్మకం అంటే కేసీఆర్.. విశ్వాసం అంటే బీఆర్ఎస్ పార్టీ

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన





నవతెలంగాణ- మేడ్చల్

నమ్మకం అంటే కేసీఆర్, విశ్వాసం అంటే బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీలో మంత్రి మల్లారెడ్డి పర్యటించి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో రూ.67లక్షల 60వేల నిధులతో వ్యయంతో చేపట్టే జిల్లా గ్రంథాలయ అదనపు భవన నిర్మాణానికి సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజుమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానంద రెడ్డిలతో కలిసి లబ్దిదారులు 89 మందికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 90కోట్ల నిధులతో గృహ లక్ష్మీ పథకం కింద 3వేల మంది లబ్దిదారులను ఎంపిక చేసి సోమవారం నుంచి చెక్కులు పంపిణీ చేస్తామని చెప్పారు.



కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో గెలిచి ఎగిరి పడుతున్నారని కానీ సంక్షేమ పథకాలు అమలు చేయలేక మూడు నెలలకే చేతులు ఏత్తేశారని ఎద్దేవా చేశారు. బీజేపీ దేశం మొత్తాన్ని దివాలా తీసి సర్వనాశనం చేసిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నందా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్,ఎంపీపీ రజితరాజ మల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయనందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి,వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, పీఏసీఎస్ చైర్మెన్‌లు రణదీప్ రెడ్డి,సద్ది సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు ,ఎంపీటీసీలు,కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,భాగ్య రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జగన్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోనే ఆశాలకు అత్యధిక వేతనం



- కలసికట్టుగా పని చేసి ఉత్తమ సేవలందించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే అత్యధిక వేతనం ఆశాలకు తెలంగాణలోనే ఇస్తు న్నారని, పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీని వాస్ అన్నారు. మల్లాపూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన హెచ్‌బీఎన్‌సీ (హెూమ్ బేస్డ్ నవజాత శిశువు సంరక్షణ), హెచ్‌బీవైసీ (గహ ఆధారిత చిన్న పిల్లల సంరక్షణ) శిక్షణపై ఆశాలకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆశాలు పేదలకు ఉత్తమ సేవలు అందించడంలో కలిసికట్టుగా పని చేయాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు తెలియజే యాలని సూచించారు. అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్‌లకు (ఆశా) ఆరోగ్య సంరక్షణ శిక్షణలో ముఖ్యమైన భాగం అన్నారు. నవజాత శిశువులు, చిన్న పిల్లలకు సంరక్షణ, సహాయం అందిం చడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో వారిని బలోపేతం చేయడానికి ఈ శిక్షణా కార్యక్రమం రూపొందించినట్టు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆశాలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్‌స్వామి, పీఓడీటీటీ డాక్టర్ వినోద్, ఎంఓ యూపీహెచ్‌సీ మల్లాపూర్ శేషు పద్మ, డీపీహెచ్‌ఎన్‌ఓ, శిక్షకులు పాల్గొన్నారు.





ప్రజల కోసమే పనిచేస్తున్న గొప్ప నాయకుడు మల్లారెడ్డి

- మేడ్చల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్



నవతెలంగాణ-కీసర

ప్రజల కోసమే పని చేస్తున్న గొప్ప నాయకుడు మంత్రి మల్లారెడ్డి అని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ బెస్త వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన మహా నాయకుడు మంత్రి మల్లారెడ్డి అని తెలి పారు .ముఖ్యమంత్రి కేసీఆర్ , రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకా రంతో మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా చేస్తూ నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్నాడని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరే విధంగా అధికారులకు సూచనలు చేస్తూ ప్రజాప్రతి నిధులకు చైతన్యం చేస్తూ క్షేత్రస్థాయిలో లబ్ది జరిగేలా నిత్య శ్రామికుడిగా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో ఆలయాల అభివృద్ధికి , గ్రామాల అభివృద్ధికి సొంత నిధులు కేటాయిస్తూ ప్రజల మద్దతు పొందుతున్న ఏకైక వ్యక్తి మంత్రి మల్లారెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.













Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.